PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 42 సంచిక : 128 | విజయవాడ, శుక్రవారం 9 డిసెంబర్ 2022 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Friday 9 December 2022 | Rs

సంక్షేమం లేదు.. సంక్షోభమే

- సైకో పాలన వద్దు.... సైకిల్ పాలన ముద్దు
- గుంటూరు జిల్లాలో చంద్రబాబు పర్యటన

లోపలి పేజీలో..

చెన్నై సముద్ర తీరంలో ఎగసిపడుతున్న అలలు

ముంచుకొస్తున్న మాండూస్ తుపాను

- తమిళనాడు, పుదుచ్చేరిలో పాఠశాలలకు సెలవు

లోపలి పేజీలో..

గుజరాత్‌లో బిజెపి హిమాచల్‌లో కాంగ్రెస్

ఉప ఎన్నికల్లో కమలదళానికి భంగపాటు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అధికారంలో ఉండి ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో రెండు రోజుల క్రితం ఓటమి పాలైన బిజెపి హిమాచల్ ప్రదేశ్‌లోనూ అదే బాట పట్టింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు ఆ పార్టీ అగ్రనేతలందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం చేసినా ప్రజానీకం బిజెపిని తిరస్కరించారు. గురువారం నాడు వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యాన్ని కట్టబెట్టారు. దీంతో హిమాచల్ ప్రదేశ్‌లో బిజెపి అధికారాన్ని కోల్పోయింది. ముందునుండి ఊహించినట్టుగానే గుజరాత్‌లో బిజెపి అధికారాన్ని నిలబెట్టుకుంది. గతంతో పోలిస్తే ఆ పార్టీకి సీట్లు కూడా పెరిగాయి. స్వరాష్ట్రం కావడంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు, హోంశాఖ మంత్రి అమిత్‌షా కూడా ఇక్కడ ఎన్నికల ప్రచారాన్ని వ్యక్తిగత ప్రతిష్టగా తీసుకున్న విషయం తెలిసిందే. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు కూడా గురువారం నాడే వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో కమలదళానికి తీవ్ర భంగపాటు ఎదురైంది. దేశ వ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఒక లోక్‌సభ, ఆరు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగగా, వాటిలో ఒక లోక్‌సభతో పాటు నాలుగు అసెంబ్లీ స్థానాలను ప్రతిపక్షాలు కైవసం చేసుకున్నాయి. కేవలం రెండు శాసనసభ స్థానాల్లోనే బిజెపి గెలుపొందింది. అయితే, బిజెపితో పాటు కార్పొరేట్ మీడియా కూడా గుజరాత్ గెలుపునే భారీగా ప్రచారం చేస్తూ మిగిలిన ఫలితాలను ప్రజల



దృష్టికి రాకుండా చేసే విన్యాసాన్ని ప్రారంభించాయి.

హిమాచల్‌లో ఆరు శాతం ఓట్లు కోల్పోయిన బిజెపి

బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా స్వరాష్ట్రమైన హిమాచల్ ప్రదేశ్‌లో ఆ పార్టీ గత ఎన్నికలతో పోలిస్తే తాజా ఎన్నికల్లో ఆరుశాతం ఓట్లను కోల్పోయింది. 60 స్థానాలున్న ఈ రాష్ట్ర శాసనసభకు 2017లో జరిగిన ఎన్నికల్లో 49.53 శాతం ఓట్లతో 44 స్థానాలను బిజెపి గెలుచుకుంది. గురువారం నాడు ఫలితాలు వెలువడిన తాజా ఎన్నికల్లో 43 శాతం ఓట్లతో 25 స్థానాలను మాత్రమే సొంతం చేసుకుంది. అదే సమయంలో గత ఎన్నికల్లో 42.32 శాతం ఓట్లతో 21 స్థానాలను గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ తాజా ఎన్నికల్లో 43.90 శాతం ఓట్లతో 40 స్థానాలను కైవసం చేసుకుంది. మొత్తంమీద కాంగ్రెస్‌కు గత ఎన్నికలతో పోలిస్తే 19 స్థానాలు అదనంగా లభించాయి. దీంతో కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి అధికారాన్ని మార్చే అలవాటున్న ఈ

గుజరాత్	
మొత్తం స్థానాలు	182
బిజెపి	156 (52.5 శాతం)
కాంగ్రెస్	17 (27.3 శాతం)
ఆప్	5 (12.9 శాతం)
ఎస్‌పి	1
స్వతంత్రులు	3
హిమచల్ ప్రదేశ్	
మొత్తం స్థానాలు	68
కాంగ్రెస్	40 (43.9 శాతం)
బిజెపి	25 (43 శాతం)
స్వతంత్రులు	3

రాష్ట్రంలో ఈ సారి రెండవసారి కూడా తామే గెలుస్తామని బిజెపి ప్రకటించింది. మోడీ-అమిత్‌షా ద్వయం స్వయంగా ప్రచారంలోకి దిగి డబుల్ ఇంజన్ నినాదాన్ని ఇచ్చారు. మరోవైపు సీనియర్ నేత వీరభద్రసింగ్ మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీని నాయకత్వ సమస్య వెంటాడింది. అయినా, ఒక వ్యూహం ప్రకారం ప్రచారంచేయడంతో పాటు, స్థానిక అంశాలను, సమస్యలను ప్రస్తావించి వాటి పరిష్కారానికి హామీ ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ విజయధుంధుభి మోగించింది. భారత్ మిగతా 7లో

రాష్ట్రాల వారీగా ఐక్య ప్రతిపక్షం

- ఎన్నికల ఫలితాలపై సిపిఎం పొలిట్‌బ్యూరో

లోపలి పేజీలో..

ర్యాలీ అగ్రభాగంలో బృందాకరత్, విజయరాఘవన్, వెంకట్, మంతెన సీతారామ్ తదితరులు

ఉపాధిలో 25 శాతం కోత

పేదల చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ సర్కార్

- మతం పేరుతో జనాల మధ్య విభజన కుట్ర
- ధనికుల కొమ్ముకాస్తూ పేదలపై దాడి
- వ్యకాస 29వ రాష్ట్ర మహాసభ బహిరంగ సభలో బృందా కరత్

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి

గత బడ్జెట్‌లో పేదలకు సంబంధించిన ఉపాధి హామీ చట్టానికి కేటాయించిన నిధుల్లో 25 శాతం కోత విధించి మోడీ సర్కార్ కష్టజీవుల పొట్టకొట్టిందని, అదే సమయంలో ధనవంతులకు లక్షల కోట్లు రాయితీల రూపంలో కట్టబెడుతోందని గిరిజనోద్యమ జాతీయ నేత బృందాకరత్ అన్నారు. మూడు రోజులపాటు జరగనున్న ఎపి వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభ ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలో గురువారం ప్రారంభమైంది. దీనిలో భాగంగా తొలుత మార్కెట్ యార్డు నుంచి బస్టాండ్ వరకూ భారీ ప్రదర్శన నిర్వహించారు. బస్టాండ్ సమీపంలోని కుంజా బొజ్జి, సున్నం రాజయ్య స్మారక ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి బృందాకరత్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కళ్లద్దాలకు ధనికులు మాత్రమే కన్పిస్తున్నారని, పేదలు కన్పించడం లేదని విమర్శించారు. అదానీ రోజుకు పది వేల కోట్ల రూపాయలు సంపాదిస్తుంటే, పేదలు నెలంతా కష్టపడినా పది వేల రూపాయలు కూడా రావడం లేదని, మోడీ దుర్మార్గపు పాలనకు ఇది నిదర్శనమని తెలిపారు. 75 ఏళ్లుగా పాలిస్తున్న ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. 75 ఏళ్ల స్వాతంత్రంలో ఆహార భద్రతలో సంపూర్ణత సాధించామంటే వ్యవసాయ కార్మికుల శ్రమ ఫలితమేనని తెలిపారు. ఏయేటికాయేడు ఉపాధి పనులు తగ్గిపోతున్నాయని అన్నారు. ఏడాదికి 50 రోజులు కూడా పని కల్పించడం లేదని, ఈ ఏడాది 43 రోజు కూడా పని కల్పించలేదని తెలిపారు. పెట్టుబడిదారుల కోసం మోడీ ప్రభుత్వం గిరిజన చట్టాలను మార్చేస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో గిరిజనులను తరిమేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలోనిర్వహించిన పోరాటాలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు. రాష్ట్రంలో వందలాది గ్రామాల్లో భూముల కోసం పోరాటాలు సాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా 12,300 మంది వ్యవసాయ కార్మికులపై జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని, 125 మందిని జైలుకు పంపిందని అన్నారు. 'ఈ వేదిక మిగతా 2లో

ఎఒబిలో ఎన్‌కౌంటర్

- ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతి

ప్రజాశక్తి- సీలేరు
(అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఆంధ్రా-ఒడిశా సరిహద్దు (ఎఒబి)లో గురువారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. వారిలో అసిస్టెంట్ కమాండెంట్ కమల ఉన్నట్టు పోలీసాధికారులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం...మావోయిస్టు ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో ఎస్‌ఒజి, డిఒఎఫ్, సిఆర్‌పిఎఫ్ బలగాలు తాడికోల అటవీ ప్రాంతంలో కొద్ది రోజులుగా విస్తృతంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. వాటికి మావోయిస్టులు ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. వారిలో ఒకరిని కమలగా గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది.

5.2 లక్షల మంది గృహ సారథులు

- ప్రతి 50 ఇళ్లకు ఇద్దరు
- ఎన్నికలకు జగన్ దిశా నిర్దేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'మరో 18 నెలల్లో రాష్ట్రంలో యుద్ధం జరగబోతోంది' అని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి తాజాగా యుద్ధ వ్యూహాన్ని వెల్లడించారు.క్యాంపు కార్యాలయంలో వైసిపి ముఖ్యనేతలతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎంఎల్‌ఏలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, రీజనల్ కోఆర్డినేటర్లతో జరిగిన ఈ సమావేశంలో 2024 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు కదలాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రతి ఇంటికీ నిరంతరం వైసిపి కార్యకర్త అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 5.20 లక్షల మంది గృహ సారథులను నియమించాలని చెప్పారు. ప్రతి 50 ఇళ్లను ఒక క్లస్టర్‌గా విభజించి, ప్రతి క్లస్టర్‌కు ఇద్దరు గృహ సారథులను నియమించాలన్నారు. ఇప్పటి వరకూ గ్రామ, వార్డు స్థాయిలో వుండే బూత్ కమిటీలు ఇక సచివాలయ స్థాయిలో పనిచేసేలా చూడాలన్నారు. ప్రతి సచివాలయానికి ఒక మహిళ తప్పనిసరిగా వుండేలా ముగ్గురు కన్వీనర్లను నియమించుకోవాలని చెప్పారు.

వైఎస్‌ఆర్‌కు నివాళులర్పిస్తున్న జగన్

రాష్ట్ర వ్యాప్తంగా 45 వేల మంది కన్వీనర్ల నియమాకం జరగాలని చెప్పారు. వీరి కన్వీనర్ల పనిని పర్యవేక్షించేందుకు నియోజకవర్గ స్థాయిలో పరిశీలకులను నియమించాలని తెలిపారు. వీరంతా నియోజకవర్గంలో పార్టీ అబ్జర్వర్లకు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని అన్నారు. ఈ ప్రక్రియ అంతా డిశంబర్ 20లోపు పూర్తి చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలని ఆదేశించారు. బూత్ కమిటీ బలంగా వుంటే 175కు 175 స్థానాలను సునాయసనంగా కైవసం చేసుకుంటామని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ అమలు చేయని రీతిలో సంక్షేమ పథకాలను సంతృప్త స్థాయిలో అందించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 92 శాతం, పట్టణ ప్రాంతాల్లో 84 శాతం కుటుంబాలకు మేలు చేశామన్నారు... పార్టీలో ఎక్కడైనా చిన్నచిన్న విభేదాలు వస్తే జిల్లా అధ్యక్షులు, రీజనల్ కోఆర్డినేటర్లు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలను గెలిపించే బాధ్యత మొత్తం అబ్జర్వర్ల చేతిలో వుంటుందని తెలిపారు. ఎమ్మెల్యేలను గెలిపించాక వచ్చే ప్రభుత్వంలో అబ్జర్వర్లందరికీ సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఈ పని చేయలేము అనే వారు వుంటే ముందుగానే చెప్పాలని అలా కాకుండా బాధ్యతలు తీసుకొని చేయకపోతే తీవ్ర పరిణామాలు వుంటాయని హెచ్చరించారు.

నెలకు రూ.9,000 పెన్షన్ ఇవ్వాలి

- ఇపిఎఫ్ పెన్షనర్ల పార్లమెంట్ మార్చ్
- వివిధ పార్టీల ఎంపిల సంఘీభావం

లోపలి పేజీలో..

వీరి సంగతేంటి?

- ఈ స్థలాలు మాకొద్దు 3,513 మంది ఇళ్ల స్థలాల తిరస్కరణ
- కోర్టు కేసులతో మరో 1925మంది దూరం
- ధ్రువీకరణ పత్రాలు లేవంటూ 516 మందిపై వేటు

తహశీల్దార్ ఆత్మహత్య

- పాడేరు పిఒ మందలింపులే కారణం?

లోపలి పేజీలో..

తీవ్ర నిరాశ

జయహో బిసి సభపై సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జయహో బిసి పేరిట అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలో వెనుకబడిన తరగతులకు ఒక్క కొత్త పథకం గానీ, అదనంగా నిధులు గాని ప్రకటించకపోవడం ఆ తరగతులను తీవ్ర నిరాశకు గురిచేసిందని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు గురువారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త పథకాల సంగతి అటుంచితే గతంలో ఉన్న వాటికీ ఈ కాలంలో నిధులు కత్తిరించారని తెలిపారు. పేరుకు కులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికీ వాటికి నిధులు కేటాయించక పోవడంతో ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయాయని పేర్కొన్నారు. వివిధ వృత్తుల వారికి నవరత్నాల్లో భాగంగా ప్రకటించిన పథకాలకూ వివిధ కారణాలతో (వయస్సు, లింగం, ఆర్థిక హోదా మొదలగునవి) సుమారు సగం మంది, ఇంకొన్నింటిలో మూడింట రెండొంతుల మంది లబ్ధికి దూరంగా మిగిలిపోయారని పేర్కొన్నారు. వీటిని ఆన్‌లైన్‌లో సరిదిద్దేందుకు తగిన యంత్రాంగం లేకపోవడమే ప్రధాన కారణమని తెలిపారు. ఈ నేపథ్యంలో బిసిల సంక్షేమం కోసం, వివిధ వృత్తుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని, అర్హులైనవారందరికీ పథకాలు అందే విధంగా తప్పొప్పులను సరిదిద్దేందుకు ఆన్‌లైన్‌లో ప్రత్యేక అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

సమాన అవకాశాలివ్వాలి...

జయహో బిసి పేరిట విజయవాడలో నిర్వహించిన సభ కోసం అధికార దుర్వినియోగం జరిగిందని విమర్శించారు. సభకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టిసి బస్సులను తరలించారని,. వివిధ ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు చిన్నపాటి నిరసన కార్యక్రమానికి, సభలకు, ప్రదర్శనలకు విపరీత ఆంక్షలు విధించే పోలీసు యంత్రాంగం బుధవారం ప్రేక్షకపాత్ర వహించడం గర్హనీయమని తెలిపారు. అధికార యంత్రాంగం, పోలీసులు అన్ని పార్టీలూ, సంఘాల పట్ల సమదృష్టితో చట్టనిబంధనల ప్రకారం వ్యవహరించాలని పేర్కొన్నారు. దానికి భిన్నంగా అధికార పార్టీకి విచ్చలవిడిగా వెసులుబాటు కల్పించడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. అన్ని పార్టీలకు, ప్రజాసంస్థలకు సమాన అవకాశం కల్పించడం పోలీసు యంత్రాంగం బాధ్యతని, ఇకముందైనా అధికార, పోలీసు యంత్రాంగాలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు.

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ కొనసాగించాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని కొనసాగించేందుకు 2013 చట్టాన్ని సవరించాలని కెవిపిఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓ నల్లప్ప, అంద్ర మాల్యాద్రి కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2023 మార్చితో ఈ చట్టం ముగియనుందని పేర్కొన్నారు. పదేళ్లు పూర్తయిన ఈ చట్టాన్ని కొసాగించాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని సమగ్రాభివృద్ధి కోసం కేటాయిస్తున్న నిధులు చట్టంగా మార్పు చేయాలని, హక్కులు, చట్టాలను రాజ్యాంగ బద్ధంగా సక్రమంగా అమలు జరపాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని గుప్పెట్లో పెట్టుకొని ఇష్టానుసారంగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాల నుంచి దూరం చేసేందుకు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. దీనిపై ప్రధాన ప్రతిపక్ష పార్టీల నాయకులు నోరు మెదపడం లేదని పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి స్వయం ఉపాధి పథకాలు అమలు చేయకుండా నిర్వీర్యం చేస్తున్నారని పేర్కొన్నారు. దళిత, గిరిజన ఓట్లతో అధికారాన్ని చేజిక్కించుకున్న వైసిపి ప్రభుత్వం పథకం ప్రకారం సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసిందని తెలిపారు.

కార్మికులందరికీ ఇపిఎఫ్

రాజ్యసభలో ఎలమరం కరీం డిమాండ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఈపిఎఫ్ఒ పెన్షన్ స్కీమ్ అసంఘటిత రంగంతోపాటు కార్మికులందరికీ వర్తింపజేయాలని సిపిఎం పార్లమెంట్ పార్టీ నేత ఎలమరం కరీం డిమాండ్ చేశారు. రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరికీ 2014 సవరణలను వర్తింపజేయాలని అన్నారు. నాలుగు నెలల్లో చేరని వారంతా ఇపిఎఫ్ఒ సభ్యులుగా చేరేందుకు మరొక అవకాశం కల్పిస్తూ 2022 నవంబర్ 4న సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు తరువాత కేంద్ర ప్రభుత్వం, ఇపిఎఫ్ఒ ఆదేశాలు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికీ పెన్షనర్లు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. కనీస పెన్షన్‌ను రూ.1,000 చేస్తూ కేంద్ర ప్రభుత్వం, ఇపిఎఫ్ఒ నిర్ణయం తీసుకుందని, 70 లక్షల మంది పెన్షనర్లలో 30 లక్షల మంది పెన్షనర్లు వెయ్యి కంటే తక్కువ పెన్షన్ పొందుతున్నారని పేర్కొన్నారు. ఇది దారుణమైన పరిస్థితి అని, కనీస పెన్షన్ రూ.9,000 చొప్పున ప్రతి నెలా పెంచాలని డిమాండ్ చేశారు. ఇపిఎఫ్ఒ స్కీమ్‌లో సంఘటిత, అసంఘటితరంగ కార్మికులందరినీ చేర్చాలని కోరారు. దీనిపై కేంద్ర మంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు.

లోక్‌సభలో సిపిఎం ఎంపి ఎఎం ఆరిఫ్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక విధానాల వల్ల కేరళ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందని, దీని ఫలితంగా కేరళ రెవెన్యూ రూ.32 వేల కోట్లు తగ్గిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సామాజిక భద్రతా చర్యలు చేపడుతోందని చెప్పారు. జిఎస్‌టి పరిహారం మరో ఐదేళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో చర్చ అనంతరం వైల్డ్‌లైఫ్ సంరక్షణ సవరణ బిల్లు ఆమోదం పొందింది. అనంతరం విద్యుత్ సవరణ బిల్లును కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్ ప్రవేశపెట్టారు.

నదుల అనుసంధానానికి ఏకాభిప్రాయమే ప్రధానం : మంత్రి గజేంద్ర సింగ్

నదుల అనుసంధాన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లే క్రమంలో రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయ సాధనే ప్రధానమని కేంద్ర జల శక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఈ ప్రక్రియ పూర్తిలో రాష్ట్రాలే ప్రధాన భూమిక పోషించాలన్నారు. అనుసంధానంపై రాష్ట్రాలతో కేంద్రం విస్తృత సంప్రదింపులు జరుపుతోందని తెలిపారు. గురువారం లోక్‌సభలో టిఆర్‌ఎస్ ఎంపి నామా నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వైసిపి ఎంపిలు గోరంట్ల మాధవ్, తలారి రంగయ్య, ఆదాల ప్రభాకర్ రెడ్డిలు సహా పలువురు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. మహానది, బ్రహ్మపుత్రలో బేసిన్‌లోని మిగులు జలాలను గోదావరికి తరలించి, అటు నుంచి మిగతా 7లో

తత్కాల్‌లో ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్లో తత్కాల్ ప్రవేశాల షెడ్యూల్‌ను ఎపి ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ కెవి శ్రీనివాసులు రెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు అడ్మిషన్లు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారులు, ఒపెన్ స్కూల్ సొసైటీ అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్లను నిర్ధారించి ఫీజులు కట్టించుకోవాలని తెలిపారు. ఎస్ఎస్‌సి అభ్యర్థుల నుంచి రూ.300, ఇంటర్మీడియట్ అభ్యర్థుల నుంచి రూ.400 చొప్పున ఫీజు వసూలు చేయాలని వెల్లడించారు.

కేంద్ర నిర్ణయాన్ని రాష్ట్రంపై రుద్దడం సరికాదు

- వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ నాగిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం తగదని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలను కూడా రాష్ట్ర ప్రభుత్వంపై రుద్దడం సరైంది కాదని అన్నారు. గురువారం తాడేపల్లిలో వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్న సంకల్పంతో జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన ఆర్‌బికెలు దేశానికే ఆదర్శంగా మారాయని అన్నారు. ఆర్‌బికెలలో ధాన్యాన్నికొనుగోలు చేస్తున్నా ప్రభుత్వం చేయడం లేదని అనడం సరైంది కాదని అన్నారు. రాష్ట్రంలో 81 లక్షల టన్నుల ధాన్యం పండిందని ప్రతి క్వింటాకు కనీస మద్దతు ధర అందేలా జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఈ మేరకు అన్ని రైతుభరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు జరుగుతోందని అన్నారు. కేంద్రప్రభుత్వం చేతుల్లో వున్న నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని చెప్పడం తగదని అన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ఎన్టీఆర్ విగ్రహం తొలగింపు దుర్మార్గం

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఏలూరు జిల్లా చింతలపూడిలో ఎన్‌టిఆర్ విగ్రహం తొలగింపు దుర్మార్గమని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అరాచక పాలనకు ఇది నిదర్శనమని విమర్శించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన ఎన్‌టిఆర్‌కు జగన్ అధికారంలోకి వచ్చాక ఎన్నో అవమానాలు జరిగాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల విగ్రహాలను తొలగిస్తూ, ధ్వంసం చేస్తూ వైసిపి గూండాలు వికృతానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వ ప్రోత్సాహంతో ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని విమర్శించారు.

ఇంకెంతమంది మహిళలు బలికావాలి : అనిత

జగన్ అసమర్థ పాలనలో ఇంకెంతమంది మహిళలు బలికావాలని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షులు వంగలపూడి అనిత విమర్శించారు. రాష్ట్రంలో రోజుకో ప్రేమోన్మాది యువతుల ప్రాణం తీస్తున్నా సిఎంకు చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. వైసిపి మూడున్నరేళ్ల పాలనలో మహిళలపై అఘాయిత్యాలు నిత్యకృత్యమయ్యాయని తెలిపారు.

కేంద్రంపై పోరాటం చేయలేకే వైసిపి సాకులు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపికి ప్రత్యేక హోదా, విభజన చట్ట హామీల అమలు కోసం కేంద్రంపై పోరాడలేకే వైసిపి సాకులు చెబుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. 'ఏ అవకాశమున్నా ఎపి ఉమ్మడిగానే ఉండాలని కోరతామంటూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు "పెళ్లయిన ఆరు మాసాలకు బాజాలు మోగించినట్లు" ఉందన్నారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎనిమిది ఏళ్లుగా కేంద్రం ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై పోరాడకపోతే వైసిపికి రాజకీయ మనుగడ కష్టమవుతుందని మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందిస్తూ డొంక తిరుగుడు సమాధానం ఇచ్చారని అన్నారు. రాష్ట్ర విభజన చట్ట ప్రకారం ఎపికి దక్కాల్సిన హామీలు, నిధుల విషయాలపై కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేతకాక ఇటువంటి కుంటిసాకులు వెదకుతోందన్నారు.

సంక్షేమం లేదు... సంక్షోభమే

- గుంటూరు జిల్లాలో చంద్రబాబు పర్యటన

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

నారాకోడూరు వద్ద రోడ్‌షోలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

సంక్షేమం పేరుతో వైసిపి పాలనలో గోరంత ఇచ్చి కొండంత దోచుకుంటున్నారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ప్రజాకంటక పాలన చేస్తున్న వైఎస్.జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు అంతా కలిసి రావాలని, ప్రజల తరపున పోరాడుతానని అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా పొన్నూరు, నారా కోడూరులో గురువారం సాయంత్రం చంద్రబాబు రోడ్ షో నిర్వహించారు. పొన్నూరులో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. నాలుగేళ్ల తరువాత జగన్‌కు బిసిలు గుర్తు వచ్చారని ఎద్దేవా చేశారు. జయహో బిసి సభకు 1650 బస్సుల్లో ప్రజలను తరలించారని,పథకాలు తీసేస్తామని భయపెట్టి సభకు ప్రజలను తీసుకువచ్చారని విమర్శించారు. నేను ముఖ్యమంత్రి పదవి కోసం ఇక్కడికి రాలేదని...నా తమ్ముళు.., రైతు, యువత, రాష్ట్రం కోసం వచ్చానని తెలిపారు. మనం అప్రమత్తంగా లేకపోతే రాష్ట్రాన్ని కాపాడుకోలేమన్నారు. సైకో పాలన వద్దు....సైకిల్ పాలన ముద్దు అని అన్నారు. టిడిపి హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను రద్దు చేసి కొన్ని పథకాలను ప్రవేశపెట్టి ఉత్తుత్తి బటన్ నొక్కి సిఎం షో చేస్తున్నారని విమర్శించారు. అమరావతినీ నాశనం చేసి వేలాది మంది ఉపాధిని దెబ్బతీశారని మండిపడ్డారు. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి మూడు ముక్కలాట ఆడుతున్నారని విమర్శించారు. జగన్‌కి 50 వేల మంది పోలీసుల రక్షణ ఉంటే తనకు ఐదుకోట్ల మంది ప్రజల అండ ఉందని పేర్కొన్నారు. ప్రత్యేక హోదా తెస్తానని ప్రజలను మోసం చేశారని, రాజ్యసభ పదవులను అమ్ముకున్నారని ఆరోపించారు. ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు.

పొన్నూరు ర్యాలీలో ఉద్రిక్తత

పొన్నూరు వద్ద రోడ్‌షోలో ఉద్రిక్తత ఏర్పడింది. చంద్రబాబుకు వ్యతిరేకంగా వైసిపి కార్యకర్తలు నినాదాలు చేశారు. టిడిపి కార్యకర్తల ఎదురుదాడితో వైసిపి కార్యకర్తలు చెల్లాచెదురయ్యారు. వైసిపి కార్యకర్తలను బలవంతంగా పోలీసులు పంపి వేయడంతో ఆందోళన సద్దుమణిగింది.

సోషలిజానిదే భవిష్యత్

- విజయలక్ష్మి సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- తాడేపల్లి (గుంటూరు జిల్లా)

విజయలక్ష్మి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న వి.శ్రీనివాసరావు

ప్రస్తుతం పెట్టుబడిదారి సమాజం సంక్షోభంలో చిక్కుకుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సుందరయ్యనగర్‌లో జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆకురాతి జగన్ భార్య విజయలక్ష్మి సంతాప సభ గురువారం జరిగింది. తొలుత ఆమె చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపిటిసి సభ్యులు కె.ఉషారాణి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ పెట్టుబడిదారి సంక్షోభం నుంచి ఎలా బయటపడాలో పాలకవర్గ పార్టీలకు అంతుబట్టడంలేదని తెలిపారు. అందుకే వారు మార్క్సిజాన్ని అధ్యయనం చేస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని అవరోధాలు, అడ్డంకులు ఎదురైనా భవిష్యత్తు సోషలిజానిదేనని స్పష్టం చేశారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందని చంకలు కొట్టుకున్న వాళ్లే నేడు కమ్యూనిజం వైపు చూస్తున్నారని అన్నారు. దేశంలో ప్రస్తుత రాజకీయాలు క్లిష్ట పరిస్థితిలో ఉన్న నేపథ్యంలో విజయలక్ష్మి లాంటి వారు లేని లోటు పూడ్చలేదని చెప్పారు. విజయలక్ష్మికి నివాళులర్పిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ విజయలక్ష్మి కుటుంబం పార్టీ, ప్రజాసంఘాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. సుందరయ్యనగర్ ప్రాంతంలో మహిళా సంఘం అభివృద్ధిలో ఆమె కృషి ఎనలేనిదన్నారు. ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్ మాట్లాడుతూ.. ప్రజలను చైతన్యవంతులను చేయడంలోనూ, ప్రజాకళలను పెంపొందించే కృషిలోనూ జగన్‌కు విజయలక్ష్మి పూర్తి సహకారం అందించారని తెలిపారు. సంతాప సభలో ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు, ప్రజాశక్తి బుక్ హౌస్ ఎడిటర్ ఎస్.వెంకట్రావు, ప్రముఖ రచయిత దేవేంద్ర, సిపిఎం నాయకులు జొన్నా శివశంకర్, డి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

బడ్జెట్‌లో కొత్త పథకాలకు కసరత్తు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాలపై దృష్టి సారించింది. ఎన్నికల ఏడాదిలోకి ప్రవేశిస్తుండటంతో రానున్న బడ్జెట్‌లోనే పలు పథకాలను ప్రకటించేందుకు పెద్ద ఎత్తున కసరత్తు చేస్తోంది. దీనిలో భాగంగా ఏయే పథకాలు పెట్టాలి, వాటికి ఆర్థికంగా ఎన్ని నిధులు కావాలన్న అంశాన్ని ఆర్థికశాఖ ఆరా తీస్తోంది. బడ్జెట్ ప్రసంగంలోనే కొత్త పథకాలను ప్రస్తావించాలని కూడా ఇప్పటికే నిర్ణయించింది. ఈ మేరకు అన్ని శాఖలకు సర్క్యులర్లు కూడా పంపించింది. సాధ్యమైనంత త్వరగా కొత్త పథకాలకు సంబంధించిన వివరాలను అందించాలని ఈ సర్క్యులర్లలో పేర్కొంది. 2024లో పూర్తిస్థాయి బడ్జెట్‌కు అవకాశం లేకపోవడం, ఓట్ ఆన్ అక్కౌంట్‌కు మాత్రమే పరిమితం కానుండతో 2023-24 బడ్జెట్టే కీలకం అవుతుందని భావిస్తున్నారు. పెట్టుబడి వ్యయానికి అధిక నిధులు కేటాయించకుండా, సంక్షేమ పథకాలకే ఎక్కువగా కేటాయింపులు ఉంటాయని, ఆ విధంగానే ఆలోచన చేస్తున్నట్లు ఒక అధికారి చెప్పారు. బడ్జెట్ ప్రసంగ పాఠం కోసం అన్ని శాఖ్లకు పంపిన లేఖలో రెండు భాగాలుగా వివరాలు పంపాలని ప్రభుత్వం సూచించింది. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలు, వాటి ఫలితాలను ఒక భాగంగా, కొత్త పథకాలు, వాటికయ్యే ఖర్చు, అవి ప్రజలపై చూపే ప్రభావం రెండవ భాగంగా ఉండాలని ఈ లేఖలో పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో అమలు చేసే సంస్కరణలు, ప్రయోగాత్మక విధానాలపైనా చెప్పాలని పేర్కొంది.ఈ మొత్తం వివరాలను ఈ నెల 31వ తేదీలోగా తమకు అందించాలని నిర్దేశించింది.

'ఉపాధి'లో 25 శాతం కోత

బహిరంగ సభలో మాట్లాడుతున్న బృందాకరత్, వేదికపై విజయరాఘవన్, దడాల సుబ్బారావు, ఐవి, సాబ్జీ, మంతెన తదితరులు

(మొదటి పేజి తరువాయి)

నుంచి జగన్ ప్రభుత్వానికి ఒకటే చెబుతున్నాం. నీవేం చేసుకుంటావో చేసుకో. ఈ పోరాటాలు ఆగవు' అని పేర్కొన్నారు. నవరత్నాల గురించి తెలుసని, ముఖ్యమైన రత్నమైన భూమిని పంచాలని, కూలి పెంచాలని అన్నారు. ఎపిలో ఉపాధి వేతనం రోజుకు కనీస వేతనం రూ.257 మాత్రమే ఇస్తున్నారని, ఎపి వెబ్‌సైట్ చూస్తే అది కూడా అమలు చేయడం లేదని, రూ.228 ఇస్తున్నట్లు తెలుస్తోందని తెలిపారు. కనీస వేతనం ఇవ్వకపోగా పనిభారం పెంచుతున్నారన్నారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా 2006లో అటవీ హక్కుల సంరక్షణ చట్టం సాధించామన్నారు. లక్షా 57 వేల పట్టాలు సాధించగా ఇప్పుడు మళ్లీ ఆ భూములను లాగేసుకుంటున్న పరిస్థితి ఉందని తెలిపారు. కేరళలో ఎర్రజెండా ప్రభుత్వం నిత్యావసరాలను సరసమైన ధరలకు పేదలకు అందిస్తోందని, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఎందుకు అందించడం లేదో చెప్పాలని అన్నారు. అనంతరం జంగారెడ్డిగూడెం ప్రాంత ముస్లిం నేతలు, ముస్లిం మహిళలు దుశ్శాలువాతో బృందాకరత్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్ద ముస్తఫా మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ముస్లిం, క్రిస్టియన్లను బతకనివ్వడం లేదని, ఎర్ర జెండా తమను కాపాడుతోందని తెలిపారు.

చంద్రబాబు, జగన్ పేదల భూముల గురించి మాట్లాడరు : విజయ రాఘవన్

చంద్రబాబు అమరావతి అని, జగన్ మూడు రాజధానులు అని అనడం తప్ప, పేదల భూముల గురించి వీరిద్దరూ మాట్లాడరని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు విజయరాఘవన్ విమర్శించారు. కేరళలో 96 శాతం ప్రజలకు ఇళ్లు, భూములున్నాయని, ఎపిలో మాత్రం ఆ పరిస్థితి లేదని అన్నారు. దేశంలో 60 శాతం జనాభాకు భూమి లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి భూమిచ్చేందుకు సహకరించడం లేదని తెలిపారు. కరోనా సమయంలో కేరళలో పేదలకు నిత్యావసరాలు ఇచ్చి ఆదుకోగా, ఎపిలో అటువంటి సహకారం లేదని అన్నారు. రైతులు, కార్మికులు అంతా కలిసి పోరాడితేనే సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు.

బిజెపి పాలన కొనసాగితే మత, ప్రాంతీయ యుద్ధాలే : బి.వెంకట్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మైనార్టీల, గిరిజనుల, దళితుల వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ దేశప్రజలపై హిందూత్వం రుద్దేందుకు ప్రయత్నిస్తోందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ విమర్శించారు. ఈ పాలన కొనసాగితే రానున్న కాలంలో మత, ప్రాంతీయ యుద్ధాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ఆదేశిస్తే జగన్ చేస్తున్నారని, కృష్ణపట్నం పోర్టు దగ్గర నుంచి అన్నీ అదానికి కట్టబెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 250 కేంద్రాల్లో భూపోరాటాలు సాగుతున్నాయన్నారు. ఆదివాసీల 1/70 చట్టానికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ సభలో కేరళ వ్యవసాయ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ చంద్రన్, పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ఇళ్ల వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి మంతెన సీతారాం, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.రవి, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, గిరిజన సంఘం, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

2కె వాక్‌లో పాల్గొన్న నాయకులు

సిపిఎస్ రద్దు కోసం 2కె వాక్

- బిల్లును పార్లమెంటుకు పంపాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి సిపిఎస్ రద్దు బిల్లును పార్లమెంటుకు పంపాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. సిపిఎస్, జిపిఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి నగరంలోని జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు 2కె వాక్ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కె.సురేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజు మాట్లాడారు. సిపిఎస్ అంశంపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను చర్చలకు ఆహ్వానించి తర్వాత దాట వేసిందని విమర్శించారు. సిపిఎస్‌పై చర్చిస్తున్నట్లు అజెండాలో పేర్కొని..ఆ అంశాలపై రాష్ట్ర మంత్రులుగానీ, ప్రభుత్వ సలహాదారు గానీ చర్చించకుండానే సమావేశం ముగించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జిపిఎస్‌ను కూడా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీవితాలతో చెలగాటమాడకుండా తక్షణమే సిపిఎస్‌ను రద్దు చేయాలని, ఒపిఎస్‌ను అమలు చేయాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు యుఆర్ఎ.రవికుమార్ అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి హేమంత్ కుమార్, జిల్లా నాయకులు మారెప్ప, నవీన్ పాటి పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికులకు వీలుగా పాలసీ

- ఏపి కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కల్లు గీత కార్మికులకు ఉపయోగపడేలా కల్లుగీత పాలసీలో మార్పులు చేయాలని ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం డిమాండు చేసింది. గురువారం విజయవాడ ఎంబివికెలో సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జుత్తిగ నరసింహమూర్తి, ఎర్రదేవుడు మాట్లాడారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను జగన్ అమలు చేయాలని కోరారు. పోరాడి సాధించుకున్న ఉమ్మడి కల్లుగీత కార్పొరేషన్‌ను కాదని, కులాల వారీగా ఐదు కార్పొరేషన్లు పెట్టడం వల్ల ఉపయోగం లేదని తెలిపారు. ఉమ్మడి కార్పొరేషన్‌కు తక్షణమే ఐదువేల కోట్లు నిధులు కేటాయించాలని కోరారు. చెట్టుకు ఐదు రూపాయల చొప్పున పన్ను కట్టించుకుని వాటిపై కార్మికులకు హక్కులు కల్పించాలని, వాటిని నరకకుండా రక్షణ కల్పించాలని డిమాండు చేశారు. కుల కార్పొరేషన్ల వల్ల ఎవరికీ న్యాయం జగరలేదని తెలిపారు. 2020 లాకౌడ్లోనూ కల్లు అమ్ముకునేందుకు తెలంగాణా ప్రభుత్వం అనుమతి ఇస్తే ఎపిలో 40 రోజులపాటు కల్లు గీయకుండా నిర్బంధం పెట్టారన్నారు. వృత్తిలో ప్రమాదవశాత్తూ చనిపోయిన వారికి రూ.10 లక్షలు, గాయపడిన వారికి లక్ష నష్టపరిహారం ఇవ్వాలని డిమాండు చేశారు. వృత్తి సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం భాస్కరయ్య మాట్లాడుతూ వృత్తిదారుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. జయహోబిసి మహాసభలో చెప్పిన వన్నీ నవరత్నాల్లో ఉన్న మూడు ముక్కలేనని తెలిపారు. 56 కుల వృత్తుల కార్పొరేషన్లకు ఒక్క రూపాయి కూడా కేటాయిచలేదని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వాలు వృత్తిదారులకు కొద్దిపాటి రుణాలైనా ఇచ్చేవారని, ఈ ప్రభుత్వం అటువంటిదేమీ చేయడం లేదని విమర్శించారు. దీనిపై రానున్న జనవరి నెలాఖరులో వేలాదిమందితో సభ, అన్ని జిల్లాల్లోనూ రౌండ్‌టేబుల్ సమావేశాలు,చర్చావేదికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వృత్తిదారులను మోసం చేసిన వైసిపి ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో వాకా రామచంద్రరావు, బొక్క చంటి, సిమ్మ అప్పారావు, బొంతు శ్రీనివాసరావు, బొక్క సోమేశ్వరరావు, డి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రయివేటీకరణ విరమించుకునే వరకూ పోరాటం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను విరమించుకునేంత వరకూ తమ పోరాటం కొనసాగుతుందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 665వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐసిసిపి కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పోరాటం సాగుతున్నా కేంద్ర ప్రభుత్వం ఉక్కు ప్రయివేటీకరణపై ముందుకెళ్తామని చెప్పడం దారుణమన్నారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు ఎం రాజశేఖర్, వరసాల శ్రీనివాసరావు, టి.కనకరాజు, కర్రి బాబూరావు పాల్గొన్నారు.

వైసిపిది మొదటి నుండి సమైక్యవాదమే

- బిజెపి, కాంగ్రెస్, టిడిపి, వల్లే రాష్ట్ర విభజన
- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉమ్మడి రాష్ట్రంలో సమైక్యవాదమే వైసిపి నినాదంగా వుండేదని, టిడిపి, బిజెపి, కాంగ్రెస్ పార్టీల వల్లే రాష్ట్ర విభజన జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణారెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ పిటిషన్ ఆధారంగా తిరిగి రెండు రాష్ట్రాలు కలిపి ఉంచాలనే పరిస్థితి సుప్రీంకోర్టులో వస్తే వైసిపి స్వాగతిస్తుందని తెలిపారు. విభజనకు వ్యతిరేకంగా కోర్టుల్లో తమ వాదనలు బలంగా వినిపిస్తామన్నారు. రాష్ట్ర విభజనను పున్ణసమీక్షించాలి, లేదా సరిదిద్దాలని కోరతామన్నారు. ఉండవల్లి అరుణ్‌కుమార్ విభజన జరిగిన తీరుపైనే కేసు వేశారని, హామీల అమలు కోసం కాదని వివరించారు. రాష్ట్రంలో విభజన హామీల అమలు కోసం ప్రభుత్వం పోరాడుతోందని అన్నారు. రెండు రాష్ట్రాలూ కలిసే అవకాశం వస్తే తమ ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని, ఇరు రాష్ట్రాలూ కలిసుండాలని సుప్రీం కోర్టు ఆదేశిస్తే అంతకంటే కావాల్సిందేముందని అన్నారు. అప్పట్లో టిడిపి, కాంగ్రెస్, బిజెపిలు విభజనకు అనుకూలంగా వ్యవహరించాయని విమర్శించారు. ఉండవల్లి అరుణ్‌కుమార్ ఇపుడు రాష్ట్ర విభజనపై మాట్లాడటం తగదని అన్నారు. చెన్నయ్ ఎపికి కావాలంటే అవుతుందా అని ప్రశ్నించారు.

బిసి గర్జనతో టిడిపిలో వణుకు : బొత్స

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జయహోబిసి మహాసభతో టిడిపిలో వణుకు మొదలైందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బిసిలే పార్టీకి వెన్నముక అన్న చందంగా జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రాధాన్యతకు రాష్ట్రంలో బిసిలంతా వైసిపి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకోవాలనే తపనతో వున్నారని అన్నారు. 50 శాతానికి పైగా పదవులను బిసిలకు ఇచ్చిన ప్రభుత్వం ఏది లేదన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు బిసిలకు ఏమి చేశాడో తెలుగుదేశంలో బిసి నేతలు చెప్పాలన్నారు. బిసిల గురించి మాట్లాడే అర్హత టిడిపికి లేదని అన్నారు.

ఎన్ని స్థానాల్లో పోటీచేస్తారో చెప్పగలరా : మంత్రి జోగి రమేష్

రాష్ట్రంలో రానున్న 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తారో చెప్పే ధైర్యం వుందా అని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ప్రశ్నించారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 40 ఏళ్ల రాజకీయ జీవతం, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ప్రజలకు ఏమి చేశారో చెప్పాలని అన్నారు.

రైసు మిల్లర్లకు రూ.1800 కోట్ల బకాయిలు!

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం రైతులకే కాదు రైసు మిల్లర్లకు కూడా భారీగా బకాయి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.1800 కోట్లు బకాయిలు పేరుకు పోయాయి. బకాయిల కోసం రైసు మిల్లర్లు మూడేళ్ల నుంచి ఎదురు చూడాల్సి వస్తోంది. వీటిని వెంటనే చెల్లించకపోతే మిల్లులను నడపలేమని చెప్తున్నారు. విద్యుత్తు బిల్లులు కూడా చెల్లించలేని స్థితిలో ఉన్నామని చిన్న రైసు మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పౌరసరఫరా ద్వారా పేదలకు బియ్యం పంపిణీ చేస్తోంది. హాస్టళ్ల విద్యార్థులకు బియ్యం అందిస్తోంది. ఇందుకోసం రైతుల నుంచి పెద్ద ఎత్తున ధాన్యం సేకరిస్తోంది. సివిల్ సప్లయ్ ద్వారా, రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైసు మిల్లర్లకు కేటాయిస్తోంది. రైసు మిల్లర్లు ధాన్యాన్ని ఆరబెట్టి, స్టాకేజ్ చేసి, బియ్యం ఆడించి, సివిల్ సప్లయ్ గోదాములకు రవాణా చేస్తున్నారు. ఇందుకుగాను సివిల్ సప్లయ్ అధికారులు రైసు మిల్లర్లకు నగదు చెల్లించాల్సి ఉంటుంది. రైసు మిల్లర్లకు మిల్లింగ్, ట్రాన్స్‌పోర్టు, ఇతర బిల్లులు గత మూడేళ్లగా రూ.2 వేల కోట్లు బకాయిలు పేరుకుపోయాయి. మిల్లర్లు పలుమార్లు కోరిన మీదట రెండు నెలల క్రితం రూ.200 కోట్లు విడుదల చేసింది. ఇంకా రూ.1800 కోట్లు బకాయిలు ఉంది. రాష్ట్ర వ్యాపితంగా 1500 రైసు మిల్లులు ఉన్నాయి. ఒక్క నెల్లూరు జిల్లాలోనే 150 మిల్లులు ఉన్నట్లు అధికారుల రికార్డులు తెలియజేస్తున్నాయి. నెల్లూరు జిల్లాకు రూ.36 కోట్లు విడుదలైనా ఆ మొత్తం మిల్లర్లకు అందలేదు. ఈ డబ్బులు విడుదలైన సమయంలోనే నెల్లూరు సివిల్ సప్లయ్ డిఎం కార్యాలయంలో భారీ అవినీతి బయటపడింది. ఎసిబి అధికారులు రికార్డులను సీజ్ చేశారు. దీంతో, ప్రభుత్వం నుంచి డబ్బులు మంజూరైన జిల్లాలోని మిల్లర్లకు అందలేదు. దీనిపై వారు కలెక్టర్ చక్రధర్‌బాబును కలిసి తమ గోడు వెళ్లబుచ్చారు. ముఖ్యమంత్రి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పరిస్థితి ఇలానే ఉంటే తాము మిల్లింగ్ చేయలేమని తేల్చి చెప్పినట్లు సమాచారం.

మిల్లులను మూసుకోవాల్సిందే...

కరెంట్ బిల్లులు కట్టుకోలేని పరిస్థితులో ఉన్నాం. విద్యుత్తు శాఖాధికారాలు ఒక నెలలో మంగళ, శుక్రవారాల్లో మాత్రమే మిల్లింగ్ చేయాలని సూచించారు. కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలతో రైతులకు నష్టం జరగకూడదనే ఉద్దేశంతో ధాన్యాన్ని ఈ నెలలో అన్ని రోజులూ మిల్లింగ్ చేశాం. దీన్ని నేరంగా పరిగణించి విద్యుత్తు శాఖాధికారులు ప్రతి మిల్లుకూ రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలు వరకూ ఫైన్ విధించారు. మిల్లింగ్ చేసిన ధాన్యానికి డబ్బులు ప్రభుత్వం నుంచి డబ్బులు రాలేదు. ఏం చేయాలో అర్థం కావడం లేదు. పరిస్థితి ఇలానే ఉంటే మిల్లులను మూసుకోవాల్సి వస్తుంది.

-వై.రంగయ్యనాయుడు, రైసు మిల్లర్ల అసోషియేషన్ నాయకులు

చింతామణిపై తుది విచారణ చేస్తాం : హైకోర్టు

ప్రజాశక్తి, అమరావతి

ఏ కళారూపమైనా ప్రజా చైతన్యానికి దోహదపడాలనేగానీ ఒక వర్గం మనోభావాల్ని దెబ్బతీయకూడదని హైకోర్టు చెప్పింది. ఒక పాత్ర ద్వారా ఒక కులాన్ని లేదా వర్గాన్ని కించపరిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేసింది. చింతామణి నాటక ప్రదర్శనను నిషేధిస్తూ రాష్ట్రం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేసిన వ్యాజ్యాల విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులుతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం పైవిధంగా చెప్పింది. దీనిపై తుది విచారణ చేపడతామని ప్రకటించింది. చింతామణి నాటక ప్రదర్శన నిషేధ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఎంపీ కె. రఘురామకష్ణరాజు, కళాకారుడు త్రినాథ్ వేర్వేరుగా వేసిన పిల్స్‌పై విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది. నాటకంలోని సుబ్బిశెట్టి పాత్రలో చెప్పే డైలాగ్స్ ఆర్యవైశ్యుల మనోభావాల్ని దెబ్బతీసేలా ఉన్నాయని ప్రభుత్వ ప్లీడర్ పి. సుభాష్ చెప్పారు. ఆర్యవైశుల తరపు సీనియర్ న్యాయవాది వేదుల వెంకటరమణ వాదిస్తూ, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా 1923లో నాటక రచన జరిగిందని, క్రమంగా ఆర్యవైశ్యులను కించపరిచే ప్రదర్శనగా మారిందన్నారు. పిటిషనర్ న్యాయవాది జడా శ్రవణ్ కుమార్ వాదిస్తూ, ఒక పాత్ర తప్పుదారి పట్టిందని నాటకాన్ని నిషేధించడం చెల్లదన్నారు. విచారణ 29కి వాయిదా పడింది.

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా: 40-5-9/17, 1వ ఫ్లోర్, సిద్ధార్థ కాలేజ్ బస్టాప్ దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ-520010, ఫోన్: 0866-247474781, 2481731
Email: vijayawada@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699 Cell No. 7625079119.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**, యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సదరు చట్టం & సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారులను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.39,37,715/-** మరియు పూర్తి చెల్లింపువరకు అయిన వడ్డీ మరియు ఇతర ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు: **1) శ్రీమతి కొలిశెట్టి అంజలి కుమారి, శ్రీ కొలిశెట్టి గురు మహేశ్వరరావు.** వారిని కోరుతూ **ది.15-11-2019**న డిమాండ్ నోటిసు జారీచేశారు.

రుణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.07-12-2022**న దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనత తీసుకున్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతకు ఇందుములముగా హెచ్చరించునదేమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా **రూ.39,37,715/-** మరియు దానిపై వడ్డీ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్థి వివరము
కృష్ణాజిల్లా, పటమట యస్.ఆర్.ఓ, విజయవాడ పరిధి, లబ్బీపేట, మున్సిపల్ వార్డు నెం.28/2, రెవెన్యూ వార్డు నెం.11, యన్.టి.యస్.నెం.20, పాత అసెస్మెంట్ నెం.216189, డోర్.నెం. 40-16/1-5 లో గల 48 చ॥గ॥ల భూమి మరియు అందు గల ఆర్.సి.సి భవనం ఈ దిగువ హద్దులలో స్థలం హద్దులు: **తూర్పు:** రోడ్డు, **పడమర:** నందిగామ ప్రేమ గారికి చెందిన స్థలం, **దక్షిణం:** 3 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, **ఉత్తరం:** పరిశిపోగు మరియమ్మ గారికి చెందిన స్థలం.

తేది : 08-12-2022 సం/- అధీకృత అధికారి
స్థలము : విజయవాడ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
equitas Small Finance Bank
కార్పొరేట్ ఆఫీసు: నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నాశాలై, చెన్నై, తమిళనాడు-600 002

స్వాధీనతా ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)
(స్థిరాస్తి)
రుణ/సదుపాయ ఖాతా నం.: 20001152237 & 100టిఎల్31202090001

ఏదైతే, క్రింది సంతకందారు ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, ఒక కార్పొరేటెడ్ కంపెనీ యొక్క అధీకృత అధికారిగా, ది కంపెనీల చట్టం, 1956 క్రింద మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్-2 (20) భావంతో మరియు బ్యాంకింగ్ కంపెనీ, బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 క్రింద సెక్షన్ 5(సి) భావంలో దీని రిజిస్టర్డు ఆఫీసు: 4వ అంతస్తు, ఫేజ్-2, స్పెన్సర్ ప్లాజా, 769, అన్నాశాలై, చెన్నై-600 002 మరియు బ్రాంచి ఆఫీసులు భారతదేశంలో వివిధ ప్రదేశాలలో ఉండి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది **20.08.2022** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులు **1. మెసర్స్ సన్‌రైస్ సిటీ, ప్రతినిధియైన దీని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస రావు బందరు, 2. శ్రీ శ్రీనివాస రావు బందరు, 3. శ్రీమతి బందరు కవిత మరియు 4. శ్రీమతి బందరు శివ మల్లేశ్వరి** అనువారిని సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా ఒప్పందం(లు) ప్రకారం తగిన వడ్డీ, పెనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటితోసహా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **18.08.2022** నాటికిగాను **రూ.3,53,01,187/- (రూపాయలు మూడు కోట్ల యాభై మూడు లక్షల ఒక వెయ్యి నూటా ఎనభై ఏడు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అదికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.**

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులను మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో లావాదేవీలు జరుపుట అనునది, ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాలును మరియు దానిపై వడ్డీతోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది.

స్థిరాస్తి వివరణ
పార్ట్-ఎ ఆస్తి-1: (శ్రీమతి బందరు శివ మల్లేశ్వరిచే స్వంతమైన నివాసిత ఆస్తి). అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్‌లో దానిపై నిర్మాణాలతో కృష్ణా జిల్లా, గుండాల, జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ ఈస్ట్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుండాలా, విజయవాడ వద్దగల ఆర్.ఎస్.నం.312/1, 312/2, 312/3, డోర్ నం.378/3, 324/3లో 2250.6చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 41.0చ.గ.ల విడదీయలేని ఉమ్మడి విస్తీర్ణంతోపాటు 1100.00చ.అ.ల నిర్మాణ ఏరియా, 50.0అ.ల ఉమ్మడి ఏరియా, 60.0అ.ల పార్కింగ్ ఏరియాతో "కొల్లిపార వారి అరుణ టవర్స్" నాల్గవ అంతస్తు, ఫ్లాట్ నం.507గల ఆస్తి యొక్క మొత్తం భాగం.
భూమి యొక్క నాలుగు వైపుల: ఉత్తరం: యలమంచిలి సుబ్బారావు & నూతపాటి వైకుంఠం & ఇతరుల ఆస్తి, దక్షిణం: కొల్లిపార కృష్ణ వెన్నమ & ఇతరుల ఆస్తి, తూర్పు: తల్లూరు వెంకట సుబ్బయ్య & ఇతరుల ఆస్తి, పడమర: 60.0అ.ల వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ యొక్క నాలుగు వైపుల:** ఉత్తరం: లిఫ్టు& ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్ & ఒపెన్ టు స్కై, **సదరు ఆస్తి యొక్క నాలుగు వైపుల:** ఉత్తరం: తల్లూరు కుటుంబ రావు ఆస్తి (పాత) అన్నపూర్ణ కన్‌స్ట్రక్షన్స్ (కొత్త) ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్డు వద్ద ప్రకాశం రోడ్డు, తూర్పు: మున్సిపల్ రోడ్డు వద్ద దుర్గయ్య స్ట్రీట్, పడమర: యేపురి సరోజిని దేవి ఆస్తి, అన్ని ఈసిమెంటరీ/మామూలు హక్కులు మరియు ప్రస్తుత మరియు భవష్యత్ రెండింటితో భూమిపై ఏవేని శాశ్వత నిర్మాణ అటాచ్‌మెంట్లు మరియు భవనాలన్నింటితోసహా. **పార్ట్-బి ఆస్తి-2 (శ్రీ బి. శ్రీనివాస రావుచే స్వంతమైన కమర్షియల్ ఆస్తి):** దానిపై ప్రస్తుత మరియు భవష్యత్తు నిర్మాణాలన్నింటితో కృష్ణా జిల్లా, గుండాలా, జిల్లా రిజిస్ట్రార్ విజయవాడ ఈస్ట్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, ప్రకాశం రోడ్డు యొక్క గవర్నర్‌పేట కార్నర్ మరియు దుర్గయ్య స్ట్రీట్ వద్దగల డోర్ నం.లు 27-19-47, 27-6-79, 27-6-80, పాత అసెస్మెంట్ నం.2232, సబ్‌సీక్వెంట్ అసెస్మెంట్ నం.20331, ప్రస్తుత అసెస్మెంట్ నం.181179, రెవెన్యూ వార్డు నం.9, పాత మున్సిపల్ వార్డు నం.18, ప్రస్తుత మున్సిపల్ వార్డు నం.23, ఎన్.టి.ఎస్.నం.336లో 263.0చ.గ.ల విస్తీర్ణపు స్థలం పై ఆస్తి యొక్క మొత్తం భాగం.

తేది: 08.12.2022 అధీకృత అధికారి (ఎంఎస్ఎంఇ)
ప్రదేశం: విజయవాడ ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
equitas Small Finance Bank
కార్పొరేట్ ఆఫీసు: నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నాశాలై, చెన్నై, తమిళనాడు-600 002

స్వాధీనతా ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)
(స్థిరాస్తి)

ఏదైతే, క్రింది సంతకందారు ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, ఒక కార్పొరేటెడ్ కంపెనీ యొక్క అధీకృత అధికారిగా, ది కంపెనీల చట్టం, 1956 క్రింద మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్-2 (20) భావంతో మరియు బ్యాంకింగ్ కంపెనీ, బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 క్రింద సెక్షన్ 5(సి) భావంలో దీని రిజిస్టర్డు ఆఫీసు: 4వ అంతస్తు, ఫేజ్-2, స్పెన్సర్ ప్లాజా, 769, అన్నాశాలై, చెన్నై-600 002 మరియు బ్రాంచి ఆఫీసులు భారతదేశంలో వివిధ ప్రదేశాలలో ఉండి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది **19.09.2022** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులు **1. వివిజిఎస్ సుధీర్ బాబు కొప్పురవైరి, యజమాని- శ్రీ బాలాజీ కాటన్ కంపెనీ, 2. శ్రీ వివిజిఎస్ సుధీర్‌బాబు కొప్పురవూరి మరియు 3. శ్రీమతి మాధవి లత కొప్పురవూరి** అనువారిని సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా ఒప్పందం(లు) ప్రకారం తగిన వడ్డీ, పెనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటితోసహా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **19.09.2022** నాటికిగాను **రూ.4,76,10,319/- (రూపాయలు నాలుగు కోట్ల డెబ్బై ఆరు లక్షల పది వేల మూడు వందల పందొమ్మిది మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అదికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.**

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులను మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో లావాదేవీలు జరుపుట అనునది, ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాలును మరియు దానిపై వడ్డీతోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది.

స్థిరాస్తి వివరణ
పార్ట్-ఎ ఆస్తి-1: శ్రీ వివిజిఎస్ సుధీర్ బాబు కొప్పురవూరిచే స్వంతమైన ఖాళీ నివాసిత సైటు: గుంటూరు జిల్లా, తెనాలి సబ్-డిస్ట్రిక్ట్, తెనాలి మున్సిపల్ ఎక్స్‌టెన్షన్ ఏరియా, వార్డు నం.8, బ్లాక్ నం.7 వద్ద చినరావూరు గ్రామం యొక్క టి.ఎస్.నం.341, డోర్ నం.141/1, డోర్ నం.23-34-1/2 దగ్గరలో, సదరు ఆస్తి యొక్క నాలుగు మూలల్లో ప్రస్తుతం ఖాళీ సైటు (పాత అస్బెస్టాస్ షీట్ షెడ్ తొలగించిన) యొక్క 191.25చ.గ.లకుగాను 255చ.గ.ల విస్తీర్ణంతో కవరుచేయబడినది: ఉత్తరం: జూపుడి పుణ్యవతికి చెందిన ఆస్తి, 49.2అ.లు, దక్షిణం: 15అ.లు వెడల్పు రోడ్డు, 48అ.లు, తూర్పు: బుర్ర ప్రభాకర శర్మకు చెందిన ఆస్తి, 46.6అ.లు, పడమర: 30అ.లు, వెడల్పు రోడ్డు, 48అ.లు, ఈ సరిహద్దుల్లో 191.25చ.గ.లు లేదా 159.885చ.మీ.ల ఖాళీ సైటునకుగాను(తొలగించిన పాత అస్బెస్టాస్ షీట్ షెడ్) 255చ.గ.లు లేదా 213.21చ.మీ.ల విస్తీర్ణంతో కవరుచేయబడిన ఆస్తి యొక్క మొత్తం భాగం.
పార్ట్-బి- ఆస్తి-2: శ్రీమతి మాధవి లత కొప్పురవూరి చే స్వంతమైన ఖాళీ నివాసిత సైటు: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డిస్ట్రిక్ట్, వున్నావ గ్రామపంచాయతి ఏరియా, మర్రిపాలెం గ్రామం వద్దగల2276చ.గ.ల ఖాళీ సైటు విస్తీర్ణంలో కవరుచేయబడు ప్లాట్ నం.67& 70లో ఎల్.పి.నం.106/2008/జితో డి.టి.సి.పి ఆమోదం ప్రకారం డోర్ నం.5/6 యొక్క ఎక.0.96సెంట్ల విస్తీర్ణం, డోర్ నం.9/1 యొక్క ఎక.1.80సెంట్ల విస్తీర్ణంలో కవరుచేయబడు రెండు నంబర్లను కలిపి సింగిల్ ప్లాట్‌గా ఎక.2.76సెంట్ల విస్తీర్ణంలో కవరుచేయబడనది. సదరు ఆస్తి యొక్క నాలుగు వైపులు: ఉత్తరం: ప్లాట్ నం.68 & 69, 110.0అ.లు, దక్షిణం: 33.0అ.లు వెడల్పు రోడు& 115.7అ.లు, తూర్పు: 33.0అ.లు వెడల్పు రోడ్డు, 260.0అ.లు, పడమర: 33.0అ.లు వెడల్పు రోడ్డు, 157.4అ.లు, ఈ సరిహద్దుల్లో 2279చ.గ.లు లేదా 1905.47చ.మీ.ల మాత్రమేల ఖాళీ సైటు మొత్తం భాగం.
పార్ట్-సి-ఆస్తి-3: శ్రీ వివిజిఎస్ సుధీర్ బాబు కొప్పురవూరి వారిచే స్వంతమైన నివాసిత ఆస్తి: నరసారావుపేట్ రిజిస్ట్రేషన్ జిల్లా, నరసారావుపేట్ సబ్-డిస్ట్రిక్ట్, నరసారావుపేట్ మున్సిపల్ ఏరియా, బరన్‌పేట్, పాత బైపాస్‌రోడ్ యొక్క ఉత్తరం వైపు, సత్తెనపల్లి రోడ్ పడమర వైపు, గణేష్ టెంపుల్ దగ్గర, నరసారావుపేట్ మున్సిపల్ పాత వార్డు నం.1, కొత్త వార్డు నం.1, టి.ఎస్.నం.143, బ్లాక్ నం.1/1, పాత అసెస్మెంట్ నం.91, కొత్త అసెస్మెంట్ నం.1020, ఎక.8.25సెంట్ల విస్తీర్ణంనకుగాను 3597చ.అ.ల విస్తీర్ణంలో కవరుచేయబడిన, దీని డోర్ నం.1-12-1/1లో, ఆర్‌సిసి రూఫ్ నివాసిత భవనము యొక్క 276.66చ.గ.ల విస్తీర్ణంలో కవరుచేయబడినది; సదరు ఆస్తి నాలుగు వైపుల: ఉత్తరం: బృగుబండ రాఘవ తులసమ్మ ఇల్లు, 80అ.లు, దక్షిణం: చంద్రపట్ల బ్రహ్మం మరియు పాచిపులుసు, అన్నపూర్ణమ్మ & ఇతరుల చే కనమర్లపుడి సాయిరాంకు విక్రయించిన ఇల్లు, 80అ.లు, తూర్పు: మున్సిపల్ రోడ్డు 31.9అ.లు, పడమర: మున్సిపల్ గల్లి బజార్, 30.6అ.లు, ఈ సరిహద్దుల్లో దానిపై నిర్మించిన ఈన్ని ప్రస్తుత ఆర్‌సిసి నివాసిత భవనము యొక్క 276.66చ.గ.లు లేదా 232.34చ.మీ.ల విస్తీర్ణంతో కవరుచేయబడినది.

తేది: 07.12.2022 అధీకృత అధికారి (ఎంఎస్ఎంఇ)
ప్రదేశం: గుంటూరు ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

వీరి సంగతేంటి?

- ఈ స్థలాలు మాకొద్దు 3,513 మంది ఇళ్ల స్థలాల తిరస్కరణ
- కోర్టు కేసులతో మరో 1925మంది దూరం
- ధ్రువీకరణ పత్రాలు లేవంటూ 516 మందిపై వేటు
- శాశ్వత మైగ్రేషన్ పేరిట 686 పట్టాలు రద్దు

బాడంగి మండలం కోటిపల్లిలో తిరస్కరించిన జగనన్న లే అవుట్

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

నివాసయోగ్యమైన, ఎటువంటి వివాదాలులేని ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చామని ప్రభుత్వం చెప్తోన్న మాటలకు, వాస్తవానికి పొంతన లేకుండా ఉంది. ప్రభుత్వం ఇచ్చిన కొన్ని స్థలాలను లబ్ధిదారులు తిరస్కరించడం, కొన్ని స్థలాలు కోర్టు వివాదాల్లో ఉండడం దీనికి అద్దం పడుతోంది. తమకు ప్రత్యామ్నాయ స్థలాలు కావాలని లబ్ధిదారులు కోరుతున్నారు. తమకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలు నివాస యోగ్యానికి ఏ మాత్రమూ పనికిరావంటూ విజయనగరం జిల్లాలో 3,513 మంది తిరస్కరించారు. మరో 1925 మందికి కేటాయించిన స్థలాలు కోర్టు వివాదాల్లో ఉండడం వల్ల ఆయా లబ్ధిదారులు వాటి దరిచేరలేకపోయారు. వారసత్వ ధ్రువీకరణ పత్రాలు లేవంటూ 516 మంది లబ్ధిదారులపై అధికార యంత్రాంగం వేటు విధించింది. మరో 686 మంది శాశ్వతంగా వలసపోయారంటూ వారి పట్టాలు రద్దు చేశారు. వెరసి విజయనగరం జిల్లాలో మొత్తం 6,640 మంది ఇళ్ల పట్టాలకు దూరమయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్వాకం వల్లే వీరిలో ఐదు వేల మంది పేదలు నష్టపోవాల్సి వచ్చింది. 'నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు' పేరిట ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసిన విషయం విదితమే. జిల్లా వ్యాప్తంగా 651 లేఅవుట్లు ఏర్పాటు చేశారు. భూమి లేనిచోట కొనుగోలు చేశారు. ఇందుకోసం రూ.కోట్లు ఖర్చు చేశారు. కొన్ని లేఅవుట్లలో భూగర్భజలాలు అందుబాటులో లేకపోవడం, కొండలు, గుట్టలు కావడం, కనీసం గృహ నిర్మాణ సామగ్రిని తీసుకెళ్లేందుకు అవకాశం లేకపోవడం వంటి కారణాలతో ఆయా స్థలాలను తీసుకునేందుకు ముందుకు రాలేదు. పూసపాటిరేగ మండలంలోని చోడమ్మ అగ్రహారం, గోవిందపురం, ఎల్‌వి పాలెం, పేరాపురం, కొల్లాయివలస, కొవ్వాడ, పసుపాం లేఅవుట్లు ఒక్కరు కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదు. దీంతో, ఈ ఏడు లేఅవుట్లను రద్దు చేయనున్నట్టు అధికార యంత్రాంగం చెబుతోంది. మెరకముడిదాం మండలం బుదరాయవలస, జి.మర్రివలస, ఉత్తరావల్లి తదితర పంచాయతీల్లో 916 మంది లబ్ధిదారులు ఇళ్ల స్థలాలను తిరస్కరించారు. గుర్ల మండలం పకీరుకిత్తలి, పాలవలస, రాగోలు, వల్లాపురం గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. బాడంగి మండలంలో 13 లేఅవుట్లు ఏర్పాటు చేయగా, అందులో కోటిపల్లి సహా ఆరు లేఅవుట్లలో 134 మంది ఇళ్ల స్థలాలను తిరస్కరించారు. ఇలా జిల్లాలోని మొత్తం 26 మండలాలకుగాను రామభద్రపురం, గజపతినగరం మినహా మిగిలిన అన్ని మండలాల్లోనూ స్థలాలు తిరస్కారానికి గురయ్యాయి. ఇక్కడ ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశం ఉందా? లేదా? ఈ ప్రాంతం నివాసయోగ్యమా? కాదా? అనేది పరిశీలించకుండా లేఅవుట్లు వేయడం, పారదర్శకత లోపించడం ఇందుకు కారణం. రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ సొంత నియోజకవర్గంలోనే అత్యధికంగా సుమారు 1045 మంది తిరస్కరించడం గమనార్హం. కోర్టు కేసుల కారణంగా 12 మండలాల్లో లబ్ధిదారులు స్థలాలకు నోచుకోలేదు.

కొండపై ఇంటి స్థలం ఇవ్వడం వల్లే

కొండపై ఇంటి స్థలం ఇవ్వడంతో నాతో సహ 96 మంది ఇళ్లు కట్టుకోలేదు. అక్కడ నీటి సదుపాయంగానీ, రహదారి సదుపాయంగానీ లేదు. నివాస యోగ్యానికి ఏ మాత్రమూ అనుకూలంగా లేకపోవడంతో ఇక్కడ ఇల్లు కట్టుకోలేమని అధికారులకు విన్నవించాం. మాకు ప్రత్యామ్నాయ స్థలం కావాలని కూడా కోరాం.

-ఎస్.అప్పలనాయుడు, బుదరాయవలస, మెరకముడిదాం మండలం

ఎయిమ్స్‌లో ఆరోగ్యశ్రీ సేవలు

- 24 గంటలూ అందేలా చర్యలు
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మంగళగిరి ఎయిమ్స్‌లో ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజని చెప్పారు. ఎయిమ్స్-రాష్ట్రప్రభుత్వం మధ్య ఆరోగ్యశ్రీపై గురువారం అవగాహన ఒప్పందం జరిగింది. ఇరు పక్షాలు ఎంఓయు పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎయిమ్స్‌లో ఆరోగ్యశ్రీ ట్రయల్ రన్‌ను చేపట్టామని తెలిపారు. ఇప్పటికే 100 మందికి పైగా రోగులకు ఉచితంగా ఆరోగ్యశ్రీ సేవలు అందించామని వివరించారు. దీనివల్ల పేదలకు వైద్య సేవలు మరింత నాణ్యంగా పూర్తి ఉచితంగా అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఆరోగ్యశ్రీ సేవలు 24 గంటలూ అందించాలని, అందుకోసం అదనంగా ఆరోగ్యమిత్రలను కూడా నియమించాలని అధికారులను ఆదేశించారు. రోగులకు ఉచిత వాహన సౌకర్యం కల్పించాలని చెప్పారు.

క్యాన్సర్‌కు నాణ్యమైన వైద్యం

ఎయిమ్స్‌లో అతి త్వరలో పెట్‌సిటి స్కానింగ్ ప్రారంభించబోతున్నామని మంత్రి వెల్లడించారు. శరీరంలో ఎక్కడ క్యాన్సర్ అవశేషాలున్నా ఈ స్కాన్ ద్వారా పసిగట్టేయొచ్చన్నారు. క్యాన్సర్‌కు అంతర్జాతీయస్థాయి వైద్యం ఏపీలోనే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎయిమ్స్‌కు రోజుకు ఆరులక్షల లీటర్ల నీటిని అందిస్తున్నామని వెల్లడించారు. త్వరలోనే పైపులైన్ పనులు పూర్తవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ త్రిపాఠి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ వంశీకృష్ణ, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి ఎమ్.టి కృష్ణబాబు, ప్రత్యేక కార్యదర్శి జిఎస్ నవీన్‌కుమార్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె నివాస్, ఆరోగ్యశ్రీ సిఇఒ హరేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

తహశీల్దార్ ఆత్మహత్య

- పాడేరు పిఒ మందలింపులే కారణం ?

ప్రజాశక్తి - పెదబయలు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు తహశీల్దారు ఒ.శ్రీనివాసరావు (48) గురువారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లాలో సివిల్ సప్లరు విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరావు జలీవలే పెదబయలు తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఆయన కుటుంబం సభ్యులు విశాఖపట్నంలో ఉంటున్నారు. సెలవుల్లో కూడా ఇంటికి వెళ్లకుండా కార్యాలయం పైన ఉన్న నివాస గృహంలోనే ఉంటూ విధులకు హాజరవుతున్నారు. ఈ నెల 5న జగనన్న భూ సర్వేపై కలెక్టర్ నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉన్నతాధికారులకు సరైన సమాధానం చెప్పలేకపోవడంతో పాడేరు ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలకృష్ణ కలెక్టర్ సమక్షంలోనే శ్రీనివాసరావును మందలించారు. దీంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. 'నేను ఈ అవమానం భరించలేను. ఆత్మహత్య చేసుకుంటాను' అని పలుమార్లు తహశీల్దారు కార్యాలయ సిబ్బంది వద్ద చెప్పేవారు. గురువారం ఉదయం కార్యాలయానికి వచ్చిన అటెండర్ రవికిరణ్ టిఫిన్ ఇచ్చేందుకు తహశీల్దార్ నివాసానికి వెళ్లగా ఆయన ఉరి వేసుకుని ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ మనోజ్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాసరావు, సబ్ కలెక్టర్ అభిషేక్, డిఆర్‌ఒ దయానిధి మృతదేహాన్ని సందర్శించారు. శ్రీనివాసరావు భార్య లక్ష్మి శివరాణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తహశీల్దార్ల మృతిపై సమగ్ర విచారణ జరపాలని గిరిజన సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పి.అప్పలనర్స డిమాండ్ చేశారు. పిఒ గోపాలకృష్ణ దుర్భాషలాడటం వల్లే తహశీల్దార్ మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు.

వికలాంగురాలి సజీవ దహనం

ప్రజాశక్తి - సీతమ్మధార (విశాఖపట్నం)

మంటల్లో చిక్కుకుని ఓ వికలాంగురాలు సజీవదహనమైన ఘటన విశాఖపట్నంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. జివిఎంసి 14వ వార్డు పరిధి బిలాల్ కాలనీలో పూరిగుడిసెలో వెంకటరావు దంపతులు నివసిస్తున్నారు. వారి కుమార్తె రమ (19)వికలాంగురాలు. పూజ గదిలో దీపం పెట్టి తల్లిదండ్రులు పనికి వెళ్లారు. దీపపు కాంతులు పూరిగుడిసెకు తాకడంతో మంటలు వ్యాపించాయి. బయటకు రాలేక మంటల్లో చిక్కుకుని రమ సజీవదహనమయ్యారు. మృతురాలి సోదరుడు, నానమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు పోలీసులు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బండరాళ్లు పడి దంపతులు మృతి

- బహిర్భూమికి వెళ్లిన సమయంలో క్వారీ బ్లాస్టింగ్

ప్రజాశక్తి - రౌతులపూడి(కాకినాడ జిల్లా)

అక్రమ క్వారీ తవ్వకాల్లో భాగంగా చేసిన బ్లాస్టింగ్‌కు భార్యాభర్తలు బలయ్యారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన కాకినాడ జిల్లా రౌతులపూడి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. రౌతులపూడి మండలం ఎస్.పైడిపాల గ్రామ శివారులోని క్వారీలో కొంత కాలంగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ఇదే గ్రామంలో పోలోజు వరహాలు (28), లక్ష్మీదుర్గాభవాని (25) దంపతులు నివసిస్తున్నారు. వారికి ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మరుగుదొడ్డి లేకపోవడంతో బహిర్భూమి కోసం ప్రతిరోజూ క్వారీ వద్దకు వెళ్తారు. బుధవారం పెద్దకూతురి పుట్టిన రోజు వేడుక నిర్వహించారు. అయితే సాయంకాలం దంపతులిద్దరూ బహిర్భూమికి వెళ్లారు. ఆ సమయంలో క్వారీలో బ్లాస్టింగ్ జరగడంతో

పోలోజు లక్ష్మీదుర్గాభవాని, పోలోజు వరహాలు

బండరాళ్లు వీరిపై పడి అక్కడికక్కడే మరణించారు. ఎంతసేపటికీ దంపతులిద్దరూ రాకపోవడంతో స్థానికులు గాలించారు. క్వారీ వద్ద బైకును గుర్తించారు. క్వారీలో చిక్కుకుపోయి ఉంటారని భావించి, బుధవారం రాత్రి నుంచి రాళ్లను తొలగించే ప్రయత్నం చేశారు. గురువారం ఉదయం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని యంత్రాలతో బండరాళ్లను తొలగించారు. వాటి కింద ఛిద్రమైన వరహాలు, లక్ష్మీదుర్గాభవాని మృతదేహాలను గుర్తించారు. క్వారీ తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవని స్థానిక తహశీల్దార్ ఎల్.శివకుమార్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

న్యాయం చేయాలని మృతదేహాలతో ధర్నా

అక్రమ క్వారీ తవ్వకాల కారణంగా మృతి చెందిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, అక్రమ క్వారీ తవ్వకాలను నిలిపివేయాలని మృతదేహాలతో స్థానికులు ఆందోళనకు దిగారు. అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్నవారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, చిన్నారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో అధికారులు స్థానికులతో చర్చించారు. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తుని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పోలవరం నిర్వాసిత కాలనీల్లో వసతుల కల్పన

- ఆర్అండ్ఆర్ కమిషనర్ శ్రీధర్

ప్రజాశక్తి - జీలుగుమిల్లి (ఏలూరు జిల్లా)

పోలవరం నిర్వాసితుల పునరావాస కాలనీ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆర్అండ్ఆర్ కమిషనర్ సిహెచ్.శ్రీధర్ అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని నిర్వాసిత గ్రామాలైన తెల్లవారం, సిరివాక పునరావాస కాలనీల్లో ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ ప్రవీణ్‌ఆదిత్యతో కలిసి గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వాసిత కాలనీల్లో పలుప్రాంతాలను పరిశీలించారు. పరిహారం, తదితర అంశాలపై చర్చించారు. గ్రామాలకు కావాల్సిన వసతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాసితులు పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తెచ్చారు. ప్రాజెక్ట్ కోసం సర్వం త్యాగం చేసిన తమను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని వాపోయారు. తమకు సరైన వసతులు లేవని, వీధిలైట్లు, తాగునీరు, శ్మశానవాటిక వంటి కనీస వసతుల్లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఆయన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట పిఆర్‌డిఇ సీతయ్య, తహశీల్దార్లు ఎలీష, సుమతి, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

SARFAESI యాక్ట్ 2002 క్రింద
ఇ-వేలం అమ్మకం నోటీసు స్థిరాస్తి యొక్క అమ్మకం
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) క్రింద.
డిసిబి బ్యాంక్

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు నక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ను ప్రతిపాదిస్తూ డిసిబి బ్యాంక్ చార్జ్‌చేసిన స్థిరాస్తుల విక్రయం కొరకు బహిరంగ ఇ-వేలం నోటీసు సాధారణ ప్రజానీకానికి మరియు రుణగ్రహీత, సహా-రుణగ్రహీతలు మరియు ప్రత్యేకంగా హామీదారులకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న ఆస్తి డిసిబి బ్యాంక్ లిమిటెడ్, తాకట్టుపెట్టబడినది, బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 యొక్క నిబంధన క్రింద లాంచనప్రాయంగా స్వాధీనపరుచుకున్నారు. దిగువపేర్కొన్న బకాయిలు మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు ఇతరత్రముల తిరిగిరాబట్టుకొనుటకు దిగువ పేర్కొన్న ఇ- వేలం ద్వారా ఆస్థి అమ్మబడును.
దిగువ వివరాల ప్రకారం:-
ఆస్థి "ఏది ఎక్కడ ఉందో" మరియు "ఆ పద్ధతి ప్రకారం" "ఏది ఎక్కడ ఉందో ఆ విధంగా"

రుణగ్రహీత యొక్క పేరు మరియు వివరాలు: 1. శ్రీమతి. వల్లూరి అనసూయ (రుణగ్రహీత) 2. శ్రీ. వల్లూరి శ్రీనివాస కిరణ్ (సహ రుణగ్రహీత)

స్థిరాస్తి యొక్క వివరాలు: భాగం-1: గుంటూరు జిల్లా, కొరిటెపాడు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1వ లేన్, విద్యానగర్, గుంటూరు సిటీలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ బేరింగ్ డో.నం.48, సర్వే ప్రకారం స్థలం సీలింగ్స్, గుంటూరు డో.నం.48/1బి, కొరిటేపాడు యొక్క ఎసి. 5-88 సెంట్లు. తో డో.నం.4-5-32/23/బి, పరిధిలో 4308 చ.గజాలు. సైట్ "ఫార్చ్యూన్ టవర్స్" దీని సరిహద్దుల పరిధిలో 4308 చ.గజాలు. లేదా 3601.91 చ.మీటర్లు. సైట్ మరియు అన్నీ సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలు మొదలైనవి. భాగం-2: అవిభక్త, పేర్కొనబడని మరియు విడదీయరాని వాటా కొలిచే పరిధిలో 40 చ.గజాలు. లేదా 33.44 చ.మీటర్లు. సైట్ మొత్తం పరిధిలో 4308 చ.గజాలు. లేదా 3601.91 చ.మీటర్లు. సైట్‌తో పాటు ఒక 'టూ బెడ్‌రూం' ఫ్లాట్ నం.104 యొక్క బి-బ్లాక్, 'ఫార్చ్యూన్ టవర్స్' గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న ప్లింత్ ఏరియా యొక్క 1152 చ.అడుగులు (కామన్ ఏరియాలతో సహా) మరియు ఉన్న కట్టుదిట్టమైన: ఈ సరిహద్దులు ఒక సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నం.104, గ్రౌండ్ ఫ్లోర్ వద్ద ఉన్న ఐ.ఇ. పైన స్టిల్ట్ ఫ్లోర్ యొక్క పేర్కొన్న 'షార్ట్యూన్ టవర్స్' మరియు అన్నీ సౌలభ్యాలతో పాటు మరియు కామన్ తో సహా మరియు ఉమ్మడి హక్కులు, సౌలభ్య హక్కులతో పాటు ఉపకరణాలు మొదలైనవి.

రిజర్వు ధర	ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	ధరావత్తు మొత్తం	తనిఖీ యొక్క తేది మరియు సమయం	స్వాధీనత రకం
Rs. Rs.33,30,000/-	From 11:30 am on 27.12.2022	Rs. 3,33,000/-	20.12.2022 (11 am to 4 pm)	భౌతికం

సెక్యూర్డ్ డెబ్టార్ యొక్క వివరాలు: రూ. 38,56,632/- (06.09.2019 నాటికి)

బయానా దాఖలుకు తేది మరియు సమయం 23 డిసెంబర్, 2022న సా 5 గంటలకు ముందుగా లెటర్ తోపాటుగా కెవైసి పాస్ కార్డు యొక్క, బయానా యొక్క ప్రూఫ్, సంప్రదించవలసిన నెం పి.మురళికృష్ణ- 8008123434 మరియు పద్మ రాజు - 9885548845
ఆశక్తి ఉన్న కొనుగోలుదారు/బిడ్డరు అవసరం మేరకు డిడి/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజియస్ ద్వారా వారి పేరు తోటి, డిసిబి బ్యాంక్ లిమిటెడ్ పేరుతో బయానాను డిపాజిట్ చేయగలరు. అకౌంట్ పేరు: RAOU NON PDC అకౌంట్ నెం: 0272955100223., ఐఎఫ్‌యస్‌సి కోడ్ DCBL0000027 అబిడ్స్ బ్రాంచి-హైదరాబాద్
ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు క్రింద వివరించబడినాయి

1 ఇ-వేలం అనేది 'ఆన్ లైన్' లో ఏది ఎక్కడ ఉన్నదో అది అక్కడ అలాగే జరుపబడును. వేలం అనేది బ్యాంక్ వారు ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ ద్వారా మెసెర్స్. 4క్లోసర్ ఇండియా (కాంటాక్టు నెం ..... వద్ద వెబ్ పోర్టల్ http://www.bankeauctions.in ద్వారా జరుపబడును. ఇ-వేలం టెండర్ డాక్యుమెంటులో ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లేరేషన్, సాదారణ నియమాలు మరియు నిబంధనలు కలిగి వేలం మరియు అమ్మకం వెబ్‌సైట్ http://www.bankeauctions.in ద్వారా అందుబాటులో ఉంటాయి.
2 అధీకృత అధికారి యొక్క వివరణ మేరకు, ఆస్తులకు సంబందించి ఎటువంటి గొడవలు లేవు. ఏదైతే ఆసక్తి ఉన్న బిడ్డరు వారు సొంత పరిధిని ఉపయోగించి ఆస్తికి సంబందించిన ఎలాంటి గొడవలు ఉన్నాయో బిడ్ దాఖలుకు ముందుగానే ఆస్తులకు సంబందించిన వేలం మరియు గొడవలు/హక్కులు/బకాయిలు/ ఆస్తి ని పాడుచేసే విభాగాలును మీరు తెలుసుకొనగలరు, ఇ-వేలం యొక్క ప్రకటన తెలియపరచలేదు మరియు ఎటువంటి కమిట్‌మెంట్‌కు ఆధారపడలేదు మరియు బ్యాంకు వారు తరుపు నుంచి కూడా. ఆస్తికి సంబందించి అన్ని ఉన్న మరియు లేని భవిష్యత్‌కు సంబందించిన గొడవలు బ్యాంకు వారికి తెలిసినవి మరియు తెలియనివి అమ్మబడును. అధీకృత అధికారికి మరియు / సెక్యూర్డ్ క్రెడిటార్‌కు మూడవ వ్యక్తి ద్వారా వచ్చిన గొడవలు/హక్కులు/బకాయిలకు ఎటువంటి సంబందం లేదు.
3 బిడ్ గనుక సత్ఫలితం ఇవ్వకపోతే ఎటువంటీ వడ్డీ లేకుండానే బయానా తిరిగి ఇవ్వబడుతుంది. దిగువ సంతకాదారుడుకు అన్ని ఆఫర్లను ఆమోదించే మరియు తిరస్కరనించే హక్కు కలిగి ఉంటుంది మరియు వేలం యొక్క అమ్మకం ఎటువంటి కారణం తెలుపకుండానే పోస్ట్ పోన్ చేయవలసి ఉంటుంది. ఆఫర్ కనుక ఆమోదించబడితే కొనుగోలుదారు 25 శాతం (బయానా కాకుండా)ను అమ్మకం ధరను వేలం రోజునే డిపాజిట్ చేయాలి మరియు లేదా కొనుగోలుదారు డిపాజిట్ చేయని యెడల బయానాను బహిష్కరించవలసి ఉంటుంది మరియు ఆస్తి అనేది మరలా తిరిగి వేలం వేయబడుతుంది. కొనుగోలు ధర యొక్క మిగతా ధర అమ్మకం అనేది పూర్తయిన 15 రోజుల తర్వాత కట్టవలసి ఉంటుంది మరియు ఉన్న సమయములో మీరు కట్టకపోతే బయానాను బహిష్కరించవలసి ఉంటుంది మరియు ఆస్తి అనేది మరలా తిరిగి వేలం వేయబడుతుంది. ఇతర స్టాట్యుటరీ బకాయిలులి/పన్నులు/స్టాంప్ డ్యూటీ/ రిజిస్ట్రేషన్ ఫీజు/ ఇతర బదిలీ పీసులు కొనుగోలుదారు కట్టవలసి ఉంటుంది.
4 అమ్మకం అనేది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, నిర్దేశించిన నియమాలు/షరతులకు లోబడి ఉంటుంది.

సం/-
తేది: 09.12.2022, అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు. డిసిబి బ్యాంక్ లిమిటెడ్

జతపత్రం IV
(చూడండి నిబంధన 8(1)
స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడం ఏమనగా,

దిగువ సంతకం చేసిన వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 కింద **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN:L65922DL2005PLC136029)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం **HLAPHYD00495864** లో తేదీ **29.08.2022** నాటికి నోటీసులో పేర్కొన్న **రూ. 14,12,082.71 (పద్నాలుగు లక్షల పన్నెండు వేల ఎనభై రెండు రూపాయలు మరియు డెబ్బై ఒక పైసలు మాత్రమే)** అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **సూపర్‌విజ్ ప్రొఫెషనల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మామిడి ఏ.వి.ఎస్.వి.ఏ. గుప్తా అలియాస్ మామిడి ఆది వెంకట నాగ వీరాంజనేయ గుప్తా మరియు మామిడి లక్ష్మీవెంకట నాగదమయంతి** లను కోరుతూ తేదీ **29.08.2022** నాడు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

ఋణం తీసుకున్న వారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, పేర్కొన్న చట్టం సెక్షన్ 13(4) లోని పేర్కొన్న నిబంధన 8 ప్రకారం తేదీ **06.12.2022** నాడు అతనికి గల హక్కును వినియోగించుకుంటూ దిగువ సంతకం చేసిన వారు దిగువ **ఆస్తిని స్వాధీనం** చేసుకున్నారని ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానికానికి నోటీసు జారీ చేస్తున్నారు.

ప్రత్యేకించి ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేదీ **29.08.2022** నాటికి **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కి **రూ. 14,12,082.71 (పద్నాలుగు లక్షల పన్నెండు వేల ఎనభై రెండు రూపాయలు మరియు డెబ్బై ఒక పైసలు మాత్రమే)** మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులని రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి చట్టంలోని సెక్షన్ 13 కోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టి పెట్టవలసిందిగా రుణ గ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

1 వ అంశం
ఐటం నం. 1 రిజిస్టర్డ్ ప్రకారం కవర్ చేయబడింది, సేల్ డీడ్ నెం: 9389/2014
200 చదరపు గజాలు లేదా 168 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఖాళీగా ఉన్న నివాస స్థలంలో అన్ని హక్కులతో కూడిన డెమార్కెషన్ నం. 393/1బి,393/2, ప్రాపర్టీ బేరింగ్ ప్లాట్ నెం: 11 డోర్ నెం. 6-175 ఆస్థి బేత పూడి గ్రామం, గ్రామ పంచాయత్ ఏరియా, హామ్లెట్ ఆఫ్ నవులురు, మంగలగిరి మండ్లం, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, గుంటూర్ జిల్లాలో గల ఆస్థి ఈ కింది సరిహద్దులని కలిగి ఉంది:
తూర్పు : 40 అడుగుల వెడల్పు రోడ్డు పశ్చిమం : ప్లాట్ నెం 18 బాలా దుర్గా దేవి సైట్
ఉత్తరం : ప్లాట్ నెం 12 దక్షిణం : ప్లాట్ నెం 10 మునగపాటి కృష్ణ చైతన్య సైట్
ఐటం నం. 2 రిజిస్టర్డ్ ప్రకారం కవర్ చేయబడింది, సేల్ డీడ్ నెం: 9403/2014
200 చదరపు గజాలు లేదా 168 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఖాళీగా ఉన్న నివాస స్థలంలో అన్ని హక్కులతో కూడిన డెమార్కెషన్ నం. 393/1బి,393/2, ప్రాపర్టీ బేరింగ్ ప్లాట్ నెం: 12 డోర్ నెం. 6-175 ఆస్థి బేత పూడి గ్రామం, గ్రామ పంచాయత్ ఏరియా, హామ్లెట్ ఆఫ్ నవులురు, మంగలగిరి మండ్లం, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, గుంటూర్ జిల్లాలో గల ఆస్థి ఈ కింది సరిహద్దులని కలిగి ఉంది:
తూర్పు : 40 అడుగుల వెడల్పు సర్కార్ డొంక పశ్చిమం : ప్లాట్ నెం.17 బాల దుర్గాదేవి సైట్
ఉత్తరం : ప్లాట్ నం.13 సైట్ దక్షిణం : ప్లాట్ నం.11 సైట్
ఐటం నం. 3 రిజిస్టర్డ్ ప్రకారం కవర్ చేయబడింది, సేల్ డీడ్ నెం: 9404/2014
200 చదరపు గజాలు లేదా 168 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఖాళీగా ఉన్న నివాస స్థలంలో అన్ని హక్కులతో కూడిన డెమార్కెషన్ నం. 393/1బి,393/2, ప్రాపర్టీ బేరింగ్ ప్లాట్ నెం: 13 డోర్ నెం. 6-175 ఆస్థి బేత పూడి గ్రామం, గ్రామ పంచాయత్ ఏరియా, హామ్లెట్ ఆఫ్ నవులురు, మంగలగిరి మండ్లం, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, గుంటూర్ జిల్లాలో గల ఆస్థి ఈ కింది సరిహద్దులని కలిగి ఉంది:
తూర్పు : 40 అడుగుల వెడల్పు సర్కార్ డొంక పశ్చిమం : ప్లాట్ నెం.16 పగడాల నారాయణ సైట్
ఉత్తరం : ప్లాట్ నెం.14 మరకాని గజేంద్ర కుమార్ సైట్ దక్షిణం : ప్లాట్ నం.12 సైట్
ఐటం నం. 4 రిజిస్టర్డ్ ప్రకారం కవర్ చేయబడింది, సేల్ డీడ్ నెం: 9388/2014
200 చదరపు గజాలు లేదా 168 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఖాళీగా ఉన్న నివాస స్థలంలో అన్ని హక్కులతో కూడిన డెమార్కెషన్ నం. 393/1బి,393/2, ప్రాపర్టీ బేరింగ్ ప్లాట్ నెం: 16 డోర్ నెం. 6-175 ఆస్థి బేత పూడి గ్రామం, గ్రామ పంచాయత్ ఏరియా, హామ్లెట్ ఆఫ్ నవులురు, మంగలగిరి మండ్లం, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, గుంటూర్ జిల్లాలో గల ఆస్థి ఈ కింది సరిహద్దులని కలిగి ఉంది:
తూర్పు : ప్లాట్ నం.13 సైట్ పశ్చిమం: 40 అడుగుల వెడల్పు అన్ని జాయింట్ రోడ్
ఉత్తరం : ప్లాట్ నం.15 సైట్ దక్షిణం : ప్లాట్ నం.17 సైట్
ఐటం నం. 5 రిజిస్టర్డ్ ప్రకారం కవర్ చేయబడింది, సేల్ డీడ్ నెం: 9387/2014
200 చదరపు గజాలు లేదా 168 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఖాళీగా ఉన్న నివాస స్థలంలో అన్ని హక్కులతో కూడిన డెమార్కెషన్ నం. 393/1బి,393/2, ప్రాపర్టీ బేరింగ్ ప్లాట్ నెం: 17 డోర్ నెం. 6-175 ఆస్థి బేత పూడి గ్రామం, గ్రామ పంచాయత్ ఏరియా, హామ్లెట్ ఆఫ్ నవులురు, మంగలగిరి మండ్లం, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, గుంటూర్ జిల్లాలో గల ఆస్థి ఈ కింది సరిహద్దులని కలిగి ఉంది:
తూర్పు : ప్లాట్ నం.12 సైట్ పశ్చిమం: 40 అడుగుల వెడల్పు రోడ్డు
ఉత్తరం : ప్లాట్ నెం 16 పగడాల నారాయణరావు సైట్ దక్షిణం : ప్లాట్ 18 బత్తుల నాగ సాయి సైట్
ఐటం నం. 6 రిజిస్టర్డ్ ప్రకారం కవర్ చేయబడింది, సేల్ డీడ్ నెం: 9386/2014
200 చదరపు గజాలు లేదా 168 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఖాళీగా ఉన్న నివాస స్థలంలో అన్ని హక్కులతో కూడిన డెమార్కెషన్ నం. 393/1బి,393/2, ప్రాపర్టీ బేరింగ్ ప్లాట్ నెం: 18 డోర్ నెం. 6-175 ఆస్థి బేత పూడి గ్రామం, గ్రామ పంచాయత్ ఏరియా, హామ్లెట్ ఆఫ్ నవులురు, మంగలగిరి మండ్లం, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, గుంటూర్ జిల్లాలో గల ఆస్థి ఈ కింది సరిహద్దులని కలిగి ఉంది:
తూర్పు : ప్లాట్ నం.11 సైట్ పశ్చిమం: 40 అడుగుల వెడల్పు సర్కార్ డొంక
ఉత్తరం : ప్లాట్ నం.17 సైట్ దక్షిణం : ప్లాట్ నం.19 సైట్

తేదీ : 06.12.2022 అధికృత అధికారి
స్థలం : గుంటూరు ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంపాదకీయం

ఎన్నికలకు సన్నాహం!

అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జయహో బి.సి పేరిట నిర్వహించిన సభలో వెనుకబడిన తరగతులవారికి ప్రయోజనం కలిగించే ఒక్కటైనా కొత్త పథకం గాని, వారి సంక్షేమానికి అదనంగా నిధులు కేటాయిస్తూ గాని ప్రకటించకపోవడం ఆ తరగతులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ప్రపంచీకరణ ధాటికి వృత్తులు దెబ్బతింటుండగా వాటిని నిలబెట్టడానికి ప్రభుత్వం వృత్తిదారులకు ఎలాంటి మద్దతు కల్పిస్తుందో చెప్పకపోవడం వారికి ఆవేదన మిగిల్చింది. రిలయన్స్ సంస్థ సెలూన్లలో అధునాతన హంగులు ఏర్పాటు చేసి యువతను ఆకర్షించడంతో అటువైపు మళ్లుతున్నారు. దాంతో సాధారణ క్షౌరవృత్తిదార్లు పని కోల్పోతున్నారు. ఇలా కార్పొరేట్ల తాకిడికి చేతివృత్తులు కకావికలమవుతున్నాయి. కాని, అదే రిలయన్స్ గ్రూపునకు చెందిన (ఆంధ్రప్రదేశ్‌తో ఎలాంటి సంబంధంలేని) పరిమళ్ నత్వానీకి అధికార పార్టీ రాజ్యసభ సభ్యత్వాన్ని కట్టబెట్టింది. వృత్తులను దెబ్బతీసే కార్పొరేట్లకు పదవులివ్వడమే బిసిల ఉద్ధరణా అని కొందరు బుద్ధిజీవులు ప్రశ్నిస్తున్న పరిస్థితి.

కులాల వారీగా కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడం, వాటిలో కొందరికి పదవులివ్వడమే ప్రధానాంశంగా ప్రభుత్వ పెద్దలు చెబుతున్నప్పటికీ వాటికి నిధులు కేటాయించనందున అవి ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయాయి. అంతేగాక వివిధ వృత్తుల వారికి నవరత్నాలలో భాగంగా ప్రకటించిన పథకాలకు సంబంధించి చిన్నచిన్న కారణాలతో చాలామందికి సర్కారు నుండి లబ్ధి చేకూరడంలేదు. అర్హులైన అనేకమందికి సంబంధించిన వివరాల నమోదులో స్పెల్లింగ్ తప్పుల వంటి వాటి కారణంగా లబ్ధికి దూరం చేయడం బాధాకరం. అటువంటి లోపాలను ఆన్‌లైన్‌లో సరిదిద్దేందుకు తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తేనే సామాన్యులకు మేలు కలుగుతుంది. ఈ నేపథ్యంలో బిసిల సంక్షేమం కోసం, వివిధ వృత్తుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయడంతోబాటు అర్హులైనవారందరికీ పథకాలు అందే విధంగా తప్పొప్పులను సరిదిద్దేందుకు ఆన్‌లైన్‌లో ప్రత్యేక అవకాశం కల్పించడం అవసరం.

'మరో 18 నెలల్లో రాష్ట్రంలో యుద్ధం జరగబోతోంది. ఇది మంచికి చెడుకు మధ్య జరుగుతున్న యుద్ధం. ఇది నా మాటగా ప్రతి ఇంట్లో చెప్పండి' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించడం ద్వారా ఈ సభ ఎన్నికలకు సన్నాహకమేనని చెప్పకనే చెప్పారు. వైసిపి ప్రభుత్వ హయాంలో బిసిలకు ఉత్తమాటలకు పరిమితం కాకుండా బిసిలకు రాజ్యాధికారం పంచామని, ఈ విషయాన్ని ప్రతి 50 ఇళ్లకు ఒక కార్యకర్త వెళ్లి చెప్పాలన్నారు. ఇదే విషయాన్ని గురువారంనాటి పార్టీ సమావేశంలో చర్చించి వారికి 'గ్రామ సారథులు'గా నామకరణం కూడా చేశారు. అధికార పార్టీ ఎన్నికల సన్నాహ సభకు జనాన్ని సమీకరించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి బస్సులను వినియోగించారు. బుధవారం విజయవాడలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మరోవైపున రాష్ట్రమంతటి నుండి బస్సులు మళ్లించడంతో ఆయా ప్రాంతాల్లో సాధారణ ప్రయాణికులు ఇక్కట్ల పాలయ్యారు. ప్రజల బాధలపై మీడియాలో పుంఖానుపుంఖాలుగా కథనాలు వచ్చాయి. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, వివిధ ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు చిన్నపాటి నిరసన కార్యక్రమానికి, సభలకు, ప్రదర్శనలకు పిలుపునిచ్చినా గృహ నిర్బంధాలు, అడ్డగింతలు, విపరీత ఆంక్షలు విధించే పోలీసు యంత్రాంగం బుధవారం నాడు ప్రేక్షక పాత్ర వహించడం ఆశ్చర్యకరం. ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు అన్ని పార్టీలు, సంఘాల పట్ల సమదృష్టితో చట్ట నిబంధనల ప్రకారం వ్యవహరించాలే తప్ప అధికార పార్టీకి ఒకలా మిగిలిన వారికింకోలా చూడరాదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అందరికీ సమానావకాశాలివ్వడం రాజ్యం బాధ్యత.

ఏది ఏమైనా వెనుకబడిన తరగతుల ప్రజానీకానికి మేలు చేకూర్చేలా ప్రభుత్వం కృషి చేయడం అవసరం. దెబ్బతినిపోతున్న వృత్తుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టే దిశగా యోచించాలి.

మహనీయుల మాట

మాట్లాడాల్సిన చోట
మౌనంగా వుండడం...
మౌనంగా వుండాల్సిన చోట
మాట్లాడడం...
రెండూ తప్పే.

- డా॥ బి.ఆర్. అంబేద్కర్,
భారత రాజ్యాంగ నిర్మాత.

B.R. Ambedkar

సమస్య

గుజరాత్ 'ప్రగతి'లో ఆదివాసీల దుస్థితి

సంగిరెడ్డి హనుమంత రెడ్డి

సాపుతారా సుందర ప్రదేశం. నవాగాం ఆదివాసులు లేని ఆ సుందరత అసంపూర్ణం. నవాగాంలో ఎక్కువగా గుడిసెలే. ఆ గ్రామానికి ఎదురుగా ఉన్నకొండ సగం గుజరాత్‌లో, సగం మహారాష్ట్రలో ఉంది. కొండ మీది దేవాలయం ప్రధాన పర్యాటక దర్శనాస్థలం. గుజరాత్ ప్రచారకర్త అమితాబ్ బచ్చన్ ప్రకటించినట్లు నవాగాం దీనులతో మాట్లాడేందుకు నిజంగానే ఎవరూ లేరు...మేఘాలు తప్ప.

గుజరాత్ దక్షిణ ప్రాంత డాంగ్ జిల్లాలో అడవులు, కొండలు, నదులు ఉన్నాయి. ఆ జిల్లా...సాపుతారా పర్వత కేంద్రంతోనే గుర్తింపు పొందింది. సూరత్, నాసిక్ లాంటి సంపన్న నగరాల పర్యాటకులు ఇక్కడికి వినోద విహార యాత్రలకు వస్తారు. గుజరాత్ సాపుతారా పర్వత కేంద్రంలో మేఘాలు తప్ప మాట్లాడే నాథుడుండడని గుజరాత్ టూరిజం ప్రకటనలో అమితాబ్ బచ్చన్ ఆహ్లాదంగా వ్యాఖ్యానిస్తారు. 2017 సెప్టెంబర్‌లో గుజరాత్ పర్యాటక శాఖ పాత్రికేయులకు సాపుతారా యాత్ర ఏర్పాటు చేసింది. ఆ పర్వత కేంద్ర "అభివద్ధి"ని పత్రికలు కథనీకరించాలని ప్రభుత్వ ఉద్దేశం. ఐతే ఇక్కడికి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న నవాగాం కు పత్రికలవారిని తీసుకెళ్ళలేదు. సాపుతారా "ప్రగతి" దుష్ప్రభావాల దుర్గంధం అక్కడి గాలి నిండా వ్యాపించి ఉంది మరి. అప్పటికి ఇప్పటికి వారి పరిస్థితిలో పిసరంత మార్పు లేదు.

నవాగాం, మహారాష్ట్ర సరిహద్దు గ్రామం. ఇక్కడ 270 ఇళ్ళున్నాయి. 1500 మంది జనాభా. వీరికి ఆధార్, రేషన్ కార్డ్ వంటి గుర్తింపు పత్రాలు లేవు. వాళ్ళుంటున్న ఇళ్ళు వాళ్ళవి కావు. వీళ్ళ పెద్దలు సాపుతారా ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటూ జీవించేవారు. ఆ పర్వత ప్రదేశాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి 1970లో వారిని అక్కడి నుండి తొలగించారు. వారి కొత్త స్థావరమే నవాగాం. అక్కడ అప్పుడిచ్చిన గుడిసెలపై యాజమాన్య హక్కు కోసం 52 ఏళ్ళ నుండి వారు పోరాడుతూనే ఉన్నారు. 1989లో సాపుతారా, నవాగాంలను నోటిఫైడ్ ఏరియాగా ప్రకటించారు. ఇది ఏ పంచాయతీ పరిధి లోకి రాదు. పంచాయతీలకు వర్తించే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు, బ్యాంకు అప్పులకు ఇక్కడి ప్రజలు అనర్హులు. నోటిఫైడ్ ప్రాంతాలు స్థానిక సంస్థల్లో భాగం కాదు. ఇవి ప్రభుత్వ ప్రాముఖ్య ప్రాంతాలుగా పరిగణించబడతాయి. గుజరాత్ పర్యాటక శాఖ ప్రకటనల్లో మాత్రం సాపుతారా ప్రకాశిస్తున్న నక్షత్రం లాంటిది. అక్కడ ఒకనాడు వ్యవసాయంతో ప్రజలకు అన్నం పెట్టిన ఆదివాసీల జీవితాలు, నేడు పర్యాటకుల దయాదాక్షిణ్యాల మీద, వారికి ఈ గిరిజనులు అందించే సేవల మీద ఆధారపడి ఉన్నాయి. సాపుతారాలో సరస్సులు, వెలుగులీనే నక్షత్రాల హోటళ్ళ దగ్గరే ఈ కష్టజీవుల చీకటి జైళ్లున్నాయి. ఈ బందిఖానాలలో నవాగాం వాసులు టీ, పావ్ భాజీ, వడలు, పకోడీలు, బంగాళాదుంపల బజ్జీలు అమ్ముకుంటూనో....కూలీలు, ఆవుల కాపరులుగానో బతుకుతున్నారు. ఈ పనులకూ బయటివారి పోటీ పెరిగింది. 'ఈ తినుబండారాలు చేయడం మాకు వచ్చేది కాదు. మా పూర్వీకులు కందమూలాలు, అడవుల్లో దొరికే పండ్లు, కూరగాయలు తినేవారు. బతకడానికి మేము ఈ వంటలు చేస్తున్నాం' అని అక్కడ నివసించే నాందేవ్ అంటున్నాడు. 80 శాతం నవాగాం వాసులు ఈ పనే చేస్తారని, మిగిలినవారు కూలి చేసుకొని బతుకుతారని నవాగాం వాసి రామచంద్ర హడస్ వివరించాడు. నవాగాం వాసులు కూలి కోసం సరిహద్దు మహారాష్ట్రకు పోతారు. ఈ కుటుంబం 60 కిలో మీటర్లలోని మాహారాష్ట్ర గ్రామం పింపల్‌గావ్ కు వెదురు కోయడానికి వెళ్ళిందని రాముభాయి ఖాండుభాయి పిఠే తాళం వేసిన ఇంటిని చూపించాడు. ఆగస్టులో మహారాష్ట్రలో ద్రాక్ష తోటల్లో పనులకు వెళతారు. రెండుమూడు నెలల పాటు పొలాల్లోనే గుడిసెలు వేసుకొని ఉంటారు. ఆ రెండుమూడు నెలలూ పిల్లల చదువు ఆగిపోతుంది. ఇది ప్రతి ఏటి భాగోతమే.

ముఖ్యమంత్రి విజయ్ రూపానీ 2017 జూన్ డాంగ్ జిల్లా పర్యటన చేసినప్పుడు 'ఇళ్ళను మా పేరున క్రమబద్ధీకరించండి. లేకుంటే శాసనసభ ఎన్నికలను బహిష్కరిస్తాం' అని నవాగాం ఆదివాసులు ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. అప్పుడే కాదు! పూర్వ ముఖ్యమంత్రి మోడీ నుండి నేటి ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జిల్లా కలెక్టర్ వరకు అనేక వినతి పత్రాలు సమర్పించారు. నవాగాంను మాలేగావ్ పంచాయతీలో కలపమని బిజెపి స్థానిక నాయకుడు విజయ్ పటేల్ కు మోడీ సూచించారు. అధికారిక ఆదేశం ఇవ్వకుండా తమ పార్టీ నాయకులతో ప్రస్తావించడం నేతల చిత్తశుద్ధి రాహిత్యానికి నిదర్శనం. అందుకే అది నేటికీ అమలు కాలేదు. దేశమంతా స్వచ్ఛ భారత్, శౌచాలయ నిర్మాణాలు సాగుతున్నా, ఈ గుజరాతీయులకు ఆరుబయలే గతి. సరీబెన్ కేశవ్ పవార్ అనే వృద్ధ మహిళ 'మాకు ఇల్లూ భూములు లేవు. టాయిలెట్లు బాత్‌రూంలు లేవు' అని కోపంతో దాదాపు అరిచినట్టుగానే చెప్పింది. 'మా పొలాలు లాక్కొని మమ్ములను బయటికి గెంటేశారు. మాకు వాగ్దానం చేసిన ఇల్లు, ఉద్యోగాలు, ఉపాధులు, మోడీ మోత మోగించే ఉజ్వల్ గ్యాస్ పొయ్యిలు లేవు. కట్టెలు, మట్టి పొయ్యిలే మాకు గతి. మా పొలాలపై సంపన్నులు ఆనందిస్తున్నారు. వినోదిస్తున్నారు. మేము రోదిస్తున్నాము. ఎన్నికల్లో ఓట్లు మాత్రం వేయించుకుంటారు' అని రామచంద్ర చిమన్ హడస్ వాపోయాడు. సాపుతారా, నవాగాంలను నోటిఫైడ్ ప్రాంతంగా ప్రకటించడమే ప్రగతి. ఈ ప్రకటన సాపుతారా పర్యాటక కేంద్ర అభివృద్ధికే. ప్రజల విజ్ఞాపన పత్రాలను గుజరాత్ ప్రభుత్వానికి పంపాం. అవన్నీ అక్కడే పెండింగ్‌లో ఉన్నాయి" అంటూ డాంగ్ జిల్లాధికారి బి.కె. కుమార్ వివరించారు. నవాగాంలో డిగ్రీ చదివినా ఉద్యోగాలు, ఉపాధులు దొరకవు. ఒకరిద్దరే సామాజిక మాధ్యమాలు వాడుతారు. జిల్లా కార్యాలయంలోనూ, వఘయి లాంటి ఒకటి రెండు తాలూకా కేంద్రాలలో తప్ప మిగతా చోట్ల అంతర్జాలం అందుబాటులో లేదు. జిల్లాలో ఏకైక డాంగ్ శాసనసభ స్థానం నోటిఫైడ్ జాతులకు (ఎస్.టి) కేటాయించబడింది. 2012, 2017 లలో ఎన్నికైన శాసనసభ్యుడు మంగల్ భాయి గావిత్ కాంగ్రెస్ పక్షీయుడు. తన మాట ప్రభుత్వం పట్టించుకోదని ఆయన బాధపడ్డారు. ప్రభుత్వ ప్రగతి అక్కడి ఆదివాసీ ప్రయోజనాలు నెరవేర్చేలా వుండదు. 'ఇక్కడి హోటళ్ళలో బయటివారికే ఉద్యోగాలిస్తారు. మాకు టాయిలెట్లు శుభ్రపరిచే, చెత్త ఎత్తివేసే పనులు మాత్రమే ఇస్తారు' అని పదవ తరగతి చదివిన ఆశిష్ కమల్ పవార్ బాధపడ్డారు. చదువు, లోకజ్ఞానం లేని మా పెద్దల అమాయకత్వాన్ని అలుసుగా తీసుకొని ఆదివాసుల భూమిని కాజేసిన ప్రభుత్వం మమ్ములను అద్దె మనుషులుగా మార్చేసింది. 'కనీసం ఇల్లు మా స్వాధీనంలో ఉంటే దాన్ని తాకట్టు పెట్టి పిల్లలను చదివించుకుంటాము' అని నవాగాం వాసుల పోరాట నాయకుడు యశ్వంత్ బాయి అన్నారు.

సాపుతారా సుందర ప్రదేశం. నవాగాం ఆదివాసులు లేని ఆ సుందరత అసంపూర్ణం. నవాగాంలో ఎక్కువగా గుడిసెలే. ఆ గ్రామానికి ఎదురుగా ఉన్న కొండ సగం గుజరాత్‌లో, సగం మహారాష్ట్రలో ఉంది. కొండ మీది దేవాలయం ప్రధాన పర్యాటక దర్శనాస్థలం. గుజరాత్ ప్రచారకర్త అమితాబ్ బచ్చన్ ప్రకటించినట్లు నవాగాం దీనులతో మాట్లాడేందుకు నిజంగానే ఎవరూ లేరు...మేఘాలు తప్ప.

(వ్యాసకర్త : ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం జాతీయ కార్యదర్శి,
సెల్ : 9490204545)

సెటైర్

పొద్దున్నే లేచి పేపర్ చూస్తే ఓ వార్త ఆకట్టుకుంది సూర్యారావుని. వీరేశలింగం పంతులు అవార్డు యోగీస్వరరావుకు ఇస్తున్నామని ఓ సంస్థ ప్రకటించింది. యోగీస్వరరావునే ఎందుకు సెలెక్టు చేశారు...ఆయన వితంతు వివాహాలు జరగరాదని...అది సమాజానికి హితం కాదని...టీవీల్లో చెబుతూ ఉంటాడు కదా అని కొందరు విమర్శించారు. ఐనా సరే మేము ఇచ్చి తీరతామని, వెనక్కిపోయే ప్రశ్నే లేదని ఆ సంస్థ వారు ప్రకటించారు. అదే పనిగానే ప్రజల ధ్యాస మళ్ళించడానికి ఈ అవార్డు ఇస్తున్నారని, వచ్చే సంవత్సరం ఈయనకే జాతీయ స్థాయిలో రాజా రామమోహన రాయ్ అవార్డు కూడా ఇస్తారనీ తెలియవచ్చింది.

సరే ఎవరెట్టా పోతే నాకేంటని ఆఫీసుకు పోయాడు సూర్యారావు. అక్కడా ఈమాటలే మాట్లాడుతున్నారు. తానూ ఆ అవార్డు ఇవ్వకూడదన్నాడు, దానికున్న విలువ పోతుంది కదా అనీ అన్నాడు. తన సీటుకు ఆ పక్కా, ఈ పక్కా కూచునే వాళ్ళే తనపైన ఎగిరెగిరి పడుతున్నారు. వామ్మో ఇదేదో మళ్ళీ తమని రెండు గ్రూపులుగా చేసే విషయంలా అనిపించి లైట్‌గా తీసుకోండి అనేసి ఆపేశాడు ఆ టాపిక్. అప్పటికి సమస్య తీరింది కాని ఈ మధ్య జరుగుతున్న సంఘటనల్ని చూస్తుంటే ఈ దేశం ఏమైపోతుంది అని సూర్యారావుకి గుబులు పట్టుకుంది.

ఇంటికొచ్చాడన్న మాటే కాని రోజులా హుషారుగా లేడు. సరేలే ఆఫీసులో గొడవేదైనా జరిగి ఉంటుందిలే అని అతని శ్రీమతి కూడా ఏమీ అనలేదు. తనకిష్టమైన ఆలూ కూర చేస్తే కూడా ఏమీ అనకుండా తినేశాడు.



అవార్డు - రివార్డు

మరుసటిరోజు ఉదయమే లేచి పేపర్ తీశాడు. ఈసారి నోబెల్ బహుమతులకు కేంద్రప్రభుత్వం కొన్ని అప్లికేషన్లు పెడుతోందని, వాటి వివరాలు ఎవ్వరికీ తెలియకుండా తాము తెచ్చి వేస్తున్నామనీ చాలా గోప్యంగా ఈ సమాచారం సేకరించామని 'నేడే నేడే' పత్రిక ప్రకటించింది. ఇదంతా పచ్చి అబద్ధమని ప్రభుత్వం చెప్పే అవకాశాలు ఉన్నాయనీ అందులోనే రాశారు. ఆ అవార్డులు ఎవరికి ఇవ్వాలి, ఎందుకు ఇవ్వాలి అన్న అంశాలను చదవడం మొదలుపెట్టాడు.

వైద్యంలో ఇచ్చే నోబెల్ బహుమతి ఆచార్య కుందన్ దవానీకి ఇవ్వాలని, శస్త్ర చికిత్సల గురించి మన పుస్తకాలెన్నో పరిశీలించి, పరిశోధించి రాసిన పుస్తకం మానవ జాతి చరిత్రలో, మానవ వైద్య చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపోయిందని అందుకే ఆయన పేరు ఎంపిక చేశామనీ రాశారందులో. ఎన్నో వందల వేల సంవత్సరాలకు ముందే మనవాళ్ళు ఆపరేషన్లు చేశారనీ రాశాడు.

ఇక భౌతిక శాస్త్రంలో నోబెల్ ప్రొఫెసర్ కూర్మారావుకు ఇవ్వాలని జ్యూరీ నిర్ణయించింది. ఎందుకంటే, కొన్ని కృత్రిమ ఉపగ్రహాలను కక్ష్యలోకి వదిలేముందు రోజు ఏదో సమస్య వచ్చిందనీ, ఆ సమస్య పోవడానికి ఆయన వరుసగా ఐదారు గుళ్ళలో పూజలు చేయించాడని, ఇతర మతాల వారిని కూడా ప్రార్థనలు చేయమని అడిగాడని, ఆ తరువాత ప్రయోగించిన ఉపగ్రహాలు జుయ్యిమని, రివ్వుమని ఆకాశంలోకి ఎగిరిపోయాయని అందుకే ఈ అవార్డుకు ఆయనే అర్హుడనీ ప్రకటించారు. వాటిని తయారు చేసిన శాస్త్రవేత్తలను మరిచారని ఎవరో అడిగితే, ఫైనల్‌గా ఈయన చేసిన పూజలవల్లే ప్రయోగం విజయవంతమైందని, అందుకే అవార్డుకు ఆయనను ఎంపిక చేయాలని నిర్ణయించారని తెలిసింది.

ఇక రసాయన శాస్త్రంలో అప్పుడెప్పుడో రామన్ పిళ్ళై ఆకుపసరుతో కనిపెట్టిన పెట్రోలే కాక ఇంకా వివిధ రాష్ట్రాల్లో అలాంటివాటి వివరాలు సేకరించి అవన్నీ కలిపి పెట్రోలు తయారు చేస్తే దానికి తిరుగుండదని రాసిన పుస్తకం ముందు వివిధ దేశాల ప్రయోగాలు నిలబడలేవనీ చెబుతున్నారు. అప్పుడు గల్ఫ్ దేశాలవాళ్ళే మన గడ్డం పట్టుకొని మరీ ఆ ప్రయోగం ఫార్ములా అడుగుతున్నారట. ఆవిధంగా ముందుకుపోయేలా రాసిన ఆ పుస్తక రచయిత ఆమ్లారావుకు ఈసారి రసాయన శాస్త్రంలో నోబెల్ గ్యారెంటీ అని నిర్ణయించారట.

ఇక ఖగోళ శాస్త్రంలో ఓ విప్లవాత్మక సందేశాన్నిచ్చిన శుక్రదేవాచార్య పేరు పరిశీలనలోకొచ్చిందని, రావు గుండె తెలుగు గంగ రిజర్వాయరయ్యింది. సూర్యుడి చుట్టూ భూమి, భూమి చుట్టూ చంద్రుడూ తిరుగుతున్నారని కనిపెట్టిన సిద్ధాంతం తప్పు అని నిర్ణయించాడాయన. అందుకాయన ప్రత్యేకమైన టెలిస్కోపును కూడా కనిపెట్టాడనీ ఇక ప్రపంచ ఖగోళ శాస్త్రం కొత్త పుంతలు తొక్కుతుందనీ అంటున్నారు.

ఇక సాహిత్యంలో నోబెల్. సూర్యారావు ఒక చేత్తో గుండెను, ఇంకో చేత్తో పేపరును పట్టుకొని చదవడం మొదలుపెట్టాడు. చేతబడులపైన, ఇంకా అలాంటి మంత్ర విద్యలపైన ఎంతో సమాచారాన్ని సేకరించి రాసిన నవల మంత్రోదయం పుస్తకానికి గాను వెన్నెలూరి రాజేంద్రనాథ్ కు ఇవ్వాలని, ఈ నవల ప్రపంచ నవలా చరిత్రలోనే ఒక మేలుమలుపుగా మిగులుతుందనీ రాసుకొచ్చారు. మన సూర్యారావు తన గుండెను రెండు చేతులతో పట్టుకొని పేపర్ బండమీద పెట్టి మరీ చదవడం మొదలెట్టాడు..

ప్రభుత్వ సంస్థలన్నింటినీ అమ్మివేసి ఇద్దరు ముగ్గురి ఆస్తులు పెంచిన ఆర్థికశాఖ మంత్రికి ఆర్థికశాస్త్రంలో, ఎన్నో ప్రభుత్వాలను అర్థాంతరగా పడగొట్టి తమ జెండా పాతిన బహుత్‌ఝూకు రాజనీతి శాస్త్రంలో, అలాగే ఎన్నో రైళ్ళను తగులబెట్టించిన ప్రియతమ నాయకుడికి...ప్రపంచమంతా యుద్ధాలు చేయించిన అమెరికా ప్రెసిడెంటు బాష్ బాష్‌కు కలిపి సమ్యుక్తంగా నోబెల్ శాంతి బహుమతికి నామినేషన్ పంపాలని నిర్ణయించారు.

సూర్యారావు కళ్ళు తిరుగుతున్నాయ్, కాళ్ళు వణుకుతున్నాయ్, నోరెండిపోతోంది, చేతులు కాళ్ళూ నీలుక్కుపోయి కంట్రోల్ తప్పుతున్నాయ్, గట్టిగా అరిచాడు...

"ఇదంతా మోసం, అశాస్త్రీయం, అప్రజాస్వామికం, ఇదంతా నియంతలు ఆడుతున్న ఆట, నేను వ్యతిరేకిస్తున్నాను, వ్యతిరేకిస్తున్నాను" అంటూ అరుస్తున్నాడు.

సూర్యారావు పిల్లలు, భార్య అతని మొహంపై నీళ్ళు చల్లుతున్నారు, ఏదో కలవరిస్తున్నాడని

"హమ్మయ్యా, ఇది కలా....."

"ఇలాగే నిద్రపోతే నిజమవుతుంది" అంది అతని శ్రీమతి.

- జంధ్యాల రఘుబాబు,
సెల్ : 9849753298

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

కామెంట్స్

గాంధీజీ స్థానంలో సావర్కరా? సిగ్గుచేటు!

డా॥ దేవరాజు మహారాజు

తొలి దశలో దేశభక్తుడిగా నటించినా, తర్వాత కొంత కాలానికే అతని అనైతికత ఈ దేశ ప్రజలకు అర్థమైంది. అంతే కాదు, ఆనాటి బ్రిటిషు ప్రభుత్వానికి ఇంకా బాగా అర్థమైంది. అందుకే జైలు పాలయ్యాడు. బయటికి వచ్చి గాడ్సేను తయారుచేసి, ప్రోత్సహించి, గాంధీ హత్యకు దోహదం చేశాడు. ఇలాంటివాణ్ణి గాంధీజీకి ప్రత్యామ్నాయంగా నిలబెట్టాలని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

వినాయక్ దామోదర్ సావర్కర్ చరిత్ర అంతా చీకటి చరిత్ర. విష చరిత్ర. కుట్రలు కుతంత్రాల చరిత్ర. అతను స్వాతంత్ర్య పోరాటాన్ని అడ్డుకుని, బ్రిటిష్ వారికి సహకరించినవాడు. పైగా సెల్యులార్ జైలులో ఉన్నప్పుడు బ్రిటిష్ ప్రభుత్వానికి ఎనిమిది సార్లు వినతిపత్రాలు సమర్పించి క్షమాపణలు కోరిన వ్యక్తి. అంతకు ముందు అతను బ్రిటన్‌లో ఉండగా ఒక రేప్ కేసులో దొరికిపోయి, తప్పు ఒప్పుకుని, శిక్ష అనుభవించినవాడు. ఇలాంటి వాణ్ణి గాంధీజీకి ప్రత్యామ్నాయంగా నిలబెడతారా? ఆ ఆలోచనే సిగ్గుపడాల్సిందిగా ఉంది. ఆనాటి హిందువుల్ని ముఖ్యంగా ఆర్య బ్రాహ్మణుల్ని ఏకం చేయడానికి ఇతర మతస్థుల మీద, ఇతర కులస్థుల మీద విషం చిమ్మిన వ్యక్తి... సావర్కర్! దేశంలో కేవలం ఆర్య బ్రాహ్మణులు మాత్రమే ఉండాలని తాపత్రయ పడినవాడు. శత్రువులు బ్రిటిష్‌వారు కాదు, అంతర్గత శత్రువులు దేశంలోనే ఉన్నారని ప్రకటించినవాడు. ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు, జైనుల వంటి ఇతర మతస్థుల్ని చంపేయాలని తన అనుచరులకు పిలుపునిచ్చినవాడు. వారి ఇళ్లలోని తల్లులు, భార్యలు, అక్కా చెల్లెళ్ళు...ఎవరైనా సరే గర్భిణులు ఉంటే, వారి పొట్టల్ని చీల్చి, పుట్టబోయే పిల్లల్ని కూడా చంపేయాలని పిలుపునిచ్చిన- 'మహనీయుడు' ఈ విషయాలన్నీ సావర్కర్ పర్సనల్ అసిస్టెంట్ (పి.ఎ.) లిబయ రాస్తే బయటికొచ్చినవే! అందువల్ల సావర్కర్‌ను విమర్శించడం నేరం కాదు, ప్రతి భారతీయుడి హక్కు.

ఏ ప్రభుత్వమూ, ఏ సంస్థా ఇవ్వకపోయినా తనకు తానే 'వీర్' అనే పదం తన పేరుకు ముందు తగిలించుకుని, 'వీర్ సావర్కర్'గా ప్రాచుర్యం పొందిన నీచ ప్రవృత్తి గలవాడు సావర్కర్. తొలి దశలో దేశభక్తుడిగా నటించినా, తర్వాత కొంత కాలానికే అతని అనైతికత ఈ దేశ ప్రజలకు అర్థమైంది. అంతే కాదు, ఆనాటి బ్రిటిషు ప్రభుత్వానికి ఇంకా బాగా అర్థమైంది. అందుకే జైలు పాలయ్యాడు. బయటికి వచ్చి గాడ్సేను తయారుచేసి, ప్రోత్సహించి, గాంధీ హత్యకు దోహదం చేశాడు. ఇలాంటివాణ్ణి గాంధీజీకి ప్రత్యామ్నాయంగా నిలబెట్టాలని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జాతిపిత స్థానాన్ని ఒక దేశద్రోహికి అంటగట్టాలని చూస్తోంది. అందువల్ల దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎక్కడికక్కడ కుతంత్రాల్ని బట్టబయలు చేయాలి. ఆధునిక భారతీయ చరిత్రలో నీచాతిచీచుడుగా మిగిలిపోయినవాడు ఎవరూ? అంటే.. దేశ ప్రజలంతా ఏకకంఠంతో 'సావర్కర్' అని నినదించాల్సిన అవసరం ఉంది. అందుకు అతనికి అన్ని అర్హతలూ ఉన్నాయి. ఈ విషయాలన్నీ చాలామంది చెప్పినవే. మరీ ముఖ్యంగా ముంబాయి హైకోర్టు మాజీ న్యాయమూర్తి సావర్కర్ నైతికతను దుయ్యబడుతూ, ఈ దేశ ప్రజలను ఉద్దేశించి ఒక వీడియోలో మాట్లాడారు. ఆనాటి విషయాలు నేటి తరానికి అందించాలన్న తపనకొద్దీ ఆయన మాట్లాడారు. విషయ పరిజ్ఞానం ఉన్న ఆ న్యాయమూర్తి జస్టిస్ కె.పాటిల్‌ను ఈ దేశ ప్రజలు నమ్ముతారు.

నాథూరామ్ గాడ్సే, ఆప్టే, బాడ్గే, శంకర్‌లు 1948 జనవరి 17న చివరిసారి సావర్కర్‌ను దర్శించుకోవడానికి వెళ్ళారు. నాథూరాం, ఆప్టేలు లోపలికి వెళ్ళారు. మిగిలిన ఇద్దరు బయట కాపలా కాశారు. సావర్కర్‌ను కలిసి, నాథూరాం, ఆప్టేలు బయటికి రాగానే – ఆప్టే, బాడ్గేతో ఓ మాట చెప్పాడు. "యశస్వీ హో ఉన్యా" – విజయుడవై తిరిగి రమ్మని సావర్కర్, నాథూరామ్‌ను దీవించారని – గాంధీకి నూరేళ్లు పూర్తయ్యాయనీ – అనుకున్న ప్రకారం పథకం పూర్తవుతుందని సావర్కర్ ఆశగా ఉన్నాడన్న విషయం – ఆప్టే బయట ఉన్న సహచరులకి చెప్పాడు. గాంధీజీ హత్య కేసులో సరైన ఆధారాలు దొరకక శిక్ష పడలేదు కానీ, ఒకరకంగా సావర్కర్ నిత్య నూతన క్రిమినల్. అతని పేరు ముందు 'వీర్' అని రాయడం, పలకడం పెద్ద తప్పిదం అవుతుంది. ఈ దేశ ప్రజలు సావర్కర్ నుండి ఏం నేర్చుకోవాలీ? ఏ విషయంలో అతను ఆదర్శప్రాయుడవుతాడూ? విశ్లేషించుకుంటున్న ఈ దేశ ప్రజలు, ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న నాయకుల నిర్ణయాల్ని అసహ్యించుకుంటున్నారు. సావర్కర్‌కు వీరు ఇస్తున్న ప్రాముఖ్యాన్ని తీవ్రంగా నిరసిస్తున్నారు.

చంద్రనాథ్ బసు అనే అతను 'హిందూత్వ' అనే పదాన్ని రూపొందిస్తే, దాన్ని విరివిగా వాడుకుని, ప్రాచుర్యంలోకి తెచ్చినవాడు సావర్కర్. ఒక దశలో సిక్కులు పంజాబ్‌ను సిక్కిస్తాన్‌గా చేసుకోవాలని, అందుకు తను సహకరిస్తాననీ అన్నాడు. పాకిస్తాన్, సిక్కిస్తాన్‌లు విడిపోతే, ఇక హిందూ రాష్ట్ర (హిందూస్థాన్) మిగులుతుందని కలలుగన్నాడు. ఒకనాడు ఒక క్రిమినల్ కన్న కలల్ని నేటి ఈ కేంద్ర ప్రభుత్వం నిజం చేయాలనుకుంటోంది. దేశంలో అదే 'హిందూత్వ' సెంటిమెంట్‌ను విస్తృత ప్రచారంలోకి తెచ్చి... ఎలాగైనా దొడ్డిదారిన మళ్ళీ గెలవాలన్నదే వీరి ప్రయత్నం! ఉపాధి, అభివృద్ధి, ధరల తగ్గింపు వంటి వాటి గురించి వీరు ఏమాత్రమూ మాట్లాడరు. ఆవు మూత్రం, ఆవు పేడల దగ్గర ఆగిపోయిన ఈ దేశనాయకుల మెదళ్ళు-బహుశా వాటితోనే నింపుకున్నారేమో! అందుకే ఇతర అంశాల గూర్చి మాట్లాడలేక పోతున్నారేమో! అని – నేటి యువతరం అనుకుంటూవుంది. ఏమైనా, ఈ దేశ ప్రజలు నాయకులను అనుసరించకుండా, స్వతంత్రంగా ఆలోచించడం అన్ని విధాలా మంచిది.

(వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, జీవశాస్త్రవేత్త)

రైలు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థిని మృతి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ జిల్లా దువ్వాడ రైల్వే స్టేషన్‌లో రాయఘడ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగే సమయంలో ప్రమాదవశాత్తు జారిపడి రైలుకు, ప్లాట్‌ఫామ్‌కు మధ్య ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడిన ఎం.శశికళ(19) చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. కాకినాడ జిల్లా అన్నవరం ప్రాంతానికి చెందిన ఆమె దువ్వాడ విజ్ఞాన్ కళాశాలలో ఎంసిఎ ప్రథమ సంవత్సరం చదువుతోంది. రోజూ ఇంటి నుంచి కళాశాలకు రైలుతో రాకపోకలు సాగిస్తుండేది. బుధవారం రైలు ఆగే సమయంలో ఆమె ప్రమాదానికి గురైంది. రైల్వే రెస్క్యూ టీమ్ గంటన్నరసేపు శ్రమించి ప్లాట్‌ఫాం వద్ద రెండు బ్లాకులను తొలగించి అతికష్టం మీద ఆమెను బయటకు తీశారు. చికిత్స కోసం కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నడుము భాగంలోని అవయవాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అంతర్గత రక్తస్రావం కూడా అవడంతో కోమాలోకి వెళ్లింది. వైద్యులు ఆమెను బతికించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

శశికళ (ఫైల్‌ఫొటో)

ప్రకటన

మహారాజ శ్రీ విజయవాడ 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జివారి కోర్టులో
O.S.No.16/2021

Between :
యస్.బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ, రిప్రజంటెడ్ బై డిప్యూటీ మేనేజరు, కిలారు హరి కృష్ణ ...వాది
And
తోట వెంకట్ @ తోట వెంకట రామ మోహన రావు మరియు ఇతరులు ... ప్రతివాదులు
నోటీసు టూ : K.P.V.S.సుందర్, తండ్రి : నారాయణ రావు, అడ్రస్సు : R/o ఫ్లాట్ నెం.4, పండిట్ నగర్, గుంటుపల్లి, విజయవాడ. భోలగిని భాను ప్రకాష్, తండ్రి : పెద్దిరాజు, అడ్రస్సు : 24-33, తోటపల్లి ఏరియా, తిరువూరు, కృష్ణా జిల్లా, అమనిగంటి పద్మజ రాణి, భర్త : వెంకటేశ్వర రావు, అడ్రస్సు : R/o డోర్ నెం.21-10/4-33, నాల్గవ లైన్, శ్రీనగర్, విజయవాడ.

పై నెంబరు దావాలో 3వ, 6వ మరియు 8వ ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు సమన్సు పంపిన తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు ప్రత్యామ్నాయ సర్వీసుగా పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున సదరు ప్రతివాదులు పై నెంబరు దావా నందు ది.05.01.2023 తేది ఉదయం గం॥ 10.30 ని॥లకు పై శ్రీ కోర్టువారి ముందు మీరు స్వయముగా గాని మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడునని తెలియజేయటమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది : 05.01.2023
ఇట్లు
కె.రాజశేఖర్, వాది తరపు అడ్వకేట్,
విజయవాడ.

ప్రజల ఆశీర్వాదంతోనే అద్భుతాలు : మోడీ



న్యూఢిల్లీ : ప్రజల ఆశీర్వాదంతోనే అద్భుతాలు జరుగుతాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం బిజెపి ప్రధానకార్యాయంలో మోడీ మాట్లాడారు. 'గుజరాత్ ప్రజలు బిజెపివైపేనని మరోసారి నిరూపించారు. స్థానికుల ఆశీర్వాదం వల్లే మరోసారి గెలిచాం. పార్టీ కార్యకర్తల కష్టానికి ఫలితం కనిపిస్తోంది. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ ఉప ఎన్నికల్లోనూ గెలుపు.. భవిష్యత్తు విజయాలకు సంకేతం. ప్రజల ఆశీర్వాదం ఉంటే అద్భుతాలు జరుగుతాయి. ఒక్క పోలింగ్ కేంద్రంలోనూ రీపోలింగ్ జరపాల్సిన అవసరం రాలేదు. ఎన్నికల్లో పాలుపంచుకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు అభినందనలు.హిమాచల్‌లో ఒక్క శాతం కంటే తక్కువ ఓట్లతో ఓడిపోయాం. ఇలా గతంలో ఎప్పుడూ జరగలేదు' అని మోడీ చెప్పారు.

ప్రజల తీర్పును స్వీకరిస్తున్నాం : రాహుల్‌గాంధీ

గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ స్పందించారు. గుజరాత్ ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నట్టు చెప్పారు. పార్టీలో పునర్వ్యవస్థీకరణ చేపడతామని.. మరింతగా కష్టపడి పని చేస్తామన్నారు. దేశ ఆదర్శాలు, రాష్ట్ర ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఇక హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుపుపై స్పందిస్తూ 'ఈ నిర్ణయాత్మక విజయంపై హిమాచల్ వాసులకు హృదయపూర్వక ధన్యవాదాలు. శ్రమ, అంకితభావంతో కృషి చేసిన కాంగ్రెస్ శ్రేణులకు శుభాకాంక్షలు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వీలైనంత త్వరలో పూర్తి చేస్తామని మరోసారి హామీ ఇస్తున్నా' అని తెలిపారు.

12న గుజరాత్ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం

ఈ నెల 12న గుజరాత్ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేస్తారని ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సిఆర్ పాటిల్ తెలిపారు. ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొంటారని చెప్పారు.

హిమాచల్ సిఎం జైరామ్ ఠాకూర్ రాజీనామా

హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో బిజెపి ఓటమి చెందడంతో ముఖ్యమంత్రి పదవికి జై రామ్ ఠాకూర్ రాజీనామా చేశారు. తన రాజీనామాను గురువారం గవర్నర్‌కు సమర్పించారు. మంత్రుల మండలి సలహా మేరకు హిమాచల్ ప్రదేశ్ శాసనసభను గవర్నర్ తక్షణమే రద్దు చేసినట్లు రాజ్‌భవన్ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది.

జిసిసి సోప్ యూనిట్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్ : జిసిసి సోప్ యూనిట్ కార్మికులు గురువారం ధర్నా చేశారు. విజయనగరం సోప్ యూనిట్‌లో సబ్బులు అమ్ముడు పోక ఉత్పత్తి నిలిచిపోయిందని, డిటర్జెంట్ యూనిట్ కూడా మరమ్మతులు చేయని కారణంగా నడవడం లేదని తెలిపారు.దీంతో కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. జిసిసి యాజమాన్యం ఫ్యాక్టరీ నడిచేంతవరకు లే ఆఫ్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

HDFC BANK
We understand your world
హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్
రీజనల్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ హౌస్,
50-96-5, ప్లాట్ నెం.75, సీతమ్మధార,
పాత ఎస్.బి.హెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

స్వాధీనత ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్,** ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 9వ నిబంధనతో చదివే 13(2)వ విభాగము క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది. సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణం **తేది.07.02.2022** నాటికి **రూ.41,00,054.37 పై (అక్షరాల నలభై ఒక్క లక్షల యాభై నాలుగు రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే)** + చెల్లించవలసిన భవిష్య వడ్డీ మరియు పీనల్ వడ్డీ మరియు ఖర్చుల, చార్జీలతో సహా చెల్లించమని కోరుతూ **ఋణగ్రహీత : మెస్సర్స్ ఎస్ ఎమ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు యెరువ జోసెఫ్ రెడ్డి,** డి.నెం.24-11ఎ, 1వ అంతస్తు, పట్నం బజార్, గుంటూరు, గుంటూరు జిల్లా-522003 **మరియు హామీదారులు : 1) శ్రీ యెరువ జోసెఫ్ రెడ్డి, తండ్రి. యెరువ జాకబ్ రెడ్డి,** డి.నెం.2-51, రామాలయం దగ్గర, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, గుంటూరు-522509. **2) శ్రీమతి యెరువ అజిత, భర్త. యెరువ జోసెఫ్ రెడ్డి,** డి.నెం.2-51, రామాలయం దగ్గర, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, గుంటూరు-522509. వారిని కోరుతూ **తేది.21.02.2022 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత/లు విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ "9"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **తేది.06.12.2022 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి **మెస్సర్స్ హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఛార్జీకి **రూ.41,00,054.37 పై** + దానిపై వర్తించు భవిష్య వడ్డీతో సహా లోబడి ఉంటాయని ఋణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ఆస్తిని తిరిగి పొందుటకు మరియు గడువు లభ్యతపై ఋణగ్రహీత(లు) సదరు చట్టంలోని సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (8)లో నిబంధనలను గమనించగలరు.

స్థిరాస్తి వివరాలు

షెడ్యూలు ఆస్తి-ఎ : గుంటూరు-522007, 6/7 ముత్యాల రెడ్డి నగర్, "కృష్ణ తులసీ", నాల్గవ అంతస్తు, ఫ్లాట్ నెం.504, డోర్ నెం.4-24-48, డి.నెం.159/3, అసెస్‌మెంట్ నెం.162956 లో ఉన్న నివాసయోగ్యమైన ఫ్లాట్ ఆస్తి **(దస్తావేజు హోల్డర్ శ్రీ యెరువ జోసెఫ్ రెడ్డి యొక్క దస్తావేజు నెం.3885/2016, తేది.06.07.2016 ఎస్.ఆర్.ఓ కొరిటెపాడు** ప్రకారం) **దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఉమ్మడి లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, **తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** కామన్ కారిడార్.

తేది : 06.12.2022 — సం/-అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

HDFC BANK
We understand your world
హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్
రీజనల్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ హౌస్,
50-96-5, ప్లాట్ నెం.75, సీతమ్మధార,
పాత ఎస్.బి.హెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

స్వాధీనత ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్,** ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 9వ నిబంధనతో చదివే 13(2)వ విభాగము క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది. సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణం **తేది.07.02.2022** నాటికి **రూ.2,39,08,716.43 పై (అక్షరాల రెండు కోట్ల ముప్పై ఎనిమిది లక్షల ఎనిమిది వేల ఏడు వందల పదహారు రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే)** + చెల్లించవలసిన భవిష్య వడ్డీ మరియు పీనల్ వడ్డీ మరియు ఖర్చుల, చార్జీలతో సహా చెల్లించమని కోరుతూ **ఋణగ్రహీత : మెస్సర్స్ న్యూ జెన్ మార్కెటింగ్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్‌నర్ పి. శ్రీనివాస రావు,** డి.నెం.23-7-4, గిరి వీధి, సత్యనారాయణపురం, విజయవాడ, కృష్ణా జిల్లా-520011 **మరియు హామీదారులు : 1) శ్రీమతి వినోద పోలూరు, భర్త. శ్రీనివాస రావు,** డి.నెం. 74-13/1-12, బ్రహ్మం వీధి, కొత్త ఆర్.టి.సి.కాలనీ, విజయవాడ, కృష్ణా జిల్లా- 520007. **2) శ్రీమతి రుక్మిణి మెట్లపల్లి, భర్త. గణేష్ రామకృష్ణ,** డి.నెం.29-6-8, రామచంద్రరావు రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ, కృష్ణా జిల్లా-520002. **3) శ్రీ పోలూరు శ్రీనివాస రావు, తండ్రి. గోవింద రాజులు పోలూరు,** డి.నెం.74-13/1-12, బ్రహ్మం వీధి, కొత్త ఆర్.టి.సి.కాలనీ, విజయవాడ, కృష్ణా జిల్లా-520007. **4) శ్రీ మెట్లపల్లి గణేష్ రామకృష్ణ, తండ్రి. సత్యనారాయణ,** డి.నెం.29-6-8, రామచంద్రరావు రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ, కృష్ణా జిల్లా-520002 **(ప్రొప్రయిటర్ / ఋణగ్రహీత / హామీదారులు)** వారిని కోరుతూ **తేది.21.02.2022 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత/లు విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ "9"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **తేది.06.12.2022 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి **మెస్సర్స్ హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఛార్జీకి **రూ.2,39,08,716.43 పై** + దానిపై వర్తించు భవిష్య వడ్డీతో సహా లోబడి ఉంటాయని ఋణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ఆస్తిని తిరిగి పొందుటకు మరియు గడువు లభ్యతపై ఋణగ్రహీత(లు) సదరు చట్టంలోని సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (8)లో నిబంధనలను గమనించగలరు.

స్థిరాస్తుల వివరాలు

షెడ్యూలు ఆస్తి-ఎ : కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, ఆళ్ళపురం గ్రామం & పంచాయితీ-521101, భార్గవి నగర్, ప్లాట్ నెం.91, విజిటిఎమ్ ఆమోదిత ఎల్.పి.నెం. 51/2006 సవరించబడిన ఎల్.పి.నెం.26/2007, ఆర్.ఎస్.నెం.75/4సి లోని 244.44 చ॥గ॥లు లేదా 5.05 సెంట్లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన ఖాళీ ఆస్తి. **(దస్తావేజు హోల్డర్ శ్రీమతి పోలూరు వినోద యొక్క దస్తావేజు నెం.4342/2008, తేది.19.08.2008** ప్రకారం) **దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** బొజ్జ ఉమాదేవియొక్క ప్లాట్ నెం.92 - 55' 00", **దక్షిణం :** గుంటి శోభా రాణి యొక్క ప్లాట్ నెం.90 - 55' 00", **తూర్పు :** సముదాయకపు స్థలం - 40' 00", **పడమర :** 40' వెడల్పు రోడ్డు - 40' 00".

షెడ్యూలు ఆస్తి-బి : కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, ఆళ్ళపురం గ్రామం & పంచాయితీ-521101, భార్గవి నగర్, ప్లాట్ నెం.174, విజిటిఎమ్ ఆమోదిత ఎల్.పి.నెం. 51/2006 సవరించబడిన ఎల్.పి.నెం.26/2007, ఆర్.ఎస్.నెం.97 లోని 244.44 చ॥గ॥లు లేదా 5.05 సెంట్లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన ఖాళీ ఆస్తి. **(దస్తావేజు హోల్డర్ శ్రీమతి పోలూరు వినోద యొక్క దస్తావేజు నెం.4340/2008, తేది.19.08.2008** ప్రకారం) **దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** ప్లాట్ నెం.173 - 55' 00", **దక్షిణం :** ప్లాట్ నెం. 175 - 55' 00", **తూర్పు :** ప్లాట్ నెం.187, బెజ్జం సిల్వెనస్ మిక్కీ - 40' 00", **పడమర :** 40' వెడల్పు రోడ్డు - 40' 00".

తేది : 06.12.2022 — సం/-అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

HDFC BANK
We understand your world
హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్
రీజనల్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ హౌస్,
50-96-5, ప్లాట్ నెం.75, సీతమ్మధార,
పాత ఎస్.బి.హెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

స్వాధీనత ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్,** ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 9వ నిబంధనతో చదివే 13(2)వ విభాగము క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది. సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణం **తేది.23.05.2022** నాటికి **రూ.84,92,805.47 పై (అక్షరాల ఎనభై నాలుగు లక్షల తొంభై రెండు వేల ఎనిమిది వందల ఐదు రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే)** + చెల్లించవలసిన భవిష్య వడ్డీ మరియు పీనల్ వడ్డీ మరియు ఖర్చుల, చార్జీలతో సహా చెల్లించమని కోరుతూ **ఋణగ్రహీత : మెస్సర్స్ మహావీర్ ఇంజనీరింగ్ కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : క్షత్రియ నాగమలేశ్వరాయి దేవిభాయ్,** డి.నెం.9-6-26, 9-6-23/సి, రాజారావు వీధి, రైలుపేట, గుంటూరు, గుంటూరు, జిల్లా-522001 **మరియు హామీదారులు : 1) శ్రీమతి క్షత్రియ నాగమలేశ్వరాయి దేవిభాయి (ప్రొప్రయిటర్), భర్త. తిరుమల బాలాజీ సుబ్బు సింగ్,** డి.నెం.10-3-25, రాజాగారితోట, గుంటూరు, గుంటూరు జిల్లా-522002. **2) శ్రీమతి మాధవి బొందిలి, తండ్రి. భగత్ సింగ్,** డి.నెం.10-3-28, రాజాగారితోట, గుంటూరు, గుంటూరు జిల్లా-522002. **3) శ్రీమతి సుధాభాయ్ రమేష్ సింగ్, భర్త. కిరణ్ కుమార్ సింగ్,** డి.నెం.9-2-77/26, ఎస్.వి.ఎన్ కాలనీ, గుంటూరు, గుంటూరు జిల్లా-522006. **4) శ్రీమతి పార్వతి బొందిలి, భర్త. భగత్ సింగ్,** డి.నెం.10-3-28, రాజాగారితోట, గుంటూరు, గుంటూరు జిల్లా-522002. **5) శ్రీ క్షత్రియ తిరుమల బాలాజీ సుబ్బు సింగ్, తండ్రి. మహావీర్ సింగ్,** ఫ్లాట్ నెం.501, ఎమ్ ఎమ్ హైట్స్ 3/3 లేన్, వికాస్ నగర్, గుంటూరు, గుంటూరు జిల్లా-522006 వారిని కోరుతూ **తేది.24.05.2022 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత/లు విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ "9"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **తేది.06.12.2022 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి **మెస్సర్స్ హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఛార్జీకి **రూ.84,92,805.47 పై** + దానిపై వర్తించు భవిష్య వడ్డీతో సహా లోబడి ఉంటాయని ఋణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ఆస్తిని తిరిగి పొందుటకు మరియు గడువు లభ్యతపై ఋణగ్రహీత(లు) సదరు చట్టంలోని సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (8)లో నిబంధనలను గమనించగలరు.

స్థిరాస్తుల వివరాలు

షెడ్యూలు ఆస్తి-ఎ : గుంటూరు జిల్లా, గుంటూరు,రైలుపేట వార్డు, సాంబశివపేట, 3వ లేన్ వద్ద గల కొత్త అసెస్‌మెంట్ నెం.55068, అసెస్‌మెంట్ నెం.14394/బి, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.14394/01,03,04, డి.నెం.10-3-23, 10-3-24 మరియు అసెస్‌మెంట్ నెం. 9154, పడమర వైపున సగం మున్సిపల్ డి.నెం.10-3-40 మరియు 10-3-41 మరియు రూప్ సంఇగ్ యొక్క కుడి వైపున ప్లాట్ నెం.9 లో ఉన్న ఎకరా 2.41312 చ॥అ॥లు, టి.ఎస్.నెం.315, బ్లాక్ నెం.6, మున్సిపల్ పాత వార్డు నెం.4, కొత్త వార్డు నెం.10 లోని 71 చ॥గ॥లు లేదా 59.36 చ॥మీ॥లు విస్తీర్ణం గల నివాసయోగ్యమైన ఆస్తి **(దస్తావేజు హోల్డర్ శ్రీమతి బొందిలి పార్వతీ భాయ్, శ్రీమతి కె. నాగమల్లేశ్వరి దేవి భాయ్, బొందిలి సుధ, బొందిలి మాధవి యొక్క దస్తావేజు నెం.10010/2005, తేది.02.07.2005** ప్రకారం) **దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** ఉమ్మడి దారి - 9.10, **దక్షిణం :** మున్సిపల్ రోడ్డు - 9.60, **తూర్పు :** ఉమ్మడి దారి - 66.40, **పడమర :** ఉమ్మడి గోడ - 9.10.

షెడ్యూలు ఆస్తి-బి : గుంటూరు-522002, పల్లవి థియేటర్ ఎదురుగా, స్టేషన్ రోడ్డు, రాజారావు వీధి, పాత డోర్ నెం.9-6-23/సి, కొత్త డోర్ నెం.9-6-26, బ్లాక్-5, వార్డు నెం.4, టి.ఎస్.నెం.434 లోని 39 చ॥గ॥లు లేదా 32.60 చ॥మీ॥లు విస్తీర్ణంలోని కమర్షియల్ భవనం **(దస్తావేజు హోల్డర్ శ్రీ క్షత్రియ తిరుమల బాలాజీ సుబ్బు సింగ్ యొక్క దస్తావేజు నెం.3303/2012, తేది.15.03.2012** ప్రకారం) **దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** కురం శకుంత ప్రహారీ గోడ యొక్క ఆస్తి - 22'-0", **దక్షిణం :** పమర్తి సాంబ శివ రావు యొక్క ఆస్తి - 23'-3", **తూర్పు :** గోవిందరాజు సత్యనారాయణ యొక్క ఆస్తి - 15'-0", **పడమర :** మున్సిపల్ రోడ్డు - 14'-3".

తేది : 06.12.2022 — సం/-అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

హమాలీ కూలీరేట్లు పెంచాలి

జెవిసి ధర్నా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బేవరేజెస్ హమాలీలకు ఎగుమతి కూలీరేట్లు పెంచాలని, పని భద్రత, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఎపిఎస్‌బిసిఎల్ అండ్ ఐఎంఎఫ్‌ఎల్ జెవిసి ఆధ్వర్యంలో గురువారం చలో ఎమ్‌డి కార్యక్రమం నిర్వహించారు. తొలుత ప్రసాదంపాడులోని శ్రీశ్రీ కల్యాణమండపం నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆర్‌వి నరసింహారావు, ఎఐటియుసి నాయకులు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి హమాలీలకు ఎగుమతి కూలీరేట్లు ఒక పెట్టెకు రూ.3 పెంచాలని కోరారు. గత వేతన ఒప్పందం కాలపరిమితి ముగిసి 14 నెలలు గడుస్తున్నా అధికారులు, కాంట్రాక్టర్ స్పందించకపోవడంపై ఆయన నిరసన వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి డిపోలనే నమ్ముకుని బతుకుతున్న హమాలీలకు పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వాలు దగా చేస్తున్నాయని పేర్కొన్నారు. నాయకులు ఎస్.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నా కూలీరేట్లు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మదన్‌మోహన్, ఎల్.లోకేష్, వైఎస్‌ఆర్‌టియు నాయకులు రమణ తదితరులు మాట్లాడారు. దీనికి స్పందించిన డిజిఎం కృష్ణ ధర్నా వద్దకు వచ్చి మాట్లాడారు. ఈనెల 15వ తేదీన కాంట్రాక్టు సంస్థయిన సిగ్మాతో ఎపిబిసిఎల్ యాజమాన్యంతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు.

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ సరికొత్త రికార్డు

15700 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్ హాట్ మెటల్ ఉత్పత్తిలో సరికొత్త రికార్డు నమోదు చేసింది. స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్ 1, 2లు బుధవారం 15,700 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేసి రికార్డు నెలకొల్పింది. ప్లాంట్ ప్రారంభమైన తర్వాత ఈ రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లు కలిపి ఇచ్చిన ఉత్తమమైన ఉత్పత్తి ఇది. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో కార్మికులు, ఉద్యోగులు ఓ వైపు ప్లాంట్‌ను కాపాడుకునేందుకు పోరాటం నిర్వహిస్తూనే, మరోవైపు సమిష్టి కృషితో పని చేయడం వల్ల విశాఖ ఉక్కు కర్మాగారం ఉత్పత్తిలో దూసుకుపోతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 20న 1, 2 బ్లాస్ట్ ఫర్నేస్‌లు 15,440 టన్నుల ఉత్పత్తి సాధించాయి. ఈ రికార్డు ప్రస్తుతం బద్దలైంది. బ్లాస్ట్ ఫర్నేస్ 1, 2 కలిసి వంద శాతం కంటే ఎక్కువ సామర్థ్యంతో పనిచేసి ఈ ఉత్పత్తిని సాధించినట్లు స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం తెలిపింది.కార్మికుల కృషితోనే ఇది సాధ్యమైందని సిఎండి అతుల్ భట్ పేర్కొంటూ అందరినీ అభినందించారు.

రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - ముద్దనూరు



అప్పులబాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కడప జిల్లా ముద్దనూరు మండలంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పలూరు గ్రామానికి చెందిన రైతు కాశా రామిరెడ్డి(65) తనకున్న నాలుగు ఎకరాల పొలంలో మిరప, చిక్కుడు, వంకాయ సాగు చేశారు. పంటల సాగు నిమిత్తం దాదాపు రూ.15 లక్షల వరకు అప్పులు చేశారు. ఆశించిన స్థాయిలో పంటలు దిగుబడి రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. అప్పులు ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి అధికం కావడంతో తనకున్న భూమి అమ్మి కొంత వరకు అప్పులు చెల్లించారు. ఐదు ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. అయినా అప్పులు తీరకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. కుటుంబ సభ్యులంతా పొలం పనులకు వెళ్లిన సమయంలో గ్రామ సమీపంలో ఉన్న కంకర మిషన్ వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. మృతుని భార్య లక్ష్మి సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అంగన్‌వాడీ కార్యకర్త మృతి

ఉన్నతాధికారుల వేధింపులే కారణం : సిఐటియు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అధికారుల ఒత్తిడికి గురై ఐసిడిఎస్ కోరుకొండ ప్రాజెక్టు పరిధిలోని గాదాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్త ఓరుగంటి సుబ్బలక్ష్మి(45) మరణించారు. ఆమె మృతికి ఉన్నతాధికారుల వేధింపులే కారణమని సిఐటియు నాయకులు తెలిపారు. సిఐటియు నాయకులు, తోటి సిబ్బంది తెలిపిన వివరాల మేరకు.. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ గాడాల గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ సుబ్బలక్ష్మి విధులు నిర్వహిస్తున్నారు. నాలుగు రోజులుగా తూర్పుగోదావరి జిల్లాలోని అంగన్‌వాడీ సెంటర్లను ఎపి స్టేట్ ఫుడ్ కంట్రోల్ కమిషన్ చైర్మన్ తనిఖీ చేస్తున్నారు. ఆ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేస్తున్నారు. రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం రూరల్‌లో అంగన్‌వాడీ సెంటర్ల తనిఖీకి గురువారం చైర్మన్ వస్తున్నారని అంగన్‌వాడీలకు ఉన్నతాధికారులు సమాచారమిచ్చారు. దీంతో తాను పనిచేస్తున్న గాడాల-3 అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తారని సుబ్బలక్ష్మి భావించింది. ఈ నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి లోనై విధుల్లో ఉండగానే గుండెపోటుకు గురై మరణించారు. ఆమెకు భర్త, కుమారుడు ఉన్నారు. సుబ్బలక్ష్మి మృతదేహాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు, సిఐటియు తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు బి.రాజులోవ పరిశీలించారు. అంగన్‌వాడీలపై ప్రభుత్వం, ఐసిడిఎస్ యంత్రాంగం నిరంతరం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు.

సుబ్బలక్ష్మి(ఫైల్)

వేధింపులు ఆపాలి : బేబీరాణి, సుబ్బరావమ్మ

ఫుడ్ కమిషన్ చైర్మన్ వస్తున్నారని పదేపదే ఫోన్లు చేయడం వల్ల ఒత్తిడికి గురై అంగన్‌వాడీ సెంటర్‌లోనే సుబ్బలక్ష్మి గుండెపోటుతో చనిపోయారని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బేబీరాణి, సుబ్బరావమ్మ పేర్కొన్నారు. రెండు నెలల నుంచి అంగన్వాడీలను అవమానించే విధంగా ఫుడ్ కమిషనర్ విజిట్లు చేస్తూ నానా దుర్భాషలు ఆడటాన్ని తీవ్రంగా ఖండించారు. సుబ్బలక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఓ ప్రకటనలో డిమాండు చేశారు.

రెండు పాస్‌పోర్టుల కేసులో రామచంద్రభారతి అరెస్టు..

బెయిల్ మంజూరు

ఎస్సీ, ఎస్టీ కేసులో నందకుమార్ అరెస్టు

హైదరాబాద్ : సంచలనం రేపిన ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ప్రధాన నిందితుడైన రామచంద్రభారతిని బంజారాహిల్స్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. రెండు పాస్‌పోర్టులు కలిగి ఉండటంతో పాటు రెండు పాన్ కార్డులను కలిగి ఉన్నారనే అభియోగంపై రామచంద్రభారతిని పోలీసులు అరెస్టు చేశారు. ఉదయం ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో చంచల్‌గూడ జైలు నుంచి రామచంద్రభారతి విడుదల కాగానే ఆయనను బంజారాహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రెండు పాస్‌పోర్టులు, పాన్ కార్డులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై ఆయనను అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపర్చారు. అయితే, రామచంద్ర భారతికి బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరఫు న్యాయవాదులు వాదించారు. ఆ మేరకు స్పందించిన న్యాయమూర్తి రామచంద్ర భారతికి బెయిల్ మంజూరు చేశారు. అయితే, బెయిల్ కాగితాలు నిర్ణీత సమయానికి అందకపోటంతో చంచల్‌గూడ జైలు నుంచి రామచంద్రభారతి నేడు (శుక్రవారం) విడుదలయ్యే అవకాశం ఉన్నది. ఇదిలా ఉంటే, ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో మరో నిందితుడు నందకుమార్ కూడా ఈ కేసులో బెయిల్‌పై విడుదలై జైలు నుంచి వెలుపలికి రాగానే రాజేంద్రనగర్ పోలీసులు అరెస్టు చేశారు. గతంలో నందకుమార్‌పై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద నమోదైన కేసులో ఇప్పుడు అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపర్చారు. ఆ తర్వాత న్యాయమూర్తి ఇచ్చిన ఆదేశాల మేరకు నందకుమార్‌ను జ్యుడిషియల్ కస్టడీకి పోలీసులు తరలించారు.

పరిశ్రమలకు 24/7 విద్యుత్

● ఎపిసిపిడిసిఎల్ సిఎండి పద్మజనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - గ్రోత్‌సెంటర్ (ప్రకాశం జిల్లా)

పరిశ్రమలకు 24/7 నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఎపిసిపిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పద్మజనార్ధన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా, పారిశ్రామిక రంగాల సంతృప్తి కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా గుళ్ళాపల్లి గ్రోత్ సెంటర్‌లోని జ్యోతి గ్రానైట్, జ్యోతి క్వార్ట్జ్ సర్ఫేసెస్ పరిశ్రమలను గురువారం ఆయన సందర్శించారు. విద్యుత్ పరికరాల నిర్వహణ, భద్రతా వ్యవస్థకు సంబంధించి జ్యోతి గ్రానైట్ చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. పరిశ్రమలకు, వ్యవసాయ రంగాలకు మెరుగైన, నాణ్యమైన సరఫరా కోసం విద్యుత్ లైన్ లాస్ లేకుండా సుమారు రూ.రెండు వేల కోట్లతో ఆర్‌డిఎస్‌ఎస్ పథకం అమలు కోసం టెండర్లు పిలిచామని తెలిపారు. ఈ పథకంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థలో లోపాలు సరిదిద్ది అవసరమైన ప్రాంతాల్లో నూతన పరికరాలు ఏర్పాటు చేసి చిన్న, మధ్య, భారీ పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయనున్నట్లు చెప్పారు. పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా ద్వారా ఎనర్జీ సేల్స్ పెరిగి విద్యుత్ సంస్థ లాభాలు గడించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ కె సత్యనారాయణ, ఇ.ఇ. మస్తాన్‌రావు, ఎడి మోహనరావు, ఇఇ కరీం, ఎఇ రవి ప్రకాష్ పాల్గొన్నారు.

స్టార్టప్స్‌కు సామ్‌సంగ్ అవకాశాలు

బెంగళూరు : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ భారత్‌లోని స్టార్టప్‌లకు పలు అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రకటించింది. తమ సంస్థ అందించే యుపిఐ, డిజిలాకర్, ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఒఎన్‌డిసి), ఓపెన్ క్రెడిట్ ఎనేబుల్ మెంట్ నెట్ వర్క్ (ఒసిఇఎన్), యూనిఫైడ్ హెల్త్ ఇంటర్ ఫేస్ తదితర టెక్నాలజీలపై సహకరించడానికి స్టార్టప్స్‌ను అహ్వానిస్తున్నట్లు పేర్కొంది. ఈ విభాగాల్లో తమ సంస్థకు స్టార్టప్‌లు అందించే పరిష్కారాలకు నిధుల సహాయాన్ని అందించనున్నట్లు తెలిపింది.

డిజిటల్ అప్లయన్సెస్‌పై 20 ఏళ్ల వారంటీ

సామ్‌సంగ్ ఇండియా తొలిసారి తన డిజిటల్ అప్లయన్సెస్‌పై మీద 20 ఏళ్ల వారంటీ అందిస్తున్నట్లు ఆ సంస్థ మరో ప్రకటనలో తెలిపింది. సంస్థ వాషింగ్ మెషీన్స్‌లో వాడే డిజిటల్ ఇన్వెర్టర్ మోటార్, రిఫ్రిజరేటర్స్‌లో వాడే డిజిటల్ ఇన్వెర్టర్ కంప్రేసర్ పైన ఈ సౌలభ్యం ఉంటుందని తెలిపింది. దీంతో తమ వినియోగదారులు మరింత నిబ్బరంగా ఉండొచ్చని పేర్కొంది.

इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD
BANKING THAT'S # TWICE AS GOOD
ఇండియన్ బ్యాంక్
అమరావతి రోడ్డు బ్రాంచి, గోరంట్ల, గుంటూరు-522034. ☎ 0863-2210050

అమ్మకం ఉద్దేశించి ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) & 8(6) క్రింద అమ్మకమునకు ఉద్దేశించి ప్రకటన

టు, 1) మెస్సర్స్ కరుణ సిమెంట్ వర్క్స్ యజమాని: శ్రీ దానబోయిన శ్రీ రామకృష్ణ (ఋణగ్రహీత), డోర్ [illegible]

[illegible]

తేది: 05-12-2022, ప్రదేశం: అమరావతి రోడ్డు, గుంటూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

జగన్ వెనుక నలుగురే

● టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తన వెనుక నలుగురు ఉన్నారని బిసిల సభ సాక్షిగా సిఎం వైఎస్ జగన్ చెప్పిన మాట నిజమని టిడిపి అధినేత చంద్రబాబు తెలిపారు. ఆ నలుగురు 'సాయిరెడ్డి, పెద్దిరెడ్డి, సజ్జల రెడ్డి, సుబ్బారెడ్డి' అని విమర్శించారు. బిసిల ద్రోహి జగన్ అని గురువారం ట్వీట్ చేశారు.

తపస్వి తల్లిదండ్రులకు పరామర్శ

గుంటూరులో హత్యకు గురైన వైద్య విద్యార్థిని తపస్వి తల్లిదండ్రులను చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. కుమార్తె మరణంతో తీవ్ర విషాదంలో ఉన్న తల్లిదండ్రులు సీతారత్నం, పి మహేష్‌బాబుతో ఫోన్‌లో మాట్లాడి ఓదార్చారు. నిందితుడికి కఠిన శిక్షపడేలా ప్రభుత్వం వ్యవహరించాలని డిమాండ్ చేశారు. తపస్విని ఘటనపై డిజిపికి చంద్రబాబు లేఖ రాశారు. పోలీసుల శాంతిభద్రత వైఫల్యం కారణంగానే రాష్ట్రంలో నేరాలు పెరిగిపోయాయని విమర్శించారు.

చిత్తూరు ఘటన కలచివేసింది

చిత్తూరు జిల్లా పుతలపట్టు మండలంలో శుభకార్యానికి వెళ్తూ ట్రాక్టర్ బోల్తా పడిన దుర్ఘటన తనను కలచివేసిందని చంద్రబాబు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసుపై రిట్ 12కి వాయిదా

ప్రజాశక్తి, అమరావతి

డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు దర్యాప్తు సక్రమంగా జరుగుతోందని, సిబిఐ దర్యాప్తు అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో వాదించింది. దర్యాప్తును ఎవరూ ప్రభావితం చేయడం లేదని ప్రభుత్వ ప్లీడర్ వి.మహేశ్వరరెడ్డి చెప్పారు. నిందితులైన హత్య చేశారనేందుకు ఆధారాలను పోలీసులు పట్టించుకోవడం అనుమానించారన్నారు. సీసీటీవీ ఫుటేజీ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామని, నిందిత వర్గాల నిందితుల జాబితాలో చేర్చుతామని చెప్పారు. తమ కొడుకు సుబ్రహ్మణ్యం హత్య కేసు దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయాలంటూ మతుడి తల్లిదండ్రులు నూకరత్నం, సత్యనారాయణ వేసిన రిట్‌ను గురువారం జస్టిస్ ఆర్. రఘునందన్‌రావు విచారణ జరిపారు. సీబీఐ బదిలీ చేయాలంటే నిందితుడైన ఎమ్మెల్సీ అనంతబాబు వాదనలు వినాల్సిన అవసరం లేదని పిటిసనర్ల తరపు నాయవాది జాడ శ్రవణ్‌కుమార్ చెప్పారు. ఎమ్మెల్సీ నేర చరిత ఉందన్నారు, మతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటే సీబీఐకి కేసును బదిలీ చేయాలన్నారు. ఈ కేసులో తనను ప్రతివాదిగా చేర్చాలంటూ ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ భార్య లక్ష్మీదుర్గ వినతిని హైకోర్టు తిరస్కరించింది. విచారణను ఈ నెల 12కి వాయిదా పడింది.

లక్ష్యాలను అధిగమించాలి

● స్పెషల్ సిఎస్ రజత్ భార్గవ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నిర్దేశించుకున్న లక్ష్యాలను వందశాతం పూర్తి చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ స్పెషల్ సిఎస్ రజత్‌భార్గవ్ ఆదేశించారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులతో స్పెషల్ సిఎస్ రజత్‌భార్గవ మాట్లాడారు. గత ఏడాది కంటే కనీసం 20 శాతం అధికంగా ఆదాయాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలో రాబట్టాలని అన్నారు. 85 శాతం టార్గెట్ లోపు వున్న జిల్లాలు వందశాతం లక్ష్యంతో పనిచేయాలని అన్నారు. ప్రజలకు వార్డు, గ్రామస్థాయిలోని సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్‌లపై అవగాహన కల్పించాలని కోరారు. రాష్ట్రంలో మన్యం, రాయచోటి, నెల్లూరు, నరసరావుపేట, విశాఖపట్నం, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల్లో మంచి ప్రగతి పొందని మిగిలిన జిల్లాల్లోనూ ఇలాంటి ప్రగతిని సాధించాలని కోరారు. రాష్ట్రంలో చిట్‌ఫండ్ యాక్టివిటిపై కూడా దృష్టిసారించాలని అన్నారు. చిట్‌ఫండ్ కేసులలో పెండింగ్ వున్న అంశాలను పరిష్కరించి ముందుకు వెళ్లాలని అన్నారు. రిజిస్ట్రేషన్ సేవలను ప్రజలకు చేరువ చేసేలా అధికారులు మసలుకోవాలని కోరారు. ఇందుకు శాఖలో అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేయాలని తెలిపారు. సమావేశంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అడిషనల్ ఐజి ఎం ఉదయ భాస్కర్‌రావు, జాయింట్ ఐజిలు వి రవికుమార్, టి సరోజ, జయలక్ష్మి పాల్గొన్నారు.

సిపిఐ పాదయాత్రకు అనుమతి ఇవ్వండి

● పోలీసులకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి, అమరావతి

కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు సిపిఐ చేసే పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు సీపీఐ చేసే పాదయాత్ర, అనంతరం బహిరంగసభలకు అనుమతి ఇవ్వాలంది. పలు ఆంక్షలు విధించింది. ట్రాఫిక్ సమస్య లేకుండా చేయాలని, శాంతియుతంగా నిర్వహించాలని జస్టిస్ ఆర్. రఘునందన్‌రావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసులు అనుమతిపై స్పందన లేకపోవడాన్ని సవాల్ చేస్తూ తిపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్రం లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఏపీ హైగ్రేడ్ స్టీల్ ప్లాంట్ శిలాఫలకం నుంచి కడప కలెక్టరేట్ వరకు నిరసన జరుపుతారని సీనియర్ లాయర్ కేఎస్ మూర్తి చెప్పారు. వందమందే పాల్గొంటారని తెలిపారు. అనంతరం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

బాబ్రీ మసీదు కేసులో సుప్రీంకు వెళ్తాం

ఎఐఎంపిఎల్‌బి ప్రకటన

న్యూఢిల్లీ : బాబ్రీ మసీదు కూల్చివేత నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ సిబిఐ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టుకు వెళ్తామని అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఎఐఎంపిఎల్‌బి) తెలిపింది. 1992లో బాబ్రీ మసీదును కూల్చివేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎల్‌కె అద్వానీసహా 32 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ సిబిఐ ప్రత్యేక కోర్టు 2020 సెప్టెంబర్ 21న తీర్పు ఇచ్చింది. దీనిపై అయోధ్యకు చెందిన హాజీ మెహబూబ్, సయ్యద్ అఖ్లాక్ 2021 జనవరి 8న అలహాబాద్ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. అప్పీలు వేసిన ఇద్దరూ ఈ కేసులో బాధితులు కానందున తీర్పును సవాల్ చేసే హక్కు లేదని పేర్కొంటూ, ఆ పిటిషన్‌ను గత నెల 9న హైకోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో సిబిఐ ప్రత్యేక కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయించినట్లు ఎఐఎంపిఎల్‌బి ఎగ్జిక్యూటివ్ మెంబర్, అధికార ప్రతినిధి సయ్యద్ ఖరేషి రసూల్ తెలిపారు.

నాపై, నా కుటుంబంపై కుట్ర

● కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆరోపణలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇటీవల ఐదు సర్వే సంస్థలు సర్వే నిర్వహించాయని, అన్ని తమకు అను కూలంగా వచ్చాయని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సర్వే ఫలితం తమకు అను కూలంగా రావడాన్ని ఓర్వలేని కొందరు ప్రత్యర్థులు తనపై కుట్ర చేస్తున్నారని విమర్శిం చారు. రాజకీయాల్లో ఎవరిని దుర్భాషలాడలేదని, మౌనంగా ప్రజలకు సేవ చేస్తున్నానన్నారు. కొందరు వ్యక్తులు తనపై, తన కుటుంబంపై విష ప్రచారం చేస్తున్నారని, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీచాతి నీచంగా దుర్భాషలాడతున్నారని, రెచ్చగొడు తున్నారన్నారు. నన్ను, నా తమ్ముడు గిరిధర్ గురించి మాట్లాడినా రాజకీయాల్లో ఉన్నాం గనుక సహిస్తామని, తన భార్యా, బిడ్డలపైనా పోస్టింగ్‌లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తే, తన అభిమానులు, సన్నిహితులను రెచ్చగొట్టాలని చూస్తున్నారన్నారు. ఓ పథకం ప్రకారం ఇలాంటి ప్రచారం చేస్తున్నారని, దీని వెనుక ఎవరు ఉన్నారో చెప్పాల్సిన రోజు చెబుతానన్నారు. రూరల్ నియోజవర్గంలో తనతో కలిసి పనిచేసే కార్యకర్తలు, నాయకులు, అభిమానాలు ఎట్టి పరిస్థితుల్లో ప్రత్యర్థులు రెచ్చగొట్టే మాటలకు రెచ్చిపోవద్దన్నారు. ప్రత్యర్థుల కుట్రలే, ఉచ్చులో పడవద్దని కోరారు. రాబోయే రోజుల్లో దూషణలు, ఆరోపణలు మరింత ఎక్కువ చేస్తారని ఎవరు స్పందించొద్దని, ఎవరు మట్లాడ వద్దన్నారు. నేను ఎవరినీ తిరిగి మాట్లాడనన్నారు. విమర్శలు పట్టించుకోకుండా అందరి పనులు చేయాల న్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించే కార్యక్రమాలు చేపట్టాల న్నారు. ప్రజలపై తనకు విశ్వాసం ఉందని, నెల్లూరు రూరల్‌లో ప్రజలు తన వెంటే ఉన్నారని, రాజకీయంగా తనను ఎవరూ ఏమీ చేయలే రన్నారు. ప్రజా క్షేత్రంలో నాకు రాజకీయ ప్రత్యర్థి, పోటీదారులుగానో ఉన్న వారికి ప్రజలే బుద్ధి చెబు తారన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా గుణపాఠం చెబు తారనాన్నరు. 2024లో మూడో సారి మనం ప్రజల అండతో సాధించే విజయమే విమర్శలకు గుణపాఠం అవుతుందన్నారు. రాజకీయాలు చాల మందికి కొత్త అయినప్పటికీ చిన్నప్పటి నుంచి విద్యార్థి, ప్రజా ఉద్య మాలు నిర్వహించానని, ఎవరికి బయప డలేదన్నారు. ఎవరు రెచ్చగొట్టినా అభిమానులు, పార్టీనేతలు, శ్రయోభిలాషులు ఎవరూ రెచ్చిపోవద్దని విజ్ఞప్తి చేశారు.

ఏపి గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సంఘం

● రాష్ట్ర అడ్ హక్ కమిటీ నియామకం

ప్రజాశక్తి- అమరావతిబ్యూరో

ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్ హక్ కమిటీ నూతన కమిటీ నియామకం గురువారం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ రజాక్(గుంటూరు), సహాధ్యక్షులుగా వరప్రసాద్ (అనంతపురం)ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు మహాలక్ష్మి (చిత్తూరు), ఇదురుమల్లి మణి (నెల్లూర్), మస్తాన్ (కడప), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూనా వెంకట సత్యనారాయణ (శ్రీకాకుళం), రాష్ట్ర కోశాధికారిగా శీస్టు నాగేశ్వరరావు (విశాఖపట్నం), రాష్ట్ర సహాయ కార్యదర్శులు మధులత (గుంటూరు), కావటి ఆదిమూర్తి (విశాఖపట్నం), పొలిపిరెడ్డి శ్రీను (విజయనగరం), విజయ్ మోహన్ (ఎన్‌టిఆర్ జిల్లా)తో పాటు గౌరవ అధ్యక్షులుగా కేఆర్ సూర్యానారాయణ నూతనంగా ఎన్నుకున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రయివేటు వ్యక్తి చేతికి ఎల్ఐసి పగ్గాలు

● సిఇఒగా అవకాశం..!

● త్వరలో ఛైర్మన్ హోదా రద్దు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) నిర్వహణ బాధ్యతలను ప్రయివేటు వ్యక్తి చేతికి అప్పగించడానికి బిజెపి సర్కార్ కసరత్తును ప్రారంభించింది. 66 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఈ దిగ్గజ బీమా సంస్థకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ)గా ప్రయివేటు వ్యక్తిని నియమించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని ఇద్దరు ప్రభుత్వ అధికారులు పేర్కొన్నట్లు రాయిటర్స్ గురువారం ఓ రిపోర్టులో తెలిపింది. "ఎల్ఐసి నిర్వహణ బాధ్యతలను ప్రయివేటు వ్యక్తి చేతికి అప్పగించే పనిలో ప్రభుత్వం ఉంది. అందుకోసం అర్హులైన వాళ్ల నుంచి దరఖాస్తులు అహ్వానిస్తోంది." అని ఓ ప్రభుత్వ అధికారి తెలిపారు. ఈ విషయాన్ని నిర్ధారణ చేసుకోవడానికి రాయిటర్స్ ఆర్థిక శాఖ వర్గాలను సంప్రదించగా సమాధానం రాలేదు. ప్రస్తుతం ఎల్ఐసి ఛైర్మన్‌గా ఎంఆర్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన పదవీకాలం వచ్చే ఏడాది మార్చిలో ముగియనుంది. "కుమార్ పదవీకాలం పూర్తికాగానే ఈ పోస్టును పూర్తిగా రద్దు చేసి.. ఆ స్థానంలో సిఇఒ పోస్టును సృష్టించాలని.. దానికి ప్రయివేటు వ్యక్తిని ఎంపిక చేయాలని కేంద్రం యోచిస్తోంది." అని ఓ అధికారి తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే గతేడాది వాటాల విక్రయ సమయంలోనే ఎల్ఐసి చట్టంలో మార్పులు చేసినట్లు తెలిపారు. ఏ రంగం నుంచి సిఇఒను ఎంపిక చేస్తారనే విషయం తెలియాల్సి ఉంది.

కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఎల్ఐసిని స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ చేసి ఆ సంస్థ విలువను దారుణంగా పడిపోయేలా చేసింది. స్టాక్ మార్కెట్‌లో వాటాల విక్రయ ప్రక్రియను నిలిపివేయాలని ఆ సమయంలో ప్రతిపక్షాలు, ఎల్ఐసి ఉద్యోగ సంఘాలు, ట్రేడ్ యూనియన్లు తీవ్ర ఆందోళన చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా ముందుకు వెళ్లింది. రూ.949 లిస్టింగ్ ధరకు వెళ్లగా ప్రస్తుతం ఈ విలువ రూ.661కి పడిపోయింది. దీంతో రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా నష్టపోవడంతో పాటుగా ఎల్ఐసి మార్కెట్ కాపిటలైజేషన్ విలువ కూడా తగ్గిపోయింది. ప్రస్తుతం ఎల్ఐసికి రూ.40 లక్షల కోట్ల మేర ఆస్తులు ఉన్నాయి. ఈ సంస్థకు 28 కోట్ల మంది పైగా పాలసీదారులు ఉన్నారు.

స్విగ్గీ, వేదాంతులో ఉద్యోగులపై వేటు

న్యూఢిల్లీ : ఆర్థిక మాద్యం భయాలతో దిగ్గజ సంస్థలు పొదుపు చర్యలను వేగవంతం చేస్తున్నాయి. ఇందులో భాగంగా తొలుత ఉద్యోగుల తొలగింపునపైనే దృష్టి పెడుతున్నాయి. తాజాగా ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ, ఎడ్యూటెక్ సంస్థ వేదాంతులు వందలాది మంది సిబ్బందిని ఇంటికి పంపించే పనిలో పడ్డాయి. స్విగ్గీ ఈ నెలలో ఇప్పటికే 250 మందికి ఉద్వాసన పలికిందని సమాచారం. రానున్న రోజుల్లో మరింత మందిని తొలగించనుందని తెలుస్తోంది. వేదాంతు 385 మంది ఉద్యోగులను తొలగించిందని సమాచారం. ఈ సంఖ్య ఆ సంస్థ మొత్తం ఉద్యోగుల్లో 11.6 శాతంగా ఉంది. నిధుల కొరత కారణంగా ఈ ఏడాది వేదాంతు దాదాపు 1100 మంది ఉద్యోగులను ఇంటికి పంపగా.. ప్రస్తుతం ఈ ఎడ్యుటెక్ కంపెనీలో 3,300 మంది మాత్రమే పని చేస్తున్నారు

సోనాలిక లక్ష ట్రాక్టర్ల అమ్మకాలు

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఎనిమిది మాసాల్లో ఒక్క లక్ష ట్రాక్టర్లను విక్రయించినట్లు సోనాలిక ట్రాక్టర్స్ వెల్లడించింది. ఇంతక్రితం ఇదే కాలం అమ్మకాలతో పోల్చితే ఏకంగా 11.2 శాతం వృద్ధిని సాధించినట్లు తెలిపింది. ఇదే కాలంలో పరిశ్రమ కేవలం 8.8 శాతం పెరుగుదలను నమోదు చేసినట్లు ఆ సంస్థ పేర్కొంది. 2017-18 నుంచి ప్రతీ ఏడాది ఒక లక్ష పైగా ట్రాక్టర్లను విక్రయిస్తున్నట్లు తెలిపింది.

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయము: మహీంద్రా టవర్స్, పి.కే.కుర్నే చౌక్, వర్లి, ముంబాయి-400 018

రీజనల్ ఆఫీస్ : ఇంటి నెం.54-1/2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, ఎన్‌హెచ్-5 రోడ్డు, విజయవాడ-520008

స్వాధీనతా ప్రకటన
(స్థిర ఆస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు - 2002 యొక్క రూలు 8(1) చూడండి

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 (54/2002) పరిధిలో మెసర్స్ మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి "MRHFL"గా సూచితమైనది). సాధన హౌస్, 4వ అంతస్తు, మహీంద్రా టవర్స్, పి.కె. కర్నేచౌక్, వర్లీ, ముంబాయి-400018, మహారాష్ట్ర - ఇండియా వద్ద తమ రిజిష్టర్డు కార్యాలయం మరియు బ్రాంచి కార్యాలయం డోర్ నెం.133-171, 1వ అంతస్తు, మెడ్‌ప్లస్ పైన, 3వ లైను, సాయినాథ్ కాలనీ, ఎంజీ ఇన్నర్ రింగ్ రోడ్డు, గుంటూరు -522034 వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్సు-2002 రూలు 3తో కూడిన 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలు / సహ-రుణ గ్రహీతలు / హామీదారులు అయిన (రుణగ్రహీత) **నాంచారమ్మ కేశని,** (సహ-రుణ గ్రహీత) **తిరుపతమ్మ కేశని, శివనాగేశ్వరరావు కేశని,** (హామీదారు)లను నోటీసులో తెలిపిన **రూ.5,15,571.00 (ఐదు లక్షల పదిహేను వేల ఐదు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే)** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా డిమాండ్ నోటీసు తేది **01 జులై 2022** జారీ చేసినారు. లోను అగ్రిమెంట్ నెం. **XSEMGUN00629485.**

పైన తెలిపిన రుణగ్రహీత సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు, కనుక పైన తెలిపిన రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు యొక్క 8వ రూలుతో కూడిన సదరుచట్టం 13వ విభాగం (4)వ ఉపవిభాగం పరిధిలో సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **06 డిసెంబర్ 2022**న స్వాధీన పరచుకొనినారు.

ప్రత్యేకంగా పైన తెలిపిన రుణగ్రహీతలను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు **రూ.5,15,571.00 (ఐదు లక్షల పదిహేను వేల ఐదు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే)** మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను.

చట్టంలోని 13వ విభాగం (8)వ ఉపవిభాగం పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు రుణగ్రహీతకు తగిన సమయం లభించునని సూచించటమైనది.

స్థిర ఆస్తి వివరణ

గుంటూరు జిల్లా, తెనాలి రెవెన్యూ డివిజన్, పొన్నూరు సబ్-డివిజన్‌లోని, ములుకుదురు గ్రామ పంచాయతి ఏరియా, ములుకుదురు గ్రామం నందలి డి.నెం. 144/3బి రు విస్తీర్ణం ఎ.0.29 సెంట్లు, డి.నెం. 144/1 రు విస్తీర్ణం ఎ.1.50 సెంట్లు, డి.నెం. 144/2 రు తదుపరి సబ్-డివిజన్ కాబడి డి.నెం. 144/2ఎ రులో విస్తీర్ణం ఎ.1.30 సెంట్లు మొత్తము 3 డి. నెంబర్లు ఖాళీ స్థలం సింగిల్ ప్లాట్. విక్రయదారు కొనుగోలుదారుకు విక్రయించిన ఖాళీ భూమికి సరిహద్దులు : **ఉత్తరం:** బుక్కరాజు వెంకట రామరాజు స్థలం : 52.5 L, **దక్షిణం:** పంచాయతి బజార్ : 53 L, **తూర్పు :** తాడికొండ శ్రీనివాసరావు స్థలం : 39.5 L, **పడమర:** బుక్కరాజు వెంకట రామరాజు స్థలం : 40L. ఈ నాలుగు సరిహద్దుల మధ్య నున్న విక్రయదారు కొనుగోలుదారుకు విక్రయించిన ఆస్తి Sq.Li :2096 లేదా చ.గజములు: 101 లేదా చ.మీటర్లు: 84.443 అందు ఎలాటి నిర్మాణములు లేకుండా ఖాళీ స్థలం అందలి ప్రస్తుత ఆర్‌సిసి బిల్డింగ్ నిర్మాణం ఇంటి నెం.3-34

ప్రదేశం: విజయవాడ
తేది: 06-12-2022

అధీకృత అధికారి
మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

ప్రబోధ బుక్ సెంటర్ బ్రాంచి : 27-14-56, సిఎస్ఐ షాపింగ్ కాంప్లెక్స్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ, ఎపి-520002

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రబోధ బుక్ సెంటర్ బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు/హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తమును** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** ప్రబోధ బుక్ సెంటర్ బ్రాంచి వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 21-12-2022**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు రిజర్వు ధర మరియు ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

1) ఋణగ్రహీత / హామీదారుల వివరములు : శ్రీమతి సిద్దమ్మ గుఱ్ఱం, భర్త : జయరాజు మోట్రు, డి.నెం. సి-4 904 11-2, ఫ్లాట్ నెం. 302, రాఘవ రెసిడెన్సీ, జాఫర్ అలిబాగ్, పంజాగుట్ట, సోమాజిగూడ, హైదరాబాద్. **2) శ్రీ జయరాజు మోట్రు,** డి.నెం. సి-4 904 11-2, ఫ్లాట్ నెం. 302, రాఘవ రెసిడెన్సీ, జాఫర్ అలిబాగ్, పంజాగుట్ట, సోమాజిగూడ, హైదరాబాద్.
బకాయి మొత్తం : ది. 15-04-2021 నాటికి రూ. 14,62,476.80/- (అక్షరాలా పధ్నాలుగు లక్షల అరవై రెండు వేల నాలుగు వందల డెబ్బై ఆరు రూపాయల ఎనభై పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : (సేల్ డీడ్ నెం. 7620/2013, తేది : 27-11-2013) గుఱ్ఱం సిద్దమ్మ & మోట్రు జయరాజు గారి పేరిట కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, యనమలకుదురు, ఆర్.ఎస్.నెం. 86/1, డి.నెం. 12-44/2 వద్ద వెంకట సాయి నిలయం నందు మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 2కి **హద్దులు : తూర్పు** : ఫ్లాట్ , **దక్షిణం** : 33 అ॥ వెడల్పు గల రోడ్డు, **పడమర** : రావి విజయలక్ష్మి గారి ఆస్తి, **ఉత్తరం** : నల్లబోయిన రాజీవ్ కుమార్ గారి ఆస్తి.. **మొత్తం 284.44 చ॥గ॥లలోని 40.63 చ॥గ॥లు లేదా 33.97 చ॥మీ॥ విస్తీర్ణంలోని స్థలము.**

రిజర్వు ధర : రూ. 29,50,000/- ధరావత్తు : రూ. 2,95,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

2) ఋణగ్రహీత / హామీదారుల వివరములు : శ్రీమతి లోకన రాజ్యలక్ష్మి, భర్త : ఎల్. చంద్రమోహన్, 77-58-17, ఎవిఎస్ రెడ్డి రోడ్డు, పాయకాపురం, విజయవాడ - 520015. **2) శ్రీ సుబ్బారావు ఓడరేవు,** తండ్రి : ఓడరేవు పుల్లంరాజు, డి.నెం. 20-1-3/1, సి.కె.రెడ్డి రోడ్డు, అయోధ్యనగర్, విజయవాడ - 520003.
బకాయి మొత్తం : ది. 15-04-2021 నాటికి రూ. 25,35,558.55/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల ముప్ఫై ఐదు వేల ఐదు వందల యాభై ఎనిమిది రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : (సేల్ డీడ్ నెం. 5928/2015, తేది : 12-06-2015) షెడ్యూలు -ఎ : కృష్ణా జిల్లా, విజయవాడ, ఆర్.ఎస్.నెం. 18/1, పట్టా నెం. 257, దగ్గరి డోర్ నెం. 43-106/1-44, ఫ్లాట్ నెం. 5 & 6కి చెందిన ఆస్తి. **హద్దులు : తూర్పు** : పాటిబండ్ల సుందరరావు గారి ఆస్తి - 86.6 అ॥, **దక్షిణం** : ముసునూరి వెంకటేశ్వరరావు గారి విక్రయించిన ఇతరుల ఆస్తి - 60.0 అ॥, **పడమర** : 30 అ॥ వెడల్పు గల రోడ్డు - 86.0 అ॥, **ఉత్తరం** : వై. రవికుమార్ గారికి చెందిన ఆస్తి - 60.0 అ॥. నల్లబోయిన రాజీవ్ కుమార్ గారి ఆస్తి,. పై **సరిహద్దుల మధ్య 575 చ॥గ॥ల ఆస్తి అందలి అవిభక్త వాటా 28.75 చ॥గ॥ల ఆస్తి. మరియు**
షెడ్యూలు - బి : పైన తెలిపిన ఎ షెడ్యూలు కి చెందిన ఆస్తి నందు నిర్మించిన అపార్ట్‌మెంట్ కి చెందిన స్టిల్ట్, గ్రౌండ్, ఫస్ట్, సెకండ్, థర్డ్ & ఫోర్త్ ఫ్లోర్ తో నిర్మించిన శ్రీ లలిత రెసిడెన్సీ నందు 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 3. **హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్, **దక్షిణం** : ఫ్లాట్ నెం. 4, **ఉత్తరం** : శూన్యాకాశము, **ఉత్తరం** : శూన్యాకాశము. పై సరిహద్దుల మధ్య **ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 830.00 చ॥అ॥ (కామన్ ఏరియాతో కలిపి) 70.0 చ॥అ॥ల కార్ లేదా స్కూటర్ పార్కింగ్ మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా.**

రిజర్వు ధర : రూ. 22,50,000/- ధరావత్తు : రూ. 2,25,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

3) ఋణగ్రహీత / హామీదారుల వివరములు : మెస్సర్స్ విక్టరీ ఎంటర్‌ప్రైజెస్, శ్రీ మునగాల శ్రీ రామచంద్రమూర్తి, ఫ్లాట్ నెం. ఎ-405, వజ్ర రెసిడెన్సీ, తాడేపల్లి - 522502, గుంటూరు జిల్లా, ఎపి. **2) శ్రీమతి మునగాల ఉమా శ్రీలక్ష్మి,** భర్త : మునగాల శ్రీరామచంద్రమూర్తి, వజ్ర రెసిడెన్సీ, తాడేపల్లి - 522502, గుంటూరు జిల్లా, ఎపి. **3) శ్రీ గోలి రాజేష్‌కుమార్,** తండ్రి : గోలి పూర్ణ చంద్రరావు, డోర్ నెం. 41-20/8-1, హైస్కూల్ రోడ్డు, కృష్ణలంక, విజయవాడ- 520013, ఎపి.
బకాయి మొత్తం : ది. 15-04-2021 నాటికి రూ. 14,96,182.22/- (అక్షరాలా పధ్నాలుగు లక్షల తొంభై ఆరు వేల నూట ఎనభై రెండు రూపాయల ఇరవై రెండు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : (సేల్ డీడ్ నెం. 3102/2006, తేది : 25-08-2006) శ్రీ మునగాల శ్రీరామచంద్రమూర్తి గారి పేరిట కృష్ణా జిల్లా, విజయవాడ, రామవరప్పాడు గ్రామం & పంచాయితీ, రాజుల బజారు, పాత అసిస్‌మెంట్ నెం. 324, ఆర్.ఎస్.నెం. 121/4, డి.నెం. 4-104/23 వద్ద డి.నెం. 3-82/2కి చెందిన ఆస్తి నందు సాయి టవర్స్‌లో 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. టిఎఫ్-3. **అపార్ట్‌మెంట్‌కి హద్దులు : తూర్పు** : పంచాయితీ రోడ్డు, **దక్షిణం** : పంచాయితీ రోడ్డు, **పడమర** : శ్రీ లక్ష్మణరాజు, శ్రీమతి తులసమ్మ గార్ల ఆస్తి, **ఉత్తరం** : శ్రీ అడ్డగిరి రాజు గారి ఆస్తి, **ఫ్లాట్‌కి హద్దులు** : మొత్తం 654 చ॥గ॥ల స్థలములోని అవిభక్త వాటా 20.5 చ॥గ॥ల స్థలము మరియు 582.00 చ॥అ॥ల విస్తీర్ణంలోని నిర్మాణము ఉన్నది. **హద్దులు : తూర్పు** : ఫ్లాట్ నెం. టిఎఫ్-4కి మరియు ఈ ఆస్తికి మధ్య జాయింట్ గోడ, **దక్షిణం** : కారిడార్, **పడమర** : కారిడార్, **ఉత్తరం** : శూన్యాకాశము.

రిజర్వు ధర : రూ. 18,00,000/- ధరావత్తు : రూ. 1,80,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

4) ఋణగ్రహీత / హామీదారుల వివరములు : 1) శ్రీ కొల్లూరు వెంకటేశ్వరరావు, తండ్రి : నాగేశ్వరరావు, 61-12/1-3సి, గాయత్రి రోడ్డు, రామలింగేశ్వర నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి - 520013. **2) శ్రీమతి కొల్లూరు గంగాకుమారి,** భర్త : కొల్లూరు వెంకటేశ్వరరావు, 61-12/1-3సి, గాయత్రి రోడ్డు, రామలింగేశ్వర నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి - 520013. **3) శ్రీ గంగాధర్ శాస్త్రి,** 4-17/1-16, పిచ్చయ్య వీధి, లబ్బీపేట, విజయవాడ - 520010, ఎపి.
బకాయి మొత్తం : ది. 15-04-2021 నాటికి రూ. 22,67,937.30/- (అక్షరాలా ఇరవై రెండు లక్షల అరవై ఏడు వేల తొమ్మిది వందల ముప్ఫై ఏడు రూపాయల ముప్ఫై పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : (సేల్ డీడ్ నెం. 4848/2015, తేది : 27-07-2015) శ్రీమతి కొల్లూరు గంగాకుమారి గారి పేరిట కృష్ణా జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ టౌన్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, రామలింగేశ్వర నగర్, ఆర్.ఎస్.నెం. 42/1, పటమట, పాత అసిస్‌మెంట్ నెం. 34362బి/1, కొత్త అసిస్‌మెంట్ నెం. 665333, డి.నెం. 61-12/1-3 వద్ద ఫ్లాట్ నెం. 5కి చెందిన 68.00 చ॥గ॥లు లేదా సమానమైన 56.85 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు** : రోడ్డు, **దక్షిణం** : రోడ్డు, **పడమర** : జె. స్వరాజ్య లక్ష్మి గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం** : గొల్లి వరలక్ష్మి గారికి చెందిన ఆస్తి,

రిజర్వు ధర : రూ. 45,00,000/- ధరావత్తు : రూ. 4,50,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. **అధీకృత అధికారి శ్రీ పి. వెంకటేశ్వరరావు** గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేది నందు **మొబైల్ నెం. 94820 62954,** బ్రాంచి **Mail ID : ubin0812960@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30/15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 16-11-2022
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

VISTAAR FINANCE

విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.59&60-23, 22వ క్రాస్, 29వ మెయిన్, బిటిఎం లేఔట్ స్టేజి2, బెంగళూరు-560076.
బ్రాంచి ఆఫీసు: నం. డోర్ నం.4-16-90, పోస్టల్ కాలనీ, హనుమాన్ టెంపుల్ ప్రక్కన, సెయింట్ అన్నీస్ కాన్వెంట్ దగ్గర, అమరావతి రోడ్, గుంటూరు-52002, ఆం.ప్ర.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8&9తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తాకట్టుదారులకు/హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి, ఏవైతే షార్ఫసీ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింది నోటీసు అనుసరించి ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్ యొక్క రూల్ 8&9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని మరియు షార్ఫసీ యాక్ట్ 2002 క్రింద **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే **స్వాధీనంచేసుకోబడినవి.** సెక్యూర్డ్ అసెట్స్ **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలాగే ప్రాతిపదికన" 27.12.2022**న ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుంది. ఇందుమూలంగా సర్వజనులకు తెలియజేయబడుచున్నది ఏమనగా, వెబ్‌సైట్: https://sarfaesi.auctiontiger.net వద్ద ఇవ్వబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా బహిరంగంగా నిర్వహించబడుతుంది.

1. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తాకట్టుదారు పేరు, 2. ఖాతా నం.	ఆస్తి/ఆస్తుల వివరణ	ఎ) డిమాండ్ నోటీసు తేది బి) స్వాధీనతా తేది సి) డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు	ఎ) రిజర్వు ధర, బి) ధరావత్తు (ఇఎండి) సి) బిడ్ పెంపుదల మొత్తాలు	ఎ) ఇ-వేలం తేది & సమయం బి) ధరావత్తు దాఖలుచేయుటకు చివరితేది సి) ఆస్తిని పరిశీలించు తేది & సమయం
1. శ్రీ/శ్రీమతి కాసరనేని శ్రీనివాస్ 2. శ్రీ/శ్రీమతి కాసరనేని సరిత ఖాతా నం. 0176SBML00491	**ఐటెం నం.1:** రెవెంద్రపాడు, పెరిఫెరీ ఆఫ్ తుమ్మపుడి గ్రామం, రెవెంద్రపాడు గ్రామపంచాయతి ఏరియా, దుగ్గిరాల సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522330 వద్ద డోర్ నం.2-13, బ్లాక్ నం.2, డోర్ నం.222-1లో పడమర వైపు దానిపై భవనముతోపాటు సైటు విస్తీర్ణం 75చ.గ.లు (62.70చ.మీ.)లుగా స్థిరాస్తి యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు: తూర్పు:** 3 గజముల వెడల్పు ఉమ్మడి దారి, **పడమర:** యలవర్తి మల్లేశ్వరికి సెటిల్‌చేసిన ఆస్తి; **ఉత్తరం:** కాసరనేని నాగభూషయ్య ఆస్తి; **దక్షిణం:** పంచాయత్ బజార్.	ఎ)డిమాండ్ నోటీసు తేది: 12.04.2021 బి)లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 08.07.2021	**ఐటెం నం.1:** ఎ) రిజర్వు ధర: రూ. 11,80,000/- బి) ధరావత్తు (ఇఎండి): రూ. 1,18,000/- సి) బిడ్డు పెంపుదల మొత్తాలు: రూ.5,000/-	ఐటెం నం.1: ఎ) ఇ-వేలం తేది & సమయం: 27.12.2022న .11:30గం.ల నుండి మ.12:30గం.ల వరకు (5 నిమిషాల చొ॥న అపరిమిత పొడిగింపుతో) బి) కెవైసితో ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది 26.12.2022 సా.5:00గం.ల వరకు. సి) పరిశీలించు తేది మరియు సమయం: 14.12.2022 మరియు 21.12.2022 ఉ.11:00గం.ల నుండి సా.4:00గం.ల మధ్య
	ఐటెం నం.2: రెవెంద్రపాడు, పెరిఫెరీ ఆఫ్ తుమ్మపుడి గ్రామం, రెవెంద్రపాడు గ్రామపంచాయతి ఏరియా, దుగ్గిరాల సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522330 వద్ద డోర్ నం.2-13, బ్లాక్ నం.2, డోర్ నం.222-1లో ఉత్తరం వైపు సైటు విస్తీర్ణం 80చ.గ.లు (66.89చ.మీ.)లుగా స్థిరాస్తి యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు: తూర్పు:** అన్నె నాగేంద్రమ్మ ఆస్తి, **పడమర:** 3 గజాల వెడల్పు ఉమ్మడి దారి; **ఉత్తరం:** అన్ని నాగేంద్రమ్మ ఆస్తి; **దక్షిణం:** కాసరనేని నాగ భూషనం ఆస్తి.	సి)డిమాండు నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు: రూ. 24,14,158/- డి)స్వాధీనం: భౌతికం	**ఐటెం నం.2:** ఎ) రిజర్వు ధర: రూ. 2,20,000/- బి) ధరావత్తు (ఇఎండి): రూ. 22,000/- సి) బిడ్డు పెంపుదల మొత్తాలు: రూ.5,000/-	ఐటెం నం.2: ఎ) ఇ-వేలం తేది & సమయం: 27.12.2022న ఉ.12:45గం.ల నుండి మ.01:45గం.ల వరకు (5 నిమిషాల చొ॥న అపరిమిత పొడిగింపుతో) బి) కెవైసితో ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది 26.12.2022 సా.5:00గం.ల వరకు. సి) పరిశీలించు తేది మరియు సమయం: 14.12.2022 మరియు 21.12.2022 ఉ.11:00గం.ల నుండి సా.4:00గం.ల మధ్య

1. ఆసక్తిగల బిడ్డరుదారులందరూ వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net & www.vistaarfinance.com ను దర్శించవలసిందిగా కోరబడుచున్నది, వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలం పై ఆన్‌లైన్ శిక్షన కొరకు సంప్రదించండి: **మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్; సంప్రదించాల్సింది: శ్రీ రామ్ శర్మ, సంప్రదించాల్సిన నంబరు: 8000023297/ 079-618136803. ఇ-మెయిల్ ఐడి:** id: ramprasad@auctiontiger.net , support@auctiontiger.net . **2.** ఇ-వేలంలో పాల్గొనుటలోని నియమాలు & నిబంధనల పై తదుపరి వివరాల కొరకు దయచేసి దర్శించండి: https://sarfaesi.auctiontiger.net & www.vistaarfinance.com **3.** రుణ భారాలు: అధీకృత అధికారికి తెలిసినంత వరకు రుణభారాలు లేవు. బిడ్డరుదారులు వారి స్వంత ఏర్పాట్లను చేసుకోవలసిందిగా కోరబడుచున్నది. **4.** సింగిల్ ఆస్తి కొరకు బిడ్ ఆమోదించబడదు. ఆసక్తిగల బిడ్డరుదారు/కొనుగోలుదారు షెడ్యూలులో వేరేవేరుగా పేర్కొన్న ఆస్తి ఐటెం నం.1&2 రెండింటి కొరకు బిడ్ దాఖలుచేయవలసి ఉంటుంది. **5.** ధరావత్తును **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** ద్వారా **ఖాతా నం.910020011630601, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: యుటిఐబి0000052** యొక్క క్రెడిట్‌కు దాఖలుచేయవలెను. **6.** సందేహాలు, ఆస్తి పరిశిలన మరియు తదుపరి వివరాల కొరకు, దయచేసి **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క సంబంధిత అధికారి- **శ్రీ రమేష్ కుందకర్ల (మొబైల్ నం.957338575)**ను సంప్రదించవచ్చును.
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్-2002 యొక్క రూల్ 9(1) క్రింద ఈ నోటీసు రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తాకట్టుదారులు/ హామీదారులుకు 15 రోజుల నోటీసుగా కూడా భావించవచ్చును.
గమనిక: షెడ్యూలులో విడిగా పేర్కొన్న ఆస్తి ఐటెం నం.1&2 రెండింటి కొరకు ఆసక్తిగల కొనుగోలుదారు/బిడ్డరుదారు బిడ్ దాఖలుచేయవలెను, సింగిల్ షెడ్యూలు ఆస్తి కి బిడ్స్ స్వీకరించబడవు.

తేది: 09.12.2022, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank

నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్, మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	క్యూడ్రో ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్. కిరణ్ కుమార్ వర్మా, చంద్రావతి ఎన్ అండ్ రామకృష్ణ రాజు ఎన్. 1. ఫ్లాట్ నం.204, 2వ అంతస్తు, పూజిత రెసిడెన్సీ మిథిలా నగర్ లే అవుట్ హైదరాబాద్-500076/ 2. ఫ్లాట్ నం.294, 295 సర్వే నం.22, 23,24 కెవిఆర్ వాలీ మల్లంపేట కుతుబుల్లాపూర్ ఆర్ఆర్ జిల్లా హైదరాబాద్-500076/ 424505000010, 424555000003 & 004005026667	ఆస్తి 1: ఫ్లాట్ నం.204, 2వ అంతస్తు, పూజిత రెసిడెన్సీ మిథిలా నగర్ లే అవుట్ హైదరాబాద్ 500076, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: 6 అడుగుల 6 అంగుళాలు వెడల్పు కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై. ఆస్తి 2: ప్లాట్ నం. 294 సర్వే నం. 22,23,24 కెవిఆర్ వాల్లీ మల్లంపేట కుతుబుల్లాపూర్ ఆర్ ఆర్ జిల్లా హైదరాబాద్-500076. స్వాధీనతా తేది: 3 డిసెంబర్, 2022	01.09.2022 Rs. 2,82,81, 628.94/-	హైదరాబాద్.
2.	క్యూడ్రో ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్. కిరణ్ కుమార్ వర్మా, చంద్రావతి ఎన్ అండ్ రామకృష్ణ రాజు ఎన్ ఫ్లాట్ నం.306 బ్లాక్ సి పాలెస్ హైట్స్ సర్వే నం.86/3సి శనివాడ గ్రామం గాజువాక మండలం విశాఖపట్నం- 530026/ 424505000010, 424555000003 & 004005026667.	ఫ్లాట్ నం.306 బ్లాక్ సి పాలెస్ హైట్స్ సర్వే నం.86/3సి శనివాడ గ్రామం గాజువాక మండలం విశాఖపట్నం-530026 ఉత్తరం: ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నం.304, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నం.307 మరియు 308 తో కలిసి అన్నీ భవనములు మరియు నిర్మాణాలు అందులో ఫిక్చర్స్, ఫిట్టింగ్స్ మరియు అన్నీ ప్లాంట్ మరియు యంత్రాలు భూమికి జోడించబడి ఉంటాయి లేదా భూమికి జోడించబడిన దేనికైనా వర్తమానం మరియు భవిష్యత్తు రెండూ శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి. స్వాధీనతా తేది: 6 డిసెంబర్, 2022.	01.09.2022 Rs. 2,82,81, 628.94/-	హైదరాబాద్.

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 09 డిసెంబర్, 2022,
ప్రదేశం : విజయవాడ.

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

'కొలిజియం' అనుసరించాల్సిందే

- కేంద్రానికి సుప్రీం పునరుద్ఘాటన

న్యూఢిల్లీ : కొలిజియం వ్యవస్థ మన దేశ చట్టమని, దాన్ని కేంద్రప్రభుత్వం అనుసరించాల్సిందేనని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. ఒక సమాజంలో ఏ చట్టాన్ని పాటించాలో, ఏ చట్టాన్ని పాటించకూడదో ప్రజలే ఎంపిక చేసుకుంటే ఆ సమాజం విచ్ఛిన్నమవుతుందని హెచ్చరించింది. 'కొలిజియం వ్యవస్థను దేశంలో కొంతమంది వ్యతిరేకించినంత మాత్రాన, అది ఈ దేశ చట్టం కాకుండా పోదు' అని సుప్రీంకోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. 'పార్లమెంట్ చేసిన చట్టాలను ఆమోదించని కొంతమంది వ్యక్తులు ఈ సమాజంలో ఉన్నారు. ఆ కారణంతో అలాంటి చట్టాలను అమలు చేయడాన్ని న్యాయస్థానం నిలిపివేయాలా' అని జస్టిస్ ఎస్‌కె కౌల్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రశ్నించింది. ఇటీవల ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన జగ్‌దీప్ ధన్‌ఖర్ బుధవారం రాజ్యసభలో తన తొలి ప్రసంగంలో కొలిజయంపై వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. కొలిజియం స్థానంలో మోడీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన నేషనల్ జ్యుడీషియల్ అపాయింట్‌మెంట్ కమిషన్‌ను రద్దు చేయడం ద్వారా పార్లమెంటరీ సార్వభౌమాధికారాన్ని సుప్రీంకోర్టు తోసిపుచ్చిందని ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలు చేశారు. దీనికి స్పందనగా గురువారం విచారణలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. కొలిజియం సిఫార్సు చేసిన 11 మంది న్యాయమూర్తుల పేర్లను కేంద్రప్రభుత్వం ఆమోదించనందుకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ విచారణలో ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. కొలిజియం వ్యవస్థ రూపొందించిన రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పులకు కట్టుబడి ఉండాలని కేంద్ర ప్రభుత్వ అత్యున్నత న్యాయ అధికారులు అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు కోర్టు తెలిపింది.

విద్యా సంస్థల్లో డ్రగ్స్ సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు : కేరళ సిఎం విజయన్

తిరువనంతపురం : విద్యాసంస్థల్లో అక్రమంగా డ్రగ్స్ సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పష్టం చేశారు. డ్రగ్స్ మూలాలను కనిపెట్టి బాధ్యులను చట్టం ముందు నిలబెట్టడంలో రాజీపడే ప్రసక్తే లేదని అసెంబ్లీలో ప్రకటించారు. ఒక శాసన సభ్యుడు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. మెప్పాడి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గిరిజనులుసహా బలహీన వర్గాల పిల్లలు చదువుకుంటున్నారని చెప్పారు. ఆ కళాశాలలో ఎస్‌ఎఫ్‌ఐ కార్యకర్తలు 'నో టు డ్రగ్స్' ప్రచారం చేపట్టారని చెప్పారు. ఈ నెల 2న కాలేజీ యూనియన్ ఎన్నికలకు సంబంధించి గొడవ, తోపులాట జరిగిందన్నారు. డ్రగ్స్ ముఠాలకు వ్యతిరేకంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా జాయింట్ సెక్రటరీ అపర్ణ గౌరి పోరాడుతున్నారని చెప్పారు. ఎన్నికల రోజున కళాశాలలో ఉన్న ఆమెను ప్రతిపక్ష విద్యార్థి సంఘాలకు చెందిన 30 మంది చుట్టుముట్టి దారుణంగా కొట్టారని, గొంతు కోసి, తలను గోడకు కొట్టి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. దాడి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయన్నారు. ఆమె ఇంకా ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారని చెప్పారు. నిందితుల్లోని అరుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని తెలిపారు. ఆ సమయంలో కళాశాల సమీపంలో పార్క్ చేసిన కారును ధ్వంసం చేయడం, విధుల్లో ఉన్న పోలీసు ఇన్‌స్పెక్టర్‌పై దాడి చేయడం, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులపై దాడి చేయడం, కళాశాల బస్సు అద్దాలు రాళ్లతో కొట్టడం తదితర అంశాలపై మెప్పాడి పోలీస్ స్టేషన్‌లో 10 కేసులు నమోదయ్యాయి. కళాశాలలో శాంతిభద్రతల పునరుద్ధరణ కోసం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థి సంఘాలు, ప్రధాన స్రవంతి రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరైన సమావేశంలో ఈ నెల 12 నుంచి కళాశాలను ప్రారంభించాలని నిర్ణయించారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగే అవగాహన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు.రాష్ట్రాల వారీగా ఐక్య ప్రతిపక్షం.

సంజయ్ పాండేకు బెయిల్

న్యూఢిల్లీ : మనీలాండరింగ్ కేసులో ముంబయి మాజీ పోలీస్ కమిషనర్ సంజయ్ పాండేకు ఢిల్లీ హైకోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసింది. పాండేకు చెందిన ఐసెక్ అనే కంపెనీ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ) ఉద్యోగుల ఫోన్లను అక్రమంగా ట్యాపింగ్ చేస్తుందనే ఆరోపణలకు సంబంధించి ఈ కేసు నమోదైంది. ఈ కేసును సిబిఐ ఎఫ్ఐఆర్ ప్రకారం ఇడి దర్యాప్తు చేస్తోంది. జులై 19న సంజయ్‌ను ఇడి అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించింది. ఆగస్టులో ట్రయల్ కోర్టు పాండేకు బెయిల్ నిరాకరించింది.

జల్లికట్టు రక్తక్రీడ కాదు : సుప్రీం

న్యూఢిల్లీ : జల్లికట్టు రక్తక్రీడ కాదని సుప్రీంకోర్టు తెలిపింది. జల్లికట్టులో ఎలాంటి ఆయుధం ఉపయోగించరని, ఎలాంటి క్రూరత్వం ఉండదని, కాబట్టి దానిని రక్త క్రీడగా వర్ణించలేమని కోర్టు పేర్కొంది. జల్లికట్టును అనుమతిస్తూ తమిళనాడు ప్రభుత్వం చేసిన చట్టాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా జస్టిస్ కెఎం జోసెఫ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. జల్లికట్టును రక్తక్రీడగా వర్ణించినందుకు పిటీషనర్లను వివరణ అడిగింది. ఈ క్రీడలో రక్తం యాదృచ్ఛిక విషయమైనా, ఎద్దులను చంపే ఆలోచనతో ఆటగాళ్లు ఉండరని తెలిపింది. ఈ వివాదంపై తీర్పు సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది.

ఎన్‌పిఎస్ రద్దు చేయాలి

- పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి
- పిఎఫ్ఆర్‌డిఎ చట్టం రద్దు చేయాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జాతీయ సదస్సులో సిఐటియు జాతీయ అధ్యక్షురాలు కె.హేమలత

జాతీయ సదస్సులో మాట్లాడుతున్న సిఐటియు జాతీయ అధ్యక్షురాలు హేమలత

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నూతన పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఉమ్మడి జాతీయ కన్వెన్షన్ డిమాండ్ చేసింది. గురువారం నాడిక్కడ తల్కోటర స్టేడియంలో ఆలిండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎఐఎస్‌జిఇఎఫ్), కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ (సిసిజిఈడబ్ల్యు) సంయుక్త జాతీయ కన్వెన్షన్ జరిగింది. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సదస్సు తీర్మానించింది. కాంట్రాక్టు ఉద్యోగుల వ్యవస్థను రద్దు చేసి, రెగ్యులర్ ఉద్యోగులను నియమించాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, పార్ట్ టైం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సదస్సు డిమాండ్ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఖాళీగా ఉన్న పోస్ట్ లను భర్తీ చేయాలని కోరింది. ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగా 2023 మే, జూన్‌లలో ప్రచారం నిర్వహించాలని, జులై, ఆగస్టులో రాష్ట్రస్థాయి జాతాలు నిర్వహించాలని నిర్ణయించారు. సెప్టెంబర్‌లో పార్లమెంట్ మార్చ్ నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా సిఐటియు జాతీయ అధ్యక్షురాలు కె.హేమలత మాట్లాడుతూ మోడీ సర్కార్ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ, ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందని విమర్శించారు. అన్ని రంగాల్లో ప్రైవేటీకరణ చర్యలు చేపట్టిందని, ప్రభుత్వ రంగ ఉద్యోగులకు హక్కుగా రావాల్సిన ప్రయోజనాలను ఎగవేస్తోందని చెప్పారు. ప్రభుత్వ విధానాలతో కోట్లాది మంది కార్మికులు తమ జీవనోపాధిని కోల్పోయారని దుయ్యబట్టారు. సైన్యం వంటి కీలక రంగాలతో పాటు అన్ని రంగాల్లో కాంట్రాక్టీకరణ, అవుట్ సోర్సింగ్‌ను భారీగా పెంచిందని విమర్శించారు. ప్రభుత్వ డిపార్ట్‌మెంట్లు, మంత్రిత్వ శాఖల్లో లక్షల్లో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం వంటి రాజ్యాంగ విలువలకు పాతరేస్తూ, కార్పొరేట్లకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. బడా కార్పొరేట్లకు రాయితీలు, రుణ మాఫీలు చేస్తున్న మోడీ ప్రభుత్వం, పేదలపై భారాలు వేస్తోందని విమర్శించారు.

ఏపిలో జిపిఎస్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం : బండి శ్రీనివాసరావు

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని, కానీ ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని ఏపి ఎన్‌జిఓ అధ్యక్షుడు, జెఎసి ఛైర్మన్ బండి శ్రీనివాసరావు విమర్శించారు. పంజాబ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేశాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో జిపిఎస్ పథకాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. కేంద్రంలో 8వ పిఆర్‌సి, రాష్ట్రంలో 13వ పిఆర్‌సిలను ఇవ్వాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాలపై ఉందన్నారు. కేంద్రంలో, రాష్ట్రాల్లో ఐదేళ్లకొకసారి తప్పనిసరిగా పిఆర్‌సి ఇవ్వాలనే డిమాండ్‌ను కేంద్రప్రభుత్వం దగ్గర ఉంచబోతున్నామని చెప్పారు. ఆదాయపన్ను పరిమితిని రూ.6 లక్షల వరకు కేంద్రం పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాల్లో ఉద్యోగులకు రావాలసిన జిపిఎఫ్, డిఎను వెంటనే చెల్లించాలన్నారు. ఏపిలో ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని అన్నారు. ఎఐఎస్‌జిఇఎఫ్ అధ్యక్షుడు సుభాష్ లాంబా, ప్రధాన కార్యదర్శి శ్రీకుమార్, సిసిజిఈడబ్ల్యు అధ్యక్షుడు రవీంద్రన్ నాయర్, సెక్రటరీ జనరల్ ఆర్ఎన్ పరాశర్ తదితరులు మాట్లాడారు. ఎఫ్ఎస్ఇటిఒ ప్రధాన కార్యదర్శి ఎంఎ అజిత్ కుమార్, అధ్యక్షుడు ఎంటి శివరాజన్, కోశాధికారి ఎస్ఆర్. మోహన్‌చంద్రన్ పాల్గొన్నారు.

టిఎంసి ఎమ్మెల్యే బ్యాంక్ డిపాజిట్లు జప్తు

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయుల నియామక కుంభకోణంలో టిఎంసి ఎమ్మెల్యే మాణిక్ భట్టాచార్య, ఆయన కుటుంబ సభ్యులకు చెందిన రూ.7.93 కోట్ల విలువైన బ్యాంక్, ఫిక్స్‌డ్ డిపాజిట్లను జప్తు చేసినట్లు ఇడి గురువారం వెల్లడించింది. మాణిక్ భట్టాచార్య, ఆయన స్నేహితులు, కుటుంబ సభ్యుల పేర్లతో 61 బ్యాంక్ ఖాతాలను ఉన్నాయని ఇడి ఒక ప్రకటనలో తెలిపింది. 2016లో మరణించిన భట్టాచార్య భార్య పేరు మీద కూడా ఒక బ్యాంక్ ఖాతాను గుర్తించామని తెలిపింది. పశ్చిమ బెంగాల్ బోర్డ్ ఆఫ్ ప్రైమరీ ఎడ్యుకేషన్ మాజీ అధ్యక్షులు భట్టాచార్యను అక్టోబర్‌లో ఇడి అరెస్టు చేసింది. ఉపాధ్యాయ నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఈ కేసు నమోదైంది. ఈ కేసులో జులైలో పశ్చిమ బెంగాల్ విద్యా శాఖ మాజీ మంత్రి పార్థ ఛటర్జీని ఇడి అరెస్టు చేసింది.

నెలకు రూ.9,000 పెన్షన్ ఇవ్వాలి

- ఇపిఎఫ్ పెన్షనర్ల పార్లమెంట్ మార్చ్
- వివిధ పార్టీల ఎంపిల సంఘీభావం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వివక్ష లేకుండా పెన్షన్ ఇవ్వాలని, నెలకు కనీస పెన్షన్ రూ.9,000 నిర్ణయించాలని ఇపిఎఫ్ పెన్షనర్లు ఆందోళన చేపట్టారు. గురువారం నాడిక్కడ జంతర్ మంతర్‌లో ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఇపిఎఫ్ పెన్షనర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యాన పార్లమెంట్ మార్చ్ జరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, గోవా, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి పెన్షనర్లు పాల్గొన్నారు. సిపిఎం ఎంపిలు ఎలమరం కరీం, పిఆర్ నటరాజన్, ఐయుఎంఎల్ ఎంపి మహ్మద్ బషీర్, ఆర్ఎస్‌పి ఎంపి ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్, డిఎంకె ఎంపిలు షణ్ముగం, రవికుమార్, కాంగ్రెస్ ఎంపి ఎంకె రాఘవన్, మహారాష్ట్ర ఎంపి గావిట్ తదితరులు సంఘీభావం తెలిపారు. పెన్షన్ 12 నెలల పాటు ఇవ్వాలని, ఇపిఎస్95ని సమగ్రంగా సవరించాలని, ఉచిత వైద్యం అందించాలని, రైల్వేల్లో సీనియర్ సిటిజన్లకు ఉచిత ప్రయాణాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇపిఎఫ్ఓ, కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు అన్యాయం చేస్తున్నాయని ఎంపిలు విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హైయర్ పెన్షన్‌ను అమలు చేయాలని, మెడికల్ సదుపాయం కల్పించాలని చేస్తున్న పెన్షనర్ల పోరాటానికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతుల్ డిఘే అధ్యక్షత వహించగా, కో ఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి ఎం ధర్మజన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే వచ్చే బడ్జెట్ సమావేశాల్లోగా నిరవధిక సమ్మెకు పిలుపునివ్వాలని సమన్వయ కమిటీ నిర్ణయించింది. ఆందోళనలో జాతీయ ఉపాధ్యక్షులు అతుల్ ధిగే, మనోహర్ జాదవ్, భీమారం డోంగ్రే, ప్రకాష్ యెండే, భాగ్యధర్ బ్రహ్మ, డి.మోహనన్, కెపి బాబు, కనకరాజ్, సూరి, బికె చక్రవర్తి, ఎంఆర్ యాదవ్, సుకుమారన్, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎపిఆర్‌పిఎ రాష్ట్ర కార్యదర్శి కె సుధాకర్, తెలంగాణ రాష్ట్ర టిపిఆర్‌పిఎ అధ్యక్షుడు క్రిష్ణమూర్తి, ఒరిస్సా నుండి బ్రహ్మ, ఢిల్లీ నుంచి ఖేమ్ సింగ్ అగ్రాల్, వివిధ సంఘాల జాతీయ నాయకులు టిపి ఉన్నికుట్టి, జోస్ అటుపురం, సి.ప్రభాకరన్ ప్రసంగించారు.

వరదల వల్ల పోలవరం నిర్మాణం ఆలస్యం

- కేంద్ర జలశక్తి సహాయ మంత్రి బిశ్వేశ్వర

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గోదావరి వరదల కారణంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమవుతుందని కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర తుడు చెప్పారు. లోక్‌సభలో టిడిపి ఎంపి కేశినేని నాని, వైసిపి ఎంపిలు కోటగిరి శ్రీధర్, లావు శ్రీకృష్ణ దేవరాయలు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. తొలుత 2024 మార్చి నాటికి ప్రాజెక్టు పూర్తవుతుందని, 2024 జూన్ నాటికి డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ పూర్తవుతుందని షెడ్యూల్ చేశామని చెప్పారు. 2020, 2022లో గోదావరిలో భారీ వరదల కారణంగా కొంత ఆలస్యం అవుతుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో హెడ్‌వర్క్‌ల్లో ఎర్త్‌వర్క్ 74.46 శాతం, కాంక్రీట్ 81.71 శాతం, స్టీల్ వర్క్స్ 79.79 శాతం, కుడి ప్రధాన కాలువకు సంబంధించి ఎర్త్‌వర్క్ 100 శాతం, లైనింగ్ 93.61 శాతం, స్ట్రక్చర్లు 83.92 శాతం, ఎడమ ప్రధాన కాలువకు సంబంధించి ఎర్త్‌వర్క్ 91.80 శాతం, లైనింగ్ 71.91 శాతం, స్ట్రక్చర్లు 40.13 శాతం, పరిహారం, పునరావాసం (ఆర్ అండ్ ఆర్) 53.98 శాతం పనులు పూర్తయ్యాయి. 2013-14 ధరల స్థాయి ప్రాజెక్టు వ్యయాన్ని రూ.29,027.95 కోట్లుగా అంచనా వేశామని, 2017-18 ధరల స్థాయిలో ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.47,725.74 కోట్లు అంచనా వేశామని, తదుపరి వ్యయాన్ని అంచనా వేయలేదని తెలిపారు.

పెట్రోల్, డీజిల్ ధరలు ఏపిలోనే అధికం : కేంద్ర మంత్రి రామేశ్వర్ తేలి

దేశంలో ఆంధ్రప్రదేశ్‌లోనే పెట్రోల్, డీజిల్ ధరలు అత్యధికంగా ఉన్నాయని కేంద్ర పెట్రోలియం సహాయ మంత్రి రామేశ్వర్ తేలి తెలిపారు. లోక్‌సభలో ఒకప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఏపిలో లీటర్ పెట్రోల్ ధర రూ.111.87 కాగా, లీటర్ డీజిల్ ధర రూ.99.61 ఉందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత ఎక్కువ ధర లేదు. ఆ తరువాత స్థానంలో తెలంగాణ ఉంది. తెలంగాణలో లీటర్ పెట్రోల్ ధర రూ.109.66 కాగా, లీటర్ డీజిల్ ధర 97.82 ఉందని కేంద్ర మంత్రి తెలిపారు.

దేశంలో 4,28,18,111 కేసులు పెండింగ్

దేశంలో 4,28,18,111 కేసులు పెండింగ్ ఉన్నాయని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అందులో 1,09,35,794 సివిల్ కేసులు కాగా, 3,18,82,317 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 8,15,170 కేసులు పెండింగ్‌లో ఉండగా, అందులో 4,02,880 క్రిమినల్, 4,12,290 సివిల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. తెలంగాణలో 10,43,906 కేసులు పెండింగ్‌లో ఉండగా, అందులో 6,23,991 క్రిమినల్, 4,19,915 సివిల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

146 మంది జడ్జిలకు సంబంధించి కొలీజియం సిఫార్సులు పెండింగ్

146 మంది హైకోర్టు న్యాయమూర్తులకు సంబంధించిన కొలీజియం సిఫార్సులు పెండింగ్‌లో ఉన్నాయని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాజ్యసభలో సిపిఎం జాన్ బ్రిట్టాస్, ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లితఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సుప్రీం కోర్టులో ఏడు న్యాయమూర్తి పోస్టులు ఖాళీగా ఉన్నాయని, రాష్ట్రంలోని హైకోర్టుల్లో 330 న్యాయమూర్తుల పోస్టుల ఖాళీగా ఉన్నాయని తెలిపారు. జాతీయ న్యాయ నియామక కమిషన్ (ఎన్‌జెఎసి)ని మళ్లీ ప్రవేశపెట్టే ప్రతిపాదన ప్రస్తుతం లేదని తెలిపారు.

ముంచుకొస్తున్న మాండూస్ తుపాను

- తమిళనాడు, పుదుచ్చేరిలో పాఠశాలలకు సెలవు
- జిల్లా కలెక్టర్లతో సిఎం జగన్ సమీక్ష

ప్రజాశక్తి యంత్రాంగం : ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలకు మాండూస్ తుపాను ముప్పు పొంచి ఉంది. ఈ తుపాను శుక్రవారం అర్ధరాత్రి పుదుచ్చేరి, శ్రీహరికోట మధ్యలో తీరం దాటుతుందని భారత వాతావరణ శాఖ గురువారం తెలిపింది. ఈ తుపాను ప్రభావంతో శుక్రవారం, శనివారాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య, చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. తమిళనాడు, పుదుచ్చేరి వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. తుపాన్ హెచ్చరికలతో తమిళనాడులోని చెన్నై, కుడ్డలోర్, విల్లుపురం, కాంచీపురం, తిరువల్లూరు, వెల్లూరు జిల్లాలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. పుదుచ్చేరిలో పాఠశాలకు కూడా శుక్రవారం సెలవులు ప్రకటించారు.

అలాగే, మాండూస్ తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని ప్రకాశం, బాపట్ల, నెల్లూరు, చిత్తూరు తదితర జిల్లాల్లో ఆకాశం మేఘావృతమైంది. చలిగాలులు వీస్తున్నాయి. తుపాను తీరం దాటే సమయంలో 65 నుంచి 85 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయనే హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేశారు. కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు ఆదేశాలు అందాయి. మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లరాదని సూచించారు. ప్రకాశం జిల్లా ఒంగోలుకు పది ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎపిడిఆర్‌ఎఫ్ బృందాలు చేరుకున్నాయి. తుపాను హెచ్చరికలో బాపట్ల, నెల్లూరు జిల్లాల్లోని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

తుపానుపై అప్రమత్తం : కలెక్టర్లకు సిఎం జగన్ ఆదేశం

బంగాళాఖాతంలో తుపాను దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. తుపానుపై ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకుంటూ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. గురువారం ఉదయం సిఎంఓ అధికారులతో సమావేశంలో తుపానుపై ఆయన సమీక్షించారు. నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో వర్షసూచన ఉందని అధికారులు సిఎం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సిఎం మాట్లాడుతూ వ్యవసాయశాఖ అధికారులు కూడా అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవడంతోపాటు రైతులకు తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.

మోడీ విదేశీ పర్యటనల ఖర్చు రూ.225 కోట్లు

- 36 విదేశీ పర్యటనల్లో ఏడింటి ఖర్చుల వివరాలు ఇవ్వలేదు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐదేళ్లలో విదేశీ పర్యటనలకు రూ.225 కోట్లు ఖర్చు చేశారు. ఈ మేరకు రాజ్యసభలో సిపిఎం ఎంపి ఎలమరం కరీం అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి వి. మురళీధరన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. గత ఐదేళ్లలో ప్రధాని మోడీ 36 విదేశీ పర్యటనలు చేశారని, అందులో 29 విదేశీ పర్యటనలకు రూ.225,00,23,925 ఖర్చు జరిగినట్లు తెలిపారు. 36 పర్యటనల్లో 11 పర్యటనల్లోనే ప్రధానితో పాటు విదేశీ వ్యవహారాల మంత్రులు ఉన్నారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దావలే అన్ని పర్యటనల్లో ప్రధాని మోడీతో ఉన్నారు.

మూడేళ్లలో దళితులపై 1,89,945 దాడులు

2018-2021 మధ్య మూడేళ్లలో దళితులపై 1,89,945 అఘాయిత్యాలు జరిగాయని రాజ్యసభలో కేంద్ర మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా 2021లో 50,900 కేసులు నమోదయ్యాయని చెప్పారు. నమోదైన 1,89,945 కేసుల్లో 42,292 కేసుల్లో విచారణ పూర్తయిందని, 14,321 మందికి శిక్షలు పడ్డాయని వెల్లడించారు.

మూడేళ్లలో మహిళలపై 35,220 సైబర్ నేరాలు

మహిళలపై సైబర్ నేరాలకు సంబంధించి 2018-2021 మధ్య 35,220 కేసులు నమోదయ్యాయని తెలిపారు. 5,587 నేరాలు సైబర్ అశ్లీలత, అశ్లీల లైంగిక అంశాలను హోస్ట్ చేయడం, ప్రచురించడం వల్ల కేసులు నమోదయ్యాయి.

ఏపికి 5,11,579 ఎల్‌పిజి కనెక్షన్లు

ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన (పిఎంయువై) కింద 2022 నవంబర్ 30 వరకు ఏపిలో 5,11,579 ఎల్‌పిజి కనెక్షన్లు విడుదల చేసినట్లు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. దేశం మొత్తం మీద 9,56,97,699 కనెక్షన్లు ఇచ్చినట్లు చెప్పారు.

రాష్ట్రాల వారీగా ఐక్య ప్రతిపక్షం

- తాజా ఎన్నికల ఫలితాలపై సిపిఎం పొలిట్‌బ్యూరో

న్యూఢిల్లీ : తాజాగా జరిగిన మూడు ఎన్నికల్లో గుజరాత్‌లో బిజెపి భారీ విజయం సాధించిందని, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ, ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి పాలైందని సిపిఎం పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది.

'గుజరాత్‌లో బిజెపి వరుసగా ఏడోసారి విజయం సాధించింది. బిజెపి, ఆర్ఎస్ఎస్ మూడు దశాబ్దాలుగా రూపొందించిన లోతైన మత ప్రాతిపదికన విభజన వల్లే ఇది సాధ్యమైంది. ప్యాన్ హిందూగా గుర్తింపు, గుజరాత్ గౌరవం పేరుతో విస్తృతంగా చేసిన ప్రచారార్భాటం ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న ధరల పెరుగుదల, నిరుద్యోగం, అధ్వానంగా ఉన్న ప్రజారోగ్య వ్యవస్థ, విద్యారంగ సౌకర్యాల లేమి వంటి అంశాలను అధిగమించగలిగింది. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం నిలబెట్టుకోవడానికి బిజెపి అన్ని వనరులనూ, ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించినా ఘోరపరాజయం పాలైంది. కాంగ్రెస్ విజయం సాధించింది. బిజెపి దుష్పరిపాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఢిల్లీ ఐక్య మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గత 15 ఏళ్లుగా అధికారంలో ఉన్న బిజెపిని ఆమ్ ఆద్మీ పార్టీ ఓడించింది. బిజెపి, కేంద్ర ప్రభుత్వ కుయుక్తులను, విద్వేష ప్రచారాన్ని ఢిల్లీ ప్రజలు తిప్పికొట్టారు. బిజెపికి అపరిమితమైన ధనబలం, వనరులు ఉన్నప్పటికీ హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో దాని బలహీనత బయటపడింది. మోడీ పేరుతో చేస్తున్న ప్రచారానికి ఉన్న పరిమితులు ముందుపీఠికి వచ్చాయి. ఈ ఫలితాల నుంచి ప్రతిపక్ష పార్టీలు సరైన పాఠాలు నేర్చుకోవాలి. బిజెపికి వ్యతిరేకంగా అన్ని శక్తులను కలుపుకుని సమర్థవంతమైన ఐక్య ప్రతిపక్షాన్ని రాష్ట్రాల వారీగా ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించాలి.' అని సిపిఎం పొలిట్‌బ్యూరో పేర్కొంది.

కీలక అంశాల ప్రస్తావనలో సీనియర్లకు ప్రాధాన్యత

- జగదీప్ ధనఖర్ హామీ

న్యూఢిల్లీ : రూల్ బుక్‌ను కాకుండా, రాజ్యసభలో కీలక అంశాలను ప్రస్తావించడానికి మాజీ ప్రధానమంత్రి హెచ్‌డి దేవగౌడ వంటి సీనియర్ సభ్యులకు ప్రాధాన్యత ఇస్తానని రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధనఖర్ గురువారం సభకు హామీ ఇచ్చారు. 'ఈ పదవిపై నమ్మకం ఉంచండి. ఈ పదవికి పక్షపాతం లేదు. ఈ పదవి దేశానిది' అని శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో రెండోరోజున ప్రశ్నోత్తరాల సమయంలో ధనఖర్ పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు అతీతంగా ముఖ్యమైన అంశాలను ఎంపిలు లేవనెత్తాలని ఆయన అన్నారు. 'సభలో ఇద్దరు మాజీ ప్రధానులు దేవగౌడ, మన్మోహన్ సింగ్ ఎంపిలుగా ఉన్నారు, ముఖ్యమైన విషయాలపై వారి అభిప్రాయాలు యావత్తు దేశానికి ఇన్‌పుట్‌గా ఉపయోగపడతాయి' అని అన్నారు. 'ఒక ముఖ్యమైన సమస్యపై మాజీ ప్రధాని దేవగౌడ మాట్లాడాలనుకుంటే అది మొత్తం దేశానికే ఇన్‌పుట్‌గా ఉంటుంది. కాబట్టి నేను మొదట ఆయనకే అవకాశం ఇస్తాను. తరువాత రూల్‌బుక్ చూస్తాను' అని చెప్పారు.

గుజరాత్‌లో బిజెపి.. హిమాచల్‌లో కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

జోడో యాత్రలో ఉన్న రాహుల్ గాంధీ ఇక్కడ ప్రచారానికి రాకపోవడంతో ప్రియాంకగాంధీ ముమ్మరంగా పర్యటించారు. ఇక్కడ తొలిసారి పోటీ చేసిన ఆప్ ఒక్క స్థానంలో కూడా గెలవలేదు.

గుజరాత్‌లో ఆప్‌తో బిజెపికి లబ్ధి !

గుజరాత్‌లో ముందునుండి ఊహించినట్లుగానే బిజెపి గెలుపొందింది. నరేంద్రమోడీ, అమిత్‌షాలు వ్యక్తిగత ప్రతిష్టగా తీసుకోవడంతో పాటు, మైనార్టీలకు వ్యతిరేకంగా ఒక వ్యూహం ప్రకారం నిర్వహించిన ప్రచారం ఆ పార్టీకి కలిసివచ్చింది. ఆప్,ఎంఐఎంలు పోటీ ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడానికి పనికి వచ్చింది. ఈ రాష్ట్రంలో మొత్తం 182 స్థానాలకు ఎన్నికలు జరగగా బిజెపికి 156 స్థానాలు లభించాయి. కాంగ్రెస్ 17 స్థానాలకు పరిమితం అయింది. ఆప్ ఐదు స్థానాల్లో గెలుపొందింది. గత ఎన్నికలతో పోలిస్తే బిజెపికి 57 స్థానాలు పెరిగాయి. కాంగ్రెస్ పార్టీ 60 స్థానాలను కోల్పోయింది. కాంగ్రెస్‌కు 15.67 శాతం ఓట్లు తగ్గగా, బిజెపికి 3.06 శాతం ఓట్లు పెరిగాయి.. సౌరాష్ట్ర-కచ్ ప్రాంతంలో కాంగ్రెస్ పూర్తిగా పతనమయ్యింది. ఆప్ భారీగా ఓట్లు చీల్చడంతో కాంగ్రెస్ తన సీట్లు, ఓట్లను కోల్పోయింది. 1950 నుంచి కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న గిరిజన ప్రాంతాల్లో ఆ పార్టీ ఓటమి చెందింది.సూరత్, తాపి, భరూచ్ జిల్లాల్లోని 27 అసెంబ్లీ స్థానాల్లో 24 స్థానాలను బిజెపి గెలుచుకుంది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలవడంతో కాంగ్రెస్ నేత రఘు శర్మ గుజరాత్ ఏఐసిసి ఇంచార్జి పదవికి రాజీనామా చేశారు.

ఉప ఎన్నికల్లో ఇలా...

దేశంలో ఐదు రాష్ట్రాల్లో ఒక లోక్‌సభ, ఆరు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా, ఒక లోక్‌సభ, నాలుగు అసెంబ్లీ స్థానాల్లో ప్రతిపక్షాలు గెలిచాయి. ఉత్తరప్రదేశ్‌లో లోక్‌సభను సమాజ్‌వాదీ పార్టీ కైవసం చేసుకోగా, రెండు అసెంబ్లీ స్థానాలకు ఆర్ఎల్‌డి, బిజెపి చెరొక్కటి సొంతం చేసుకున్నాయి. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవగా, ఒరిస్సాలో బిజెడి గెలిచింది. బీహార్‌లో బిజెపి విజయం సాధించింది. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములయం సింగ్ యాదవ్ మరణంతో మెయిన్‌పురి లోక్‌సభ స్థానానికి జరిగిన ఎన్నికల్లో ఆయన కోడలు, అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్ 2,88,461 ఓట్ల భారీ మెజార్టీతో గెలిచింది. బిజెపి అభ్యర్థి రఘురాజ్ సింగ్ షాక్యా (3,29,659)పై ఎస్‌పి అభ్యర్థి డింపుల్ యాదవ్ (6,18,120) ఘన విజయం సాధించారు. ఖతౌలీ అసెంబ్లీ స్థానంలో ఆర్ఎల్‌డి అభ్యర్థి మధన్ భయ్యా (97,139), బిజెపి అభ్యర్థి రాజ్‌కుమారి(74,996)పై గెలుపొందారు. రాంపూర్‌లో బిజెపి అభ్యర్థి ఆకాష్ సక్సేనా (81,432), ఎస్‌పి అభ్యర్థి అసిం రాజా(47,293)పై గెలిపొందారు. ఛత్తీస్‌గఢ్‌లోని భానుప్రతాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సావిత్రి మనోజ్ మాండవి (65,479) 21,171 ఓట్ల మెజార్టీతో బిజెపి అభ్యర్థి బ్రహ్మానంద నేతమ్ (44,308)పై ఘన విజయం సాధించారు. రాజస్థాన్‌లోని సర్దర్శహర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ కుమార్ శర్మ (91,357), బిజెపి అభ్యర్థి అశోక్ కుమార్ (64,505)పై ఘన విజయం సాధించారు. ఒరిస్సాలోని పదంపూర్‌లో బిజెడి అభ్యర్థి బర్షా సింగ్ బరిహా (1,20,807), బిజెపి అభ్యర్థి ప్రదీప్ పురోహిత్ (78,128)పై ఘన విజయం సాధించారు. బీహార్‌లోని కుర్హానీ అసెంబ్లీ స్థానంలో జెడియు అభ్యర్థి మనోజ్ సింగ్ (73,073)పై బిజెపి అభ్యర్థి కేదార్ ప్రసాద్ గుప్తా (76,722) విజయం సాధించారు.

జాతీయ పార్టీగా ఆప్

గుజరాత్ ఫలితాల తరువాత ఆప్ 'జాతీయ పార్టీ'గా అవతరించింది. ఢిల్లీ, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్, గోవాలో రెండు స్థానాలను గెలుచుకుంది. 6.77 శాతం ఓట్లను సొంతం చేసుకుంది. ఇప్పుడు గుజరాత్‌లో ఐదు స్థానాలను గెలుచుకోగా, దాదాపు 13 శాతం ఓట్లను పొందింది. హిమాచల్‌లో 1.10 శాతం ఓట్లను సొంతం చేసుకుంది. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జాతీయ పార్టీగా గుర్తింపు రావాలంటే నాలుగు రాష్ట్రాల్లో ఆరు శాతం కంటే ఎక్కువగా ఉండాలనేది ఒక నియమం. దాని ప్రకారం ఇప్పుడు ఆప్ జాతీయ పార్టీగా గుర్తింపు పొందనుంది. దేశంలో ప్రస్తుతం బిజెపి, కాంగ్రెస్, టిఎంసి, సిపిఎం, సిపిఐ, ఎన్‌సిపి, బిఎస్‌పి, ఎన్‌పిపి జాతీయ పార్టీలుగా ఉన్నాయి. ఆప్ జాతీయ పార్టీగా గుర్తింపు పొందిన తొమ్మిదో పార్టీ అవుతుంది.

కార్మికులందరికీ ఇపిఎఫ్

(మొదటిపేజీ తరువాయి)

గోదావరి నీటిని కృష్ణా, పెన్నా, కావేరిలకు తరలించాలని ప్రభుత్వ ప్రతిపాదనగా ఉందని, మహానది-గోదావరి, గోదావరి కృష్ణా అనుసంధాన ప్రక్రియపై ఏకాభిప్రాయం కుదరనందున ఈ అంశం పెండింగ్‌లో ఉందని తెలిపారు. గోదావరిలో ఉన్న మిగులు జలాలను, ఇంద్రావతిలో వినియోగించలేని జలాలను మళ్లిస్తూ గోదావరి (ఇచ్చంపల్లి)- కావేరి (గ్రాండ్ ఆనకట్ట) అనుసంధానించే ప్రత్యామ్నాయ అధ్యాయాన్ని జాతీయ జల వనరుల సంస్థ (ఎన్‌డబ్ల్యుఎ) పూర్తి చేసిందని వివరించారు. ఈ ప్రతిపాదనకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను రాష్ట్రాలను సంప్రదించి తయారు చేసినప్పటికీ, గోదావరిలో మిగులు జలాల లభ్యత, జలాల కేటాయింపుపై రాష్ట్రాలు అభ్యంతరాలు తెలిపాయని చెప్పారు. దీనిపై కేంద్రం రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపిందని, గోదావరి నుంచి 7వేల మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని 4వేల మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటికి తగ్గిస్తూ సాంకేతిక సాధ్యాసాధ్యాల నివేదిక (టిఎఫ్ఆర్) తయారు చేసిందని వివరించారు. అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న లింకులలో ఇది ఒకటని తెలిపారు. గోదావరి-కావేరి అనుసంధానంతో మొత్తంగా బేసిన్‌లోని 9.44లక్షల హెక్టార్ల ఆయకట్టుకు సాగు నీరందించవచ్చని, ఇందులో తెలంగాణ, ఏపీ, తమిళనాడులోని 6.23లక్షల హెక్టార్ల ఆయకట్టుకు సాగునీరు అందడంతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోని 1.88కోట్ల ప్రజల పారిశ్రామిక, గృహ అవసరాలు తీరతాయని తెలిపారు. మధ్యస్తంగా కృష్ణా బేసిన్‌ను సప్లిమెంటేషన్ చేసేందుకు బెడ్తీ-వెర్దా లింక్‌ను ప్రతిపాదనను తెచ్చామని, దీన్ని అమల్లోకి తెచ్చేందుకు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయ సాధన కోసం ప్రయత్నిస్తున్నామని చెప్పారు. బెడ్తీ-వెర్దా లింక్ ద్వారా కర్ణాటకలో 1.05లక్షల హెక్టార్ల భూమికి సాగునీరందుతుందని, 5లక్షల ప్రజల గృహావసరాలు తీరుతాయని వెల్లడించారు. ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అవసరమైన భూమి, నిధులు, పరిహారం మొదలైనవి ప్రాజెక్ట్ అమలు సమయంలో పరిగణనలోకి వస్తాయన్నారు. ఈ అనుసంధాన ప్రక్రియ ఇప్పటికే ఉన్న సాగునీటి, తాగునీటి పథకాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపదని అన్నారు.

మీకోసం

నెయ్యి త్వరగా పేరుకుపోకుండా ఉండాలంటే మీగడ కట్టేటప్పుడు కొద్దిగా నీళ్లు చల్లాలి.

జీవన సౌరభం

తెలివి గలవారు ఎప్పుడూ వైఫల్యం పొందిన చోట నుంచే విజయం సాధించడం ప్రారంభిస్తారు.

పురాతన కట్టడాల కర్నూలు

పిల్లలూ, మన రాష్ట్రంలోని కర్నూలు నగరం ఒక మంచి పర్యాటక కేంద్రం. ఇక్కడ పురాతన కట్టడాలు, శాసనాలు ఉన్నాయి.

1953 నుంచి 1956 వరకు కర్నూలు మన రాష్ట్రానికి రాజధానిగా ఉండేది. ఏడవ శతాబ్దంలో కర్నూలు బిజాపూర్ సుల్తాన్ల పాలనలో ఉండేది. అంతకుముందు శ్రీ కృష్ణదేవరాయలు పాలించారు. 1687లో ఈ ప్రాంతాన్ని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు చేజిక్కించుకుని, నవాబుల ఆధీనంలో వదిలేశాడు. తర్వాత నవాబులు స్వాతంత్ర్యం ప్రకటించుకుని 200 ఏళ్ళ పాటు పాలించారు. 18వ శతాబ్దంలో నవాబులు బ్రిటిష్ వారితో పోరాడారు. అక్కడ విజయనగర రాజుల కాలంలో నిర్మించిన కోటల శిథిలాలు, అరబ్బీ, పర్షియా శాసనాలు ఇప్పటికీ ఉన్నాయి. కొండారెడ్డి బురుజు, అబ్దుల వహాబ్ సమాధి, వరద రక్షిత గోడ, కొన్ని ప్రాముఖ్యత కలిగిన ఆలయాలు ఉన్నాయి.

నగరం నడిబొడ్డున ఉన్న కర్నూలు కోటను కొండారెడ్డి బురుజుగా పిలుస్తారు. దీనిని విజయనగర రాజు అచ్యుత దేవరాయలు నిర్మించాడు. ఈ కోటలో ఉన్న కారాగారంలోనే కొండారెడ్డి తుదిశ్వాస వదలడంతో దీనిని ఆయన పేరుతో పిలుస్తారు. ఈ కోట చాలావరకు శిథిలావస్థలో ఉన్నప్పటికీ, కొన్ని భాగాలు ఇంకా బలంగా ఉన్నాయి. ఎర్ర బురుజు కింది భాగంలో రెండు పురాతన ఆలయాలు, శాసనాలు, చెక్కడాలు ఉన్నాయి. కర్నూలులో భారత పురావస్తు శాఖ మ్యూజియం చూడదగినది. మెడికల్ కాలేజీ పక్కన హంద్రి నది సమీపంలో ఈ మ్యూజియం ఉంది. సంగమేశ్వరం, అలంపూర్, శ్రీశైలం వంటి సమీప ఆలయాల విరిగిన శిల్పాల వంటి కళాఖండాలు, సామంత రాజుల ఆయుధాలు ఈ మ్యూజియంలో ఉన్నాయి. చారిత్రిక నిర్మాణాల పట్ల ఆసక్తి కలిగిన పర్యాటకులు వీటిని సందర్శిస్తారు.

ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.



నేను గీసిన బొమ్మ

- టి. నాగేంద్ర, 7వ తరగతి, జడ్. పి. హైస్కూలు, మైదుకూరు, కడప జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అప్పుడు కూలీ.. ఇప్పుడు వ్యాపారవేత్త ...

సుగ్నా దేవి ఒకప్పుడు వ్యవసాయ కూలి. ఇప్పుడు ఎరువుల తయారీ, వ్యాపారవేత్త అయ్యింది. జీవితంలో ఎదురైన సవాళ్లే ఈ మార్పునకు కారణం. భర్త మరణం తనను ఎంతో బాధపెట్టింది. ముగ్గురు పిల్లలు, వృద్ధురాలైన అత్త బాధ్యత మరింత భారమైంది. కుటుంబం గడవడంతో పాటు రైతుకూ మేలు జరగాలి. అందుకు రసాయనరహిత ఎరువుల వ్యాపారమే సరైంది అనుకుంది. దానిని ఆచరణలో పెట్టి, తనలాంటి ఎంతో మంది మహిళల ఉపాధికి తోడ్పడుతోంది.

రాజస్థాన్‌లో టోంక్ జిల్లా, ఉనియారా గ్రామానికి చెందిన సుగ్నా దేవి రైతు కుటుంబానికి చెందిన మహిళ. ఆమె భర్త కల్పతరు పవర్ ప్లాంట్‌లో కూలీగా పనిచేసేవాడు. తమకు చెందిన పొలం సాగు చేస్తూనే, వ్యవసాయ కూలి పనులకు వెళ్లేది దేవి. దాంతో వ్యవసాయంలో కష్టనష్టాలు తెలుసు. ఏ భూమిలో ఏ పంట పండుతుందో తెలుసు. గత ఏడాది కోవిడ్ బారిన పడి ఆమె భర్త చనిపోయారు. దాంతో దేవి మానసికంగా కుంగిపోయింది. 38 ఏళ్ల వయసుకే 'అంతా కోల్పోయినట్లు' అనిపించింది. కుటుంబ బాధ్యత ఆమెపై పడింది. ముగ్గురు పిల్లలు, అనారోగ్యంతో బాధపడుతున్న అత్తను పోషించేందుకు ఆమె తెచ్చే కూలి సరిపోయేది కాదు. ఆర్థికంగా చితికిపోయి అప్పు చేసుకుని కుటుంబాన్ని పోషించే స్థితికి వెళ్లింది.

శిక్షణ కష్టమైనా ...

'రోజంతా కష్టపడినా అదే కూలి. అందుకే వ్యవసాయానికి అవసరమైన ఎరువుల వ్యాపారం ప్రారంభించాలి' అని నిర్ణయించుకుంది. భూసారాన్ని పెంచే ఎరువులే తయారు చేయాలనుకుంది. స్థిరమైన వ్యవసాయ పద్ధతుల గురించి ఓ ఎన్జీఓ ద్వారా శిక్షణ తీసుకుంది. దుర్భరమైన వాసనను భరిస్తూనే బయో–పురుగుమందులు, ఎరువులు తయారు చేసింది. సహజ వనరులను ఉపయోగించడం వల్ల మన భూములు పునరుజ్జీవింపబడతాయని, జీవవైవిధ్యాన్ని నిలబెట్టుకుంటాయని, దాంతో పర్యావరణాన్ని కాపాడుతుందని గ్రహించింది. దాంతో పంటలు బాగా పండి, రైతుకు లాభం వస్తుందనుకుంది. పశువుల పేడ, మూత్రం వంటి సహజ వనరులతో పాటు బెల్లం, శనగపిండి వంటి వాటిని ఉపయోగించి బ్రహ్మాస్త్రం, నీమాస్త్రం, జీవామృతం, బీజామృతం వంటి నాలుగు సేంద్రియ ఉత్పత్తులను తయారు చేస్తుంది. మందుల తయారీకి అవసరమైన పేడను గ్రామస్తుల దగ్గర సేకరిస్తుంది. ఎరువుల

తయారీలో ఐదు నిమిషాల్లో మూడు సార్లు ఎక్కువ బలాన్ని ఉపయోగించి అన్ని పదార్థాలను కలపాలి. దాంతో తరుచూ ఆమె చేతులు బొబ్బలు ఎక్కేవి. సాయంత్రానికి రెండు చేతులూ నొప్పులు వచ్చేవి. అయినా బాధను భరిస్తూనే ఎరువులు తయారుచేసి, లీటరు రూ.5 చొప్పున విక్రయిస్తుంది. తానూ ప్రకృతిసేద్యాన్ని అవలంబిస్తూ తన పొలంలో బొప్పాయి, ఆవాలు, కూరగాయలు పంటలు సాగు చేసింది. ఇప్పుడు దేవి అప్పులు తీరిపోయి, ఆదాయం పెరిగింది. ముగ్గురు పిల్లల్ని చదివిస్తుంది.

గ్రామస్తులకు అవగాహన

అప్పటి వరకూ గ్రామంలో రైతులు, వ్యవసాయ రైతు మహిళలు రసాయన పురుగుమందులు పేడ వాడేవారు.. ఈ క్రమంలో సుగ్నాదేవి రసాయన రహిత ప్రకృతి వ్యవసాయం, దాని వల్ల ప్రయోజనాలు, నేల సారం, డబ్బు ఆదాపై రైతులకు అవగాహన కల్పిస్తోంది. చాలా మంది రైతుల ఆలోచనల్లో మార్పు వచ్చింది. వారంతా వచ్చి సేంద్రియ ఎరువులు కొనుగోలు చేస్తున్నారు.

వ్యాపారం గాడిలో పడిందనుకున్న తర్వాత మెకనైజ్డ్ గోధుమలను గ్రౌండింగ్ చేసే అట్టా చక్కి యంత్రాన్ని

కొనుగోలు చేసి వ్యాపారాన్ని మరింత పెంచుకునే ప్రయత్నం చేసింది. గ్రామంలో మహిళలను తన వ్యాపారంలో భాగస్వామ్యం చేసుకుంది. బయో– ఉత్పత్తులను తయారీలో శిక్షణ ఇస్తుంది. అందరూ కలిసి తయారు చేసిన మందులు, ఎరువులు వాటిని డబ్బాల్లో నింపి, విక్రయిస్తున్నారు. వచ్చిన లాభాన్ని సమానంగా పంచుకుంటున్నారు. ఈ సహజ వ్యవసాయ పద్ధతులను చుట్టుపక్కల గ్రామాల రైతులకూ వివరిస్తుంది. దాంతో 'ఎరువుల మేడమ్'గా పేరు తెచ్చుకుంది. దేవి జీవితం స్ఫూర్తిదాయకం.

ఆ పిల్లల సేవలో ...

లేఖ ఒక మానసిక దివ్యాంగురాలు. అయినా కష్టపడి చదివింది. టీచర్ ఉద్యోగం సంపాదించింది. ఓ శుభకార్యంలో తనను బాధించిన దృశ్యం ఆమెను కలిచివేసింది. మానసిక దివ్యాంగుల మానసిక పరిస్థితి ఎలా ఉంటుందో ఆమెకు తెలుసు. అటువంటి వారిని ఆమె చేరదీసింది. అందుకు తన ఉద్యోగాన్నీ వదిలేసింది. తన ఆరోగ్య పరిస్థితి క్షీణించినా వారందరికీ తల్లి అయ్యి సాకుతోంది.

కేరళలో పాలక్కడ్ సమీపంలో కొల్లెంగోడుకు చెందిన లేఖకు మానసిక రుగ్మతలు ఉన్నాయి. రక్తం గడ్డకట్టడం, మూర్ఛ రావడం చిన్నప్పటి నుంచీ సమస్యగా ఉంది. మందులు వాడుతూ, వైద్యం తీసుకుంటూనే చదువులో రాణించింది. ఇంగ్లీషు, హిందీ సాహిత్యంలో డిగ్రీలు పొందింది. ఓ ప్రయివేటు స్కూల్లో టీచర్‌గా ఉద్యోగం సంపాదించింది. ఆమె తల్లిదండ్రులు సేతు మాధవన్ ... మహాకవి పిమెమోరియల్ లైబ్రరీలో పనిచేస్తున్నారు. తల్లి ఇందిరా దేవి గృహిణి. ఆర్థికంగా స్థితిమంతులు కావడంతో ఆమెను అన్ని విధాలా ప్రోత్సహించేవారు.

ఆమె పరిస్థితి తెలిసి సుధీష్ ఆమెను పెళ్లి చేసుకున్నాడు. ఆయన తిరుపూర్‌లోని ఓ కార్యాలయంలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. వారికి ఇద్దరు పిల్లలు పుట్టారు. ఓ రోజు లేఖ కుటుంబంతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లింది. అక్కడ అందరూ భోజనం చేస్తున్న సమయంలో ఓ పిల్లవాడు ప్లేట్లో పెట్టిన ఆహారం తినేందుకు అయిష్టత చూపాడు. పెద్దగా... పెద్దగా అరుస్తున్నాడు. దాంతో అక్కడ ఉన్నవారంతా ఆ బాబు వైపు వింతగా, జాలిగా చూడసాగారు. కొంతమంది పక్కకు తిరిగి ఆ బాబు గురించి ఏవో చెప్పుకుంటున్నారు. ఆ పిల్లవాడి తల్లి ఆ బాబును తీసుకుని బయటకు వెళ్లింది. లేఖ కూడా చిన్నప్పుడు ఇలాంటి అవమానాలు ఎన్నో ఎదుర్కొన్నారు. ఆ దృశ్యం ఆమెను చాలా రోజుల వదిలిపెట్టలేదు. దాంతో అటువంటి పిల్లల్ని చేరదీసి, సాకాలని నిర్ణయించుకొంది.

కానీ, తన ఆరోగ్య పరిస్థితి బాగోదు. అయినా ఆమె నిర్ణయాన్ని గౌరవించారు కుటుంబసభ్యులు. దాంతో ఆమె టీచర్ ఉద్యోగాన్ని వదిలేసింది. అప్పటి నుంచి 13 ఏళ్లుగా ఆటిజం, ఫిట్స్‌తో బాధపడుతున్న పిల్లలకు సేవలు అందిస్తోంది. సహజంగా న్యూరాజికల్ సమస్య ఉన్న పిల్లలు

మారాం చేస్తూ.. మొండిగా ప్రవర్తిస్తుంటారు. లేఖ ఎంతో ఓర్పు, సహనంతో వీరిని చూసుకుంటోంది. వీరిలో అనాథ పిల్లలు ఉన్నారు. ఒంటరి తల్లులు పనిచేస్తూ, తమ పిల్లల్ని చూసుకునేందుకు బాధ పడుతున్న క్రమంలో లేఖ వారికి తోడుగా నిలిచింది. వారి పిల్లల సంరక్షణ బాధ్యత తను తీసుకొంది. వారికి అవసరమైన మందులు, దుస్తులు అందజేస్తూ వారి బాగోగులు చూస్తోంది. కౌన్సిలింగ్, స్పీచ్ థెరపీ ఇప్పిస్తోంది. ఈ క్రమంలో లేఖకు ఒకసారి గొంతు సమస్య వచ్చింది. అప్పుడు తల్లి ఇందిరాదేవి, తండ్రి, కుటుంబ సభ్యులు పిల్లల పట్ల ప్రేమను కనబరుస్తూ, వారి అవసరాలు తీరుస్తున్నారు. రెండు నెలలకోసారి పిల్లల తల్లులు, కుటుంబసభ్యులు వచ్చి వీరిని చూసి వెళుతున్నారు. తమ పిల్లల ప్రవర్తనలో మార్పును గ్రహించి తల్లులు సంతోషపడతారు.

మోహన్‌లాల్‌తో మళ్లీ నటించాలి..

మోహన్ లాల్ హీరోగా నటించిన 'మాన్‌స్టర్' చిత్రంలో మంచు లక్ష్మి కీలక పాత్ర పోషించారు. మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు 'వైసక్' ఈ చిత్రాన్ని రూపొందించారు. 'డిస్నీ ప్లస్ హాట్‌స్టార్'లో స్ట్రీమింగ్ అవుతోన్న ఈ చిత్రం గురించి మంచు లక్ష్మి మాట్లాడారు. 'ఈ చిత్రంలో నేను 'మంజు దుర్గ'గా నటించాను. చాలా మంచి క్యారెక్టర్ ఇచ్చారు. ఈ సినిమాలో నటిస్తున్నప్పుడు నాకు చెప్పిన క్యారెక్టర్ చెప్పినట్లు రూపొందిస్తారా లేదా అనే అనుమానం ఉండేది. ఎందుకంటే స్క్రిప్ట్ దశలో చెప్పిన క్యారెక్టర్ చివరకు సినిమాలో ఉండదు. కానీ నా క్యారెక్టర్ వరకూ ఎలాంటి సీన్స్ తీసేయలేదు. అయితే భాషపరంగా ఇబ్బందులు పడ్డాను. చాలా లెంగ్తీ డైలాగ్స్ ఇచ్చారు. నేను చాలా ఎనర్జిటిక్‌గా సెట్స్ కు వెళ్తే, మీ క్యారెక్టర్ డల్‌గా ఉండాలి అని చెప్పేవారు. పాత్ర మూడ్‌ను, లాంగ్వేజ్‌ను అర్థం చేసుకునేందుకు కొంత టైమ్ పట్టింది. మోహన్‌లాల్ నటుడిగానే కాక బహుముఖ ప్రజ్ఞాశాలి. తెరపై ఎన్నో ప్రయోగాలు చేశారాయన. ఇప్పటికీ తన కెరీర్‌లో ఛాలెంజింగ్ మూవీస్ చేస్తున్నారు. ఆయనతో సంవత్సరానికి ఒక సినిమాలో అయినా నటించాలని ఉంది.' అని అన్నారు.

నేడు 'పంచతంత్రం' విడుదల

ఐదు కథల సమాహారంగా హర్ష పులిపాక దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'పంచతంత్రం'. సృజన్, అఖిలేష్ నిర్మాతలుగా రూపొందిన ఈ సినిమాలో బ్రహ్మానందం, స్వాతి రెడ్డి, దివ్య శ్రీపాద, శివాత్మిక, రాహుల్ విజయ్ ప్రధాన పాత్రలని పోషించారు. ఈ రోజు ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం గురువారం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. డైరెక్టర్ హరీష్ శంకర్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన జీవితా రాజశేఖర్ సినిమా గురించి పలు విషయాలు మాట్లాడారు. 'ఈ మూవీలో ఐదు కథలని హర్ష హ్యాండిల్ చేసిన విధానం, నడిపించిన తీరు బాగా నచ్చాయి. సినిమాలో సుభాష్, లేఖ పాత్రలు నాకు ఎంతో ఇష్టం. ఇలాంటి సినిమాలు ప్రేక్షకులు ఆదరించాల'ని కోరుతూ చిత్రబృందానికి శుభాకాంక్షలు చెప్పారు.

ఎన్‌బికె 108 చిత్రం ప్రారంభం

బాలయ్య, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సినిమా రాబోతోంది. దీనికి సంబంధించి ప్రారంభ కార్యక్రమాలను బృందం ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి కె రాఘవేంద్రరావు, దిల్‌రాజు, అల్లు అరవింద్ అతిథులుగా వచ్చారు. ఈ సినిమాకు 'బ్రో, ఐ డోంట్ కేర్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు తెలిసింది. ఈ సినిమాలో బాలయ్య 45 ఏళ్ల వయసున్న తండ్రి పాత్రలో నటిస్తున్నాడు. బాలయ్య కూతురుగా శ్రీలీల నటిస్తుంది. షైన్ స్క్రీన్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు అర్జున్ రామ్‌పాల్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నాడు. అనిల్.. మొదటి సారిగా మాస్ యాక్షన్ సినిమా తీయడం విశేషం.

ఏసీపీగా రుహానీ శర్మ



రుహానీ శర్మ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ జోనర్‌లో రాబోతున్న చిత్రం 'HER - Chapter 1'. శ్రీధర్ రావు రైటర్ కమ్ డైరెక్టర్‌గా వస్తున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ లాంఛ్ చేశారు. ఇందులో ఏసీపీ పాత్రలో కనిపించింది రుహానీ శర్మ. ఈ చిత్రంలో వికాస్ వశిష్ఠ లీడ్ యాక్టర్‌గా నటిస్తుండగా..జీవన్, రవి వర్మ, ప్రదీప్ రుద్ర, సంజయ్ స్వరూప్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డబుల్ అప్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌లో రఘు సంకురత్రి, దీపికా సంకురత్రి సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ బ్యానర్‌లో వస్తున్న తొలి సినిమా ఇదే. మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పవన్ సంగీతం అందిస్తున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది.

అర్ధరాత్రి 'కనెక్టు' ట్రైలర్

నయనతార నటిస్తున్న హార్రర్ చిత్రం 'కనెక్ట్'. అశ్విన్ శరవణన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. మహిళా ప్రధానంగా సాగే ఈ చిత్రం డిసెంబర్ 22న రిలీజ్ కానుంది. ఈ క్రమంలో చిత్రబృందం ట్రైలర్ విడుదల చేసేందుకు సిద్ధమైంది. గురువారం అర్ధరాత్రి 12గంటలకు రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. హార్రర్ సినిమా కావడంతో ఆ టైమ్‌కు ట్రైలర్ విడుదల చేస్తే ఇంకా క్రేజ్ వస్తుందని మేకర్స్ భావించారు. ఈ చిత్రాన్ని రౌడీ పిక్చర్స్ బ్యానర్‌పై నయనతార భర్త విఘ్నేష్ శివన్ నిర్మించాడు. ఈ సినిమాను తెలుగులో యూవీ క్రియేషన్స్ రిలీజ్ చేస్తుంది. సత్యరాజ్, అనుపమ్ ఖేర్, వినయ్ రాయ్ కీలకపాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి పృథ్వి చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నాడు.

మూడు నెలలు బిజీ..బిజీ...

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ షెడ్యూల్ విడుదల

ముంబయి: 2023లో భారత్–ఆస్ట్రేలియా జట్ల మధ్య స్వదేశంలో బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ జరగనుంది. ఫిబ్రవరిలో ఆస్ట్రేలియా జట్టు నాలుగు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు భారత్‌కు రానుంది. ఆ సిరీస్‌కు ముందు భారతజట్టు.. శ్రీలంక, న్యూజిలాండ్ జట్లతో స్వదేశంలోనే టి20, వన్డే సిరీస్‌లను ఆడనుంది. ఈ మేరకు బిసిసిఐ మూడు నెలల షెడ్యూల్‌ను గురువారం విడుదల చేసింది. శ్రీలంకతో సిరీస్ జనవరి 3నుంచి, న్యూజిలాండ్‌తో సిరీస్ జనవరి 18నుంచి ప్రారంభం కానుంది. న్యూజిలాండ్‌తో జరిగే తొలి వన్డేకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వనుంది. ఈ రెండు సిరీస్‌లు ముగిసిన పిమ్మట నాగ్‌పూర్ వేదికగా ఫిబ్రవరి 9 నుంచి ఆస్ట్రేలియాతో బోర్డర్–గవాస్కర్ నాలుగు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. ఆ సిరీస్‌లో భాగంగా మార్చి 19న రెండో వన్డేకు విశాఖ ఆతిథ్యమివ్వనుంది. ఈ మూడు నెలల కాలంలో టీమిండియా జట్టు నాలుగు టెస్టులు, 9వన్డేలు, 6 టి20ల్లో ఆడనుంది.

శ్రీలంకతో సిరీస్..

టి20లు..
జనవరి 3: తొలి టి20(ముంబయి)
జనవరి 5: రెండో టి20(పుణె)
జనవరి 7: మూడో టి20(రాజ్‌కోట్)
వన్డేలు..
జనవరి 10: తొలి వన్డే(గౌహతి)
జనవరి 12: రెండో వన్డే(కోల్‌కతా)
జనవరి 15: మూడో వన్డే(త్రివేంద్రం)

న్యూజిలాండ్‌తో సిరీస్..

వన్డేలు..
జనవరి 18: తొలి వన్డే(హైదరాబాద్)
జనవరి 21: రెండో వన్డే(రాయ్‌పూర్)
జనవరి 24: మూడో వన్డే(ఇండోర్)
టి20లు..
జనవరి 27: తొలి టి20(రాంచి)
జనవరి 29: రెండో టి20(లక్నో)
ఫిబ్రవరి 1: మూడో టి20(అహ్మదాబాద్)

ఆసీస్‌తో టెస్ట్ సిరీస్..

ఫిబ్రవరి 9-13: తొలి టెస్టు(నాగ్‌పూర్)
ఫిబ్రవరి 17-21: రెండో టెస్ట్(ఢిల్లీ)
మార్చి 1-5: మూడో టెస్టు(ధర్మశాల)
మార్చి 9-13: నాల్గో టెస్టు(అహ్మదాబాద్)
వన్డేలు..
మార్చి 17: తొలి వన్డే(ముంబయి)
మార్చి 19: రెండో వన్డే(విశాఖ)
మార్చి 22: మూడో వన్డే(చెన్నై)

బ్రెజిల్‌ను క్రొయేషియా నిలువరించేనా..!

ఫిఫా ప్రపంచకప్ క్వార్టర్‌ఫైనల్స్ నేటినుంచే..

దోహా: ఫిఫా ప్రపంచకప్–2022లోక్వార్టర్‌ఫైనల్ పోటీలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. కతార్‌లోని ఎడ్యుకేషన్ సిటీ మైదానంలో జరిగే తొలి క్వార్టర్‌ఫైనల్లో 2018 రన్నరప్ క్రొయేషియాతో 5సార్లు ఛాంపియన్ బ్రెజిల్ జట్టు తలపడనుంది. ఈ టోర్నమెంట్‌లో ప్రి క్వార్టర్స్‌కు చేరే క్రమంలో బ్రెజిల్ జట్టు ఆఖరి లీగ్ మ్యాచ్‌లో కామరూన్ చేతిలో పరాజయాన్ని చవిచూస్తే.. ఇక క్రొయేషియా జట్టు లీగ్ దశ ఆఖరి మ్యాచ్‌లో బెల్జియంతో డ్రా చేసుకుంది. నాకౌట్‌లో బ్రెజిల్ 4–1తో దక్షిణ కొరియాను, క్రొయేషియా జట్టు పెనాల్టీ షూటౌట్‌లో 3–1తో జపాన్ చిత్తుచేసి క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకొచ్చాయి. ఈ టోర్నమెంట్‌లో బ్రెజిల్ జట్టు అద్భుత ఫామ్‌లో ఉండగా.. క్రొయేషియా జట్టు డిఫెన్స్‌లో బలంగా ఉంది. ఫిఫా టోర్నీల్లో భాగంగా గతంలో ఇరుజట్లు ఇప్పటివరకు 4సార్లు తలపడగా.. 3సార్లు బ్రెజిల్ గెలుపొందింది. బ్రెజిల్ జట్టు 2014లో 3–1తో, 2018లో 2–0తో క్రొయేషియాను ఓడించింది.

క్వార్టర్ ఫైనల్స్	బ్రెజిల్ × క్రొయేషియా (రా. 8.30గం॥లకు)	నెదర్లాండ్స్ × అర్జెంటీనా (రా. 12.30గం॥లకు)

లబూషేన్, హెడ్ సెంచరీలు

ఆస్ట్రేలియా 330/3

ఆడిలైడ్: వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండోటెస్ట్‌లో ఆస్ట్రేలియా జట్టు భారీస్కోర్ దిశగా పయనిస్తోంది. మిడిలార్డర్ బ్యాటర్స్ లబూషేన్(120), హెడ్(114) అజేయ సెంచరీలతో కదం తొక్కడంతో ఆసీస్ జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 3వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. ఓపెనర్ వార్నర్(21) నిరాశపరిచినా.. మరో ఓపెనర్ క్వాజా(62) అర్ధసెంచరీతో రాణించాడు. కెప్టెన్ స్టీవ్ స్మిత్(0) డకౌటయ్యాడు. జోసెఫ్, హోల్డర్, థామస్‌కు ఒక్కో వికెట్ లభించాయి. రెండో టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ముగిసిన తొలి టెస్ట్‌లో ఆసీస్ జట్టు 164పరుగుల తేడాతో గెలుపొందిన సంగతి తెలిసిందే.

రెండో మ్యాచ్‌లోనూ ప్రణయ్ ఓటమి

గ్వాంఝూ(చైనా): బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ టూర్ ఫైనల్ రెండో మ్యాచ్‌లోనూ హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్‌కు నిరాశే ఎదురైంది. తొలి మ్యాచ్‌లో ఓడిన ప్రణయ్.. గురువారం జరిగిన గ్రూప్–ఏ రెండో మ్యాచ్‌లో చైనాకు చెందిన లూ–జంగ్ చేతిలో మూడుసెట్ల హోరాహోరీ పోటీలో ఓడాడు. ఇరువురు షట్లర్ల మధ్య జరిగిన ఈ పోటీలో ప్రణయ్ 21–23, 21–17, 19–21తో పరాజయాన్ని చవిచూశాడు. దీంతో వరుసగా రెండో మ్యాచ్‌లలో ఓడిన ప్రణయ్.. శుక్రవారం జరిగే మూడో, ఆఖరి మ్యాచ్‌లో టాప్‌సీడ్, డెన్మార్క్‌కు చెందిన విక్టర్ అక్సెల్సన్‌తో తలపడనున్నాడు. ఈ టోర్నీలో భారత మహిళా షట్లర్ పివి సింధు ప్రాతినిధ్యం వహించలేదు.

టైటాన్స్ ఖాతాలో 20వ ఓటమి

హైదరాబాద్: ప్రొ కబడ్డీ సీజన్–9లో తెలుగు టైటాన్స్ ఓటముల పరంపర కొనసాగుతోంది. గురువారం జరిగిన పోటీలో టైటాన్స్ 33–50పాయింట్ల తేడాతో హర్యానా స్టీలర్స్ చేతిలో ఓడింది. టైటాన్స్ జట్టులో అభిషేక్ సింగ్(9), హనుమంతు(4)రైడ్‌లో రాణిస్తే.. ట్యాకిల్స్‌లో పర్వేష్(6) మెరిసాడు. హర్యానా జట్టులో రాకేశ్(11), వినయ్(9) రైడ్స్‌లో రాణిస్తే.. ట్యాకిల్స్‌లో నితిన్(7) మెరిసాడు. ఇక హర్యానా జట్టు 6సార్లు టైటాన్స్ జట్టును ఆలౌట్ చేసింది. ఈ ఓటమితో తెలుగు టైటాన్స్ ఈ సీజన్ ఆడిన 22మ్యాచుల్లో 20మ్యాచుల్లో ఓడినట్లైంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68